

విద్యార్థినుల నృత్య ప్రదర్శనలు



మాట్లాడుతున్న కలెక్టర్ అన్సారియా

టీచర్ల చేతుల్లోనే సమాజ భవిత

జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వెంకాయమ్మ



ఒంగోలు(విద్య), సెప్టెంబరు 5: ఉపాధ్యాయుల చేతుల్లోనే సమాజ భవితవ్యం ఆధారపడి ఉందని, గురువే ప్రత్యక్ష దైవమని, వారి సేవలను గుర్తించి సన్మానించడం అందరి బాధ్యత అని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ చెప్పారు. స్థానిక కలెక్టరేట్‌లోని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో గురువారం జరిగిన గురుపూజోత్సవ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా మాట్లాడారు. గురువులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో గురువు పాత్ర ఎంతో కీలకమన్నారు. విద్య ద్వారా ప్రతి ఒక్కరూ ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువుతోపాటు సంస్కారాన్ని కూడా అలవర్చి రేపటి పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలను, ఇబ్బందులను అధిగమించి నైపుణ్యాలను పెంపొందించాలని కోరారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆదర్శంగా ఉండాలని తెలిపారు. జిల్లాలో అక్షరాస్యత శాతాన్ని పెంచే బాధ్యత టీచర్లపై ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 62మంది హెచ్‌ఎంలు, టీచర్లను సన్మానించారు. ఈసందర్భంగా చిన్నారుల నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, డీఈవో సుభద్ర, ఉపవిద్యాధికారి సుబ్బారావు, పాల్గొన్నారు.



సన్మానం అందుకున్న టీచర్లతో అతిథులు



ఊరట



మద్దిపాడులో ఓ ఇంటిని పరిశీలిస్తున్న హౌసింగ్ అధికారులు

- ఇళ్ల పెండింగ్ బిల్లులకు మోక్షం
- రూ.50కోట్లు విడుదల చేయనున్న ప్రభుత్వం
- నిధులను విడుదల చేయని వైసీపీ పాలకులు
- అర్ధంతరంగా నిలిచిపోయిన నిర్మాణాలు
- కొందరు అప్పులు చేసి పూర్తిచేశారు
- మొత్తం చెల్లింపునకు టీడీపీ ప్రభుత్వం చర్యలు



ఒంగోలు నగరం, సెప్టెంబరు 5 : ఇళ్ల లబ్ధిదారులకు కూటమి సర్కారు తీపికబురు అందించింది. ఎట్టకేలకు ఐదేళ్ల తర్వాత పెండింగ్ బిల్లులు రాబోతున్నాయి. సొంత గూడు కట్టుకోవాలనుకున్న పేదలపై గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యధోరణి ప్రదర్శించింది. పక్కాగృహాలు మంజూరై నిర్మాణాలను ప్రారంభించుకున్న లబ్ధిదారులకు బిల్లులు చెల్లించకుండా కక్షపూరితంగా వ్యవహరించింది. దీంతో చేసేది లేక లబ్ధిదారులు నిర్మాణాలను మధ్యలోనే ఆపేశారు. కొంతమంది ఇక ప్రభుత్వంపై నమ్మకం లేక వడ్డీలకు డబ్బులు తెచ్చి ఇంటి నిర్మాణాన్ని పూర్తిచేసి అప్పుల ఊబిలో కూరుకుపోయారు. ఆ తర్వాత ఇంటి నిర్మాణాలకు బిల్లులు చెల్లించండి మహాప్రభో అంటూ గత ఐదేళ్లుగా వేడుకున్నా వైసీపీ ప్రభుత్వం కనికరించలేదు. ఏళ్లు గడుస్తున్నా బిల్లులు చెల్లించకపోవటంతో జిల్లాలో వేలాది మంది చిక్కుల్లో పడిపోయారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే పక్కా గృహాల నిర్మాణాలను పూర్తిచేయలేని లబ్ధిదారుల ఇబ్బందులను తొలగించేందుకు చర్యలు చేపట్టింది. జిల్లా వ్యాప్తంగా గత ప్రభుత్వం బిల్లులు చెల్లించక పోవటంతో నిలిచిపోయిన ఇంటి నిర్మాణాల లెక్కలను తేల్చుతోంది.

టీడీపీ హయాంలో భారీగా మంజూరు

గత టీడీపీ ప్రభుత్వ హయాంలో 2016 సంవత్సరం నుంచి పక్కాగృహాల నిర్మాణాలకు గ్రీన్‌సిగ్నల్ లభించింది. లబ్ధిదారులను ఎంపిక చేసి నిర్మాణాలు ప్రారంభించిన వారికి దశల వారీగా బిల్లులు మంజూరు చేసింది. చాలా నిర్మాణాలు సగంలో ఉండగానే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. వస్తూనే 2014 నుంచి 2020 సంవత్సరం వరకు పక్కాగృహాల నిర్మాణం చేపట్టిన వారికి పూర్తిగా బిల్లుల చెల్లింపులను నిలిపివేసింది. అప్పటి సీఎం జగన్ నిర్ణయంతో జిల్లాలో దాదాపు 25వేల మంది లబ్ధిదారులు ఇబ్బందులను ఎదుర్కొన్నారు. వీరిలో కొంతమంది మాత్రమే అప్పులు చేసి నిర్మాణాలను పూర్తిచేసుకున్నారు. మిగిలిన పేదలు తమ నిర్మాణాలను మధ్యలోనే ఆపి అద్దె ఇళ్లలో, పరదా పట్టల కింద, పాకలలో నివాసం ఉంటున్నారు.ఈ ఇబ్బందులను గుర్తించిన టీడీపీప్రభుత్వం వారి బిల్లులను చెల్లించేందుకు చర్యలు చేపట్టింది.

పెండింగ్‌లో ఉన్న ఇళ్ల నిర్మాణ లబ్ధిదారులకు ఎంతో ఊరటనిచ్చే విషయమిది. గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా బిల్లులు అందక అర్ధంతరంగా ఆగిపోయిన పక్కా ఇంటి నిర్మాణాలను పూర్తి చేసుకునేందుకు టీడీపీ కూటమి ప్రభుత్వం నడుంబిగించింది. అందుకోసం అవసరమైన చర్యలు చేపట్టింది. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఇళ్లు నిర్మించిన లబ్ధిదారులకు పెండింగ్ బిల్లులు చెల్లించడమేగాక, వైసీపీ ప్రభుత్వ హయాంలో వివిధ దశల్లో నిర్మాణాలు ఆగిపోయిన లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపుతోపాటు అదనపు ఆర్థిక సహాయం అందించే దిశగా చర్యలు చేపట్టింది. దీనిపై గృహనిర్మాణ శాఖ అధికారులు కసరత్తు ప్రారంభించారు. జిల్లాలోని లబ్ధిదారుల ఇళ్లకు అధికారులు వెళ్లి వాస్తవ పరిస్థితిని తెలుసుకోవడంతోపాటు ఇళ్ల నిర్మాణాలను లెక్క కడుతున్నారు. ఆ వివరాలను ప్రత్యేక యాప్‌లో నమోదు చేస్తున్నారు. నిర్మాణం ఏ స్థాయిలో ఉందో నమోదు చేయడంతో పాటు లబ్ధిదారుని తాజా వివరాలు తీసుకుంటున్నారు.

వివరాల సేకరణలో అధికారులు

బిల్లులు అందక నిర్మాణాలను నిలిపివేసిన లబ్ధిదారుల వివరాలను గృహ నిర్మాణశాఖ ఇంజనీరింగ్ అధికారులతో సేకరించే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది. ఇందుకోసం ప్రత్యేక యాప్‌ను తయారుచేసింది. ఈయాప్ ద్వారా బిల్లులు అందని లబ్ధిదారుల వివరాలను సేకరించి అప్‌లోడ్ చేస్తున్నారు. లబ్ధిదారు, వారు చేపట్టిన పక్కాగృహం ఏ స్థాయిలో ఉంది. వారి బ్యాంకు ఖాతా వివరాలను ప్రత్యేక యాప్ ద్వా రా ప్రస్తుతం అప్‌లోడ్ చేస్తున్నారు. ఈ వివరాలను పూర్తిస్థాయిలో ఈనెల 12వ తేదీలోగా అప్‌లోడ్ చేయాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందాయి. వివరాలను సేకరించిన తర్వాత బిల్లులు చెల్లించేందుకు రూ.50కోట్లకుపైనే అవసరం అవుతుందనేది గృహ నిర్మాణశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. బిల్లులు అందక నిర్మాణాలు నిలిచిపోయినవి 25వేలు ఉన్నట్లు ప్రాథమిక అంచనా. ఈ సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు.

పక్కా గృహాలకు అదనంగా రూ.35వేలు

జిల్లాలో పక్కాగృహాల నిర్మాణాల వేగాన్ని పెంచేందుకు గృహ నిర్మాణశాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. పక్కాగృహాలు మంజూరై నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులకు ప్రభుత్వం అదనంగా మరో రూ.35వేలు అందజేయనుంది. లబ్ధిదారులకు ప్రభుత్వం యూనిట్ విలువ రూ.1.80 లక్షలు అందజేస్తుంది. లబ్ధిదారులు పొదుపు సంఘాల్లో సభ్యులుగా ఉంటే వారికి బ్యాంకుల నుంచి గృహాల నిర్మాణాలకు అదనంగా రూ.35వేలు గతంలోనే ఇప్పించారు. గత ప్రభుత్వంలోనే ఇది జరిగింది. ప్రభుత్వం ఇచ్చే యూనిట్ విలువ నామమాత్రంగా ఉండటంతో జిల్లాలో పక్కా గృహాల నిర్మాణాలు అనుకున్నంత వేగంగా జరగలేదు. ఇది గమనించిన ప్రస్తుత ప్రభుత్వం గతంలో పొదుపు సంఘాల్లో సభ్యులుగా ఉన్నవారికి రూ.35వేలు అదనంగా రుణం ఇప్పించగా, ఇప్పుడు వారికే అదనంగా మరో రూ.35వేలు రుణం అందించనున్నారు. దీంతో యూనిట్ విలువ రూ.2.50 లక్షలకు చేరనుంది. ఇలా యూనిట్ విలువ పెరగటంతో లబ్ధిదారులు గృహ నిర్మాణాలను పూర్తిచేసుకునే అవకాశం ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది. జిల్లాలో గత ప్రభుత్వం మంజూరుచేసిన పక్కాగృహాల్లో 25 వేలమంది లబ్ధిదారులు ఇంతవరకు నిర్మాణాలను ప్రారంభించనేలేదు. వీరికి మంజూరు చేసి మూడేళ్లు దాటిపోతోంది. ఇక వీరు నిర్మాణాలను చేపట్టే అవకాశం లేదని అధికారులు భావిస్తున్నారు. 21,403 మంది లబ్ధిదారులు తమ నిర్మాణాలను పూర్తిచేసుకోగా 16,066 నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయి. వీరికి ఇప్పుడు అదనంగా బ్యాంకుల నుంచి గాని, వెలుగులో అమలు జరుగుతున్న వివిధ పథకాల ద్వారా గానీ అదనంగా మరో రూ.35వేలు రుణంగా అందజేయనున్నారు.

జిల్లా గృహనిర్మాణ శాఖాధికారిగా శ్రీనివాసప్రసాద్




జిల్లా గృహ నిర్మాణశాఖాధికారిగా పెరుగు శ్రీనివాసప్రసాద్ గురువారం పూర్తి అదనపు బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఆ పోస్టులో పనిచేసిన పేరయ్య కొద్దిరోజుల క్రితం ఉద్యోగ విరమణ చేశారు. దీంతో ఆ శాఖలోనే ఒంగోలు ఈఈగా పని చేస్తున్న పెరుగు శ్రీనివాస ప్రసాద్‌కు జిల్లా గృహ నిర్మాణశాఖ అధికారిగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఆయన గురువారం ఆ శాఖ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు.



హెచ్చరిక బోర్డును పీకేశారు!

- దేవదాయశాఖ భూమిలో మార్కాపురం వైసీపీ నేతల దౌర్జన్యం

నిండా మునిగిన వేరుశనగ రైతు



చేలోనే కోత కోసిన వేరుశనగ



మొలకెత్తిన కాయ

- వర్షాలకు తడిసిపోయిన పంట
- కోతకు ముందే మొలక వచ్చిన కాయలు
- రంగు మారిన దిగుబడి
- కాపాడుకునేందుకు రైతుల అగచాట్లు

కొత్తపట్నం (ఒంగోలు నగరం) సెప్టెంబరు 5: ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో మండలంలోని వేరుశనగ రైతులు నిండామునిగారు. తీరప్రాంతంలోని ఇసుక నేలల్లో సాగు చేసిన వేరుశనగ పైరు వర్షాలకు బాగా దెబ్బతినిపోయింది. ఈ ఏడాది జూన్, జూలై మాసాల్లో సాగు చేసిన పంటను ఇప్పుడు రైతులు తీస్తున్నారు. కోత కోసేందుకు అని పీకి పొలంలో ఉంచారు. వారం రోజులుగా ముసురు కమ్ముకోవటంతో వేరుశనగ పంట పూర్తిగా తడిసిపోయింది. కొంత మంది రైతులు కాయల కోత కోసి పొలంలోనే ఆరబెట్టుకున్నారు. ఇవి కూడా తడిసిపోయాయి. తడిసిన కాయలు నల్లగా మారిపోయాయి. రాసిలోనే మొలకలు వచ్చాయి. వాటిని ఆరబోసుకునేందుకు తగిన సౌకర్యాలు లేకపోవటంతో రైతులు పీకిన పంటను, కోసిన వేరుశనగ కాయలను పొలంలోనే ఉంచారు. మొత్తం పంట అంతా వర్షార్పణమైంది. కొత్తపట్నం మండలంలోని తీరంలో ఉన్న ఇసుక నేలల్లో రైతులు ఎక్కువగా వేరుశనగ సాగు చేశారు. కొత్తపట్నం, ఈతముక్కల, మడనూరు, రాజుపాలెం, గవండ్లపాలెం, పాదర్తి, మోటుమాల, పిన్నివారిపాలెం, గుండమాల గ్రామాల్లో సాగు అధికంగా ఉంది. ప్రస్తుతం కోత దశకు చేరటంతో పదిరోజులుగా పైరును పీకుతున్నారు. కొంత మంది రైతులు కాయలు కోసి పొలంలోనే రాసులుగా పోశారు. ఈ దశలో వర్షం కురవటంతో కాయలు తడిసిపోయాయి. బుధ, గురువారాల్లో ఆ కాయలను కాపాడుకునేందుకు విశ్వప్రయత్నం చేశారు. రైతులు ఎకరాకు రూ.50 వేలకుపైగా ఖర్చు చేసి సాగు చేసినా వర్షం దెబ్బకు అంతా నష్టమేనని రైతులు వాపోతున్నారు.

వెంటాడుతున్న వాన భయం

రైతులు బుధ, గురువారాల్లో పొలాల్లోనే ఉండి పంటను కాపాడుకునేందుకు అనేక ప్రయత్నాలు చేశారు. వానకు తడిసి రంగు మారిన కాయలను వ్యాపారులు అసలు కొనుగోలు చేయరని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తడిసి కాయలోని పప్పు కుళ్లిపోతుందని చెబుతున్నారు. ఇదే సమయంలో మళ్లీ బంగాళఖాతంలో అల్పపీడనం హెచ్చరికల నేపథ్యంలో మళ్లీ ముసురు పడితే ఇక ఆశలు వదిలేసుకోవడమేనని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రెచ్చిపోతున్న రేషన్ మాఫియా


- పంపిణీ చేయకుండానే తరలింపు
- గోతాలు మార్చి నెల్లూరు పోర్టుకు



ఒంగోలు(కలెక్టరేట్), సెప్టెంబరు 5 : జిల్లాలో రేషన్ మాఫియా రెచ్చిపోతోంది. అధికార పార్టీ నాయకుల అండదండలతో కార్డుదారుల వద్ద బయోమెట్రిక్(వేలిముద్ర)కు తీసుకోక ముందే బియ్యాన్ని వాహనాల్లో తరలిస్తున్నారంటే పరిస్థితి ఏ విధంగా అర్థం చేసుకోవచ్చు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏ విధంగా అయితే అక్రమ బియ్యం వ్యాపారం నడిచిందో ఇప్పుడు కూడా అదేవిధంగా సాగుతోంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రేషన్ అక్రమ వ్యాపారులపై ఉక్కుపాదం మోపుతుందని అందరూ ఆశించారు. అయితే ఆ స్థాయిలో చర్యలు లేకపోవడంతో అక్రమార్కులు మరింత రెచ్చిపోతున్నారు. ఒంగోలులో రెండురోజుల క్రితం వాహనంలో తరలిస్తున్న బియ్యాన్ని పట్టుకున్న పోలీసులు కీలక వ్యక్తిని వదిలేసినట్లు ప్రచారం ఉంది. ఒంగోలులో 2014 నుంచి 19 వరకు అప్పటి ప్రభుత్వంలో రేషన్ వ్యాపారంలో ఒక వెలుగు వెలిగిన వ్యక్తి మరలా ఇప్పుడు చక్రం తిప్పుతున్నాడు. అధికారపార్టీ నేతల అండదండలతో రేషన్ షాపుల వద్ద బియ్యం కొనుగోలు చేసి బయటి ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఒకవైపు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ రాష్ట్రవ్యాప్తంగా ఇతర దేశాలకు బియ్యం తరలిపోకుండా ఉండేందుకు దాడులు చేయిస్తుంటే ఇక్కడ మాత్రం రేషన్ బియ్యాన్ని గోతాలు మార్చి యథేచ్ఛగా నెల్లూరు పోర్టుకు తరలిస్తున్నారు.

బియ్యం ఎక్కువగా వారికే

జిల్లావ్యాప్తంగా 6,70,571 రేషన్ కార్డులు ఉండగా ఒక్కొక్కరికి ఐదు కిలోల చొప్పున ప్రభుత్వం ఉచితంగా బియ్యం ఇస్తుంది. అలా జిల్లాలోని 1,392 రేషన్ షాపులకు నెలవారీ 9,500 మెట్రిక్ టన్నులు కేటాయిస్తుండగా అందులో ఎక్కువశాతం అక్రమార్కుల చేతుల్లోకి పోతున్నాయని తెలుస్తోంది. నెలవారీ రేషన్ బియ్యం ద్వారా కోట్లాది రూపాయలు లావాదేవీలు జరుగుతున్నాయంటే ఈ వ్యాపారం ఏ విధంగా సాగుతుందో అర్థం చేసుకోవచ్చు. గత వైసీపీ ప్రభుత్వంలో నిరవధికంగా నడిచిన మిల్లులనే ప్రస్తుతం అధికార పార్టీకి చెందిన వ్యక్తులు కూడా లీజుకు తీసుకున్నట్లు తెలుస్తోంది. వాటిల్లోనే ఈ బియ్యం గోతాలు మార్చుతుండటంతో పౌరసరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఏమి చేయలేని నిస్సహాయస్థితిలో ఉన్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



సీఎంకు మాగుంట కుటుంబం తరపున విరాళం అందజేస్తున్న ఎంపీ శ్రీనివాసులరెడ్డి, శివకుమార్‌రెడ్డి

ఆపన్నహస్తం

- భారీగా సాయం అందిస్తున్న విభిన్న వర్గాలు
- సీఎంను కలిసి రూ1.50 కోట్లు ఇచ్చిన మాగుంట కుటుంబం
- జిల్లా నుంచి మరో లక్ష ఫుడ్ పార్శిళ్లు, వాటర్ బాటిళ్లు, ఇతర సామగ్రి
- విరాళాలు, ఆహారం అందజేతకు ముందుకొస్తున్న జనం
- సహాయక చర్యల పర్యవేక్షణలో మంత్రి డాక్టర్ స్వామి

ఒంగోలు, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): వరదలతో సర్వం కోల్పోయిన విజయవాడ బాధితులకు ఆపన్నహస్తం అందించడం కోసం జిల్లాలోని విభిన్న వర్గాల వారు ముందుకొస్తున్నారు. వరుసగా నాల్గవ రోజైన గురువారం కూడా వివిధ ప్రాంతాల నుంచి భారీగా ఆహారం, మంచినీరు, ఇతర సామగ్రి విజయవాడకు పంపించారు. జిల్లా యంత్రాంగం ప్రత్యేకించి కలెక్టర్ తమీమ్ అన్సారియా చొరవ చూపుతున్నారు. క్షేత్రస్థాయి అధికారులు, వివిధ శాఖలను కదిలించడంతో వారంతా తమ వంతు సహకారం అందిస్తున్నారు. ఎవరికి వారుగా వివిధ స్వచ్ఛంద సంస్థలు, వ్యాపార, పారిశ్రామిక వర్గాల వారు కూడా అలాగే స్పందిస్తున్నారు.

బాధితులకు అండగా నిలిచారు

ఈక్రమంలో జిల్లా నుంచి గురువారం లక్షకుపైగా ఆహార పొట్లాలు, మరో లక్ష వరకు మంచినీళ్ల బాటిళ్లు, సుమారు పది వేల దుప్పట్లు ఇతరత్రా సామగ్రి విజయవాడకు తరలించారు. ఉద్యాన శాఖకు చెందిన అధికారులు చొరవ చూపి ఐదు వేల పులిహోర ప్యాకెట్లు, పది వేల వాటర్ బాటిళ్లను పంపారు. గిద్దలూరు తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పది వేల వాటర్ బాటిళ్లను పంపారు. అలాగే వివిధ ప్రాంతాల ప్యాకెట్లు పంపగా ఒంగోలు నగరంలోని 42 మసీదులకు చెందిన ముస్లింలు మూడు బస్సుల్లో దాదాపు 10 వేల ఆహార పొట్లాలు తీసుకెళ్లి బాధితులకు అందజేశారు. ఒంగోలులోని వివిధ బ్యాంకుల సిబ్బంది 9 వేల ఆహార వారు సహాయపడుతున్నారు. ఇక విరాళాలు కూడా అందజేస్తున్నారు.



విజయవాడ వరద బాధితులకు ఆహార ప్యాకెట్లను తీసుకెళ్తున్న బస్‌లతో ముస్లింలు



విజయవాడలో సహాయక చర్యల్లో మంత్రి స్వామి

స్పందించిన దాతలు

ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి కుటుంబం తరపున ఏకంగా రూ.1.50 కోట్ల భారీ సాయాన్ని వరద బాధితులకు ఇచ్చారు. ఎంపీ మాగుంటతోపాటు ఆ కుటుంబ సభ్యుడైన దివంగత మాజీ ఎంపీ సుబ్బరామిరెడ్డి అల్లుడు ఆనం శివకుమార్‌రెడ్డి గురువారం విజయవాడలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి చెక్కు అందజేశారు. అంతకుముందు కలెక్టర్ అన్సారియా విజ్ఞప్తి మేరకు బుధవారం రూ.10లక్షలు ఇక్కడ అందించారు. బీపేటకు చెందిన దివ్యాంగులు రూ.19వేలను కలెక్టర్‌కు అందజేశారు. మార్కాపురంలోని సాయిబాలాజీ స్కూలు విద్యార్థులు రూ.22,500ను అక్కడి సబ్ కలెక్టర్‌కు అందజేయగా మరికొంత మంది నేరుగా సీఎం సహాయనిధికి పంపుతున్నారు. కొన్ని ప్రాంతాలలో విద్యార్థులు, ప్రజాసంఘాల వారు విరాళాలు సేకరించి పంపుతున్నారు. కొండపి మండలం వెన్నూరులో ఇద్దరు విద్యార్థులు తాము దాచుకున్న రూ.6440ను గ్రామ సర్పంచ్ గొర్రెపాటి సంధ్యారాణికి అందజేశారు. విజయవాడలో వరద బాధితుల సహాయక కార్యక్రమాలలో గురువారం కూడా జిల్లాకు చెందిన మంత్రి డాక్టర్ స్వామి పాల్గొన్నారు. ఆయనకు ప్రభుత్వం తరఫున కేటాయించిన జక్కంపూడి, వైఎస్సార్ కాలనీ ప్రాంతాలలో ఇంటింటికి వెళ్లి బాధిత ప్రజలకు భరోసా ఇవ్వడంతోపాటు అధికార యంత్రాంగం ద్వారా సహాయ కార్యక్రమాలను సమన్వయం చేస్తున్నారు. గురువారం 60మంది పారిశుధ్య కార్మికులు విజయవాడలో సహాయ చర్యల్లో పాల్గొన్నారు.


సింగరాయకొండలో ఉపాధ్యాయులను సత్కరిస్తున్న విద్యార్థినులు


రైజ్ ఇంజనీరింగ్ కళాశాలలో రక్తదానం చేస్తున్న విద్యార్థులు


ఉపాధ్యాయులను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు సిటిజన్స్

ఘనంగా గురుపూజోత్సవం

పలు సంస్థల ఆధ్వర్యంలో వేడుకగా నిర్వహణ
ఉపాధ్యాయులకు సన్మానాలు

ఒంగోలు(కల్చరల్), సెప్టెంబరు 5: గురుపూజోత్సవాన్ని గురువారం పలు సంస్థలు, విద్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. వాసవీక్లబ్ వారోత్సవాల్లో భాగంగా వాసవీ ఒంగోలు మహిళా విజన్, ఒంగోలు సిటిజన్స్ ఆధ్వర్యంలో ఒంగోలు నగరం బండ్లమిట్టలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి కానుకలు అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ మంచి సమాజ నిర్మాణంలో గురువులదే కీలక పాత్రని, ప్రతి ఒక్కరూ గురువును గౌరవించాలన్నారు. కార్యక్రమంలో టంగుటూరి రంగస్వామి, ఏఎల్‌వీ. సత్యనారాయణ, నూకల శ్రీనివాసరావు, కె.వాసవీప్రియదర్శిని, మద్దు అరవిందలక్ష్మి, పొత్తూరి శ్రీదేవి, సీహెచ్.సత్యనారాయణ, కవిత రాణి, ఆత్మకూరు శ్రావ్య, చీదేళ్ల పవన్‌కుమార్, భూమా శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

- రైజ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, వాసవీ క్లబ్ అంతర్జాతీయ కోశాధికారి శిద్దా సూర్యప్రకాశరావు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం ఆరోగ్యాన్ని, ఆయుష్షుని పెంచటమే కాకుండా మరొకరికి ప్రాణదాతగా నిలిచే అవకాశాన్ని ఇస్తుందన్నారు. అదేవిధంగా వాసవివీ జిల్లా రక్తదాన శిబిరాల ఇన్‌చార్జి జి.బ్రహ్మానందం రక్తదానం చేశారు. శిబిరంలో విద్యార్థులు, కళాశాల ఉద్యోగులు పాల్గొనగా రెడ్‌క్రాస్ సంస్థ ప్రతినిధులు రక్తాన్ని సేకరించారు. కార్యక్రమంలో వాసవీక్లబ్ అధ్యక్షులు నల్లమల్లి బదరీనారాయణ, కేసీజీఎఫ్ యూత్ అధ్యక్షులు కూనల శ్రీనివాసరావు, దర్శి మనోహర్, చంద్రశేఖర్, పబ్బిశెట్టి వినోద్‌కుమార్, పబ్బిశెట్టి గోవర్ధన్, చలువాది సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

- లయన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు సిటిజన్స్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం గురువారం స్థానిక కేబీ రెస్టారెంట్‌లో ఘనంగా నిర్వహించారు. క్లబ్ ఫౌండర్ కూరపాటి రమేష్, పాస్ట్ జోన్ చైర్మన్ పల్లపు సుబ్బయ్యలు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితచరిత్రను వివరించారు. అనంతరం నగరానికి చెందిన పలువురు ఉపాధ్యాయులు సిద్ధయ్య శ్రీనివాస్, వినోద్, కేవీఆర్ సంస్థల అధినేత శ్రీనివాస్‌లను సత్కరించారు. కార్యక్రమంలో క్లబ్ రీజనల్ చైర్మన్ చిట్టింరెడ్డి శ్రీనివాసరెడ్డి, క్లబ్ అధ్యక్షులు ఈదర వెంకటేష్, కార్యదర్శి గ్రంధి పార్ధసారధి, లక్ష్మణస్వామి, తాత అశోక్, తమ్మన అంజనేయులు, పబ్బిశెట్టి జనార్దన్, పోకూరి నవీన్, సిద్ధ సురేష్‌కుమార్, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

సాయిబాబా స్కూలులో

ఒంగోలు(కలెక్టరేట్): ఒంగోలు సమీపంలోని సాయిబాబా సెంట్రల్ స్కూలులో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అకడమిక్ డైరెక్టర్ సాయినాథుని శృతి మాట్లాడుతూ విద్యార్థులు జ్ఞానవంతులుగా తీర్చిదిద్దడంలో గురువుల కృషి వెలకట్టలేనిదన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

ఎస్‌బీఐ ఆధ్వర్యంలో..

స్థానిక ఎస్‌బీఐ జిల్లా రీజనల్ కార్యాలయంలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవం ఆర్ఎం ఎస్.గున్నేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. డీఈవో డి.సుభద్ర, ఉప విద్యాధికారిఎస్. సుబ్బారావు, చీఫ్ మేనేజర్లు వేదం రాజేష్‌బాబు, ఎన్‌వీవీ.నాగేశ్వరరావు, కె.హారతి, కె.రామారావు, ఆర్.నళినికాంత్, లక్ష్మీనారాయణ, కె.జానకిరామయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 40 మంది ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంఈవోలు టికిషోర్‌బాబు, బి.నాగేంద్రవదన్, ఎం.శ్రీనివాసరావు, డి.వెంకారెడ్డి, గిరిధర్‌శర్మ, ఆంజనేయులు, టి.బాలాజీ, బ్యాంకు ఉద్యోగులు పాల్గొన్నారు.

వీసీకి సన్మానం

ఒంగోలు(విద్య): గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఒంగోలులోని ఆంధ్రకేసరి యూనవర్శిటీ వీసీ డీవీఆర్.మూర్తిని వివిధ బీఈడీ కళాశాలల ప్రిన్సిపాళ్లు కలిసి సన్మానించారు.

నేషనల్ బిల్డర్ అవార్డు ప్రదానం

టంగుటూరు: మండలంలోని వల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయిని గేరా నివేదితకు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం ఒంగోలు రోటరీ క్లబ్ వారు నేషనల్ బిల్డర్ అవార్డు ప్రదానం చేసి సత్కరించారు. నివేదిత ఆస్ట్రేలియాలోని మెల్బోర్న్ యూనివర్సిటీ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో కెరీర్ ఎడ్యుకేషన్ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా పనిచేస్తున్నారు. అదే కార్యక్రమాన్ని వల్లూరు ఉన్నత పాఠశాల విద్యార్థులకూ అమలు చేస్తున్నారు. ఈ సందర్భంగా నివేదిత రోటరీ క్లబ్ వారికి, గ్లోబల్ సొల్యూషన్స్, ఆస్ట్రేలియా వారికి ధన్యవాదాలు తెలిపారు. టంగుటూరు ప్రభుత్వ గ్రంథాలయంలో నిర్వహించిన వేడుకల్లో రిటైర్డ్ హెచ్ఎం ముప్పరాజు వెంకటనరసయ్య, ఆయుర్వేదిక్ ఆసుపత్రి వైద్యాధికారి ప్రియాంక, గ్రంథపాలకుడు గుమ్మడి వర్ధనరాజు పాల్గొన్నారు.

కె.ఉప్పలపాడులో...

కొండపి: మండలంలోని కె.ఉప్పలపాడు జడ్పీస్కూల్‌లో గురుపూజోత్సవ కార్యక్రమాన్ని గురువారం ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి హెచ్ఎం కె.సుసన్నకుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. స్కూల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ సోమరాజుపల్లి రాఘవేంద్రశర్మ, ఉపాధ్యాయులు స్కూల్ ఆవరణలో మొక్కలు నాటారు.

సింగరాయకొండలో...

సింగరాయకొండ: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో గురువారం గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో హెచ్ఎం కె.మహాలక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థినులు ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు. అనంతరం ఉపాధ్యాయులు సర్వేపల్లి రాధాకృష్ణన్ గొప్పతనం గురించి వివరించారు. పీఎస్‌సీపీ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన వేడుకల్లో కరస్పాండెంట్ డాక్టర్ ఎన్ గీతారాణి పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.


వల్లూరు ఉపాధ్యాయురాలు నివేదితకు సత్కారం


కె.ఉప్పలపాడులో సర్వేపల్లికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



బండ్లమిట్టలో టీచరును సన్మానిస్తున్న వాసవీక్లబ్ సభ్యులు

వరద బాధితులకు అండగా దివ్యాంగులు

ఒంగోలు(కలెక్టరేట్), సెప్టెంబరు 5: విజయవాడ వరద బాధితులకు అండగా నిలిచేందుకు దివ్యాంగులు సైతం ముందుకు కదిలారు. ఈక్రమంలో బేస్తవారపేటకు చెందిన దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు పోలూరి వెంకటస్వామి రూ.19వేల నగదును సీఎం సహాయ నిధికి గురువారం స్థానిక కలెక్టరేట్‌లో కలెక్టర్ తమీమ్ అన్సారియాను కలిసి స్వయంగా అందజేశారు. మరో దివ్యాంగుడైన తోట నరసింహులు తన రూ.10వేల పెన్షన్ సొమ్ముతో పాటు దాచుకున్న మరో నాలుగువేలు కలిపి రూ.14వేలు ఇచ్చారు. ఇక గుండుబొమ్మ రఘుదాసు బాబు రూ.3వేలు, సోము విజయకుమారి రూ.2వేలు, దూదేకుల సిద్దయ్య రూ.1000 నగదును కలెక్టర్‌కు అందజేశారు. కార్యక్రమంలో దివ్యాంగుల సంక్షేమశాఖ ఏడీ అర్చన తదితరులు పాల్గొన్నారు.


కలెక్టర్ అన్సారియాకు నగదును అందజేస్తున్న వెంకటస్వామి

సీఎం రిలీఫ్ ఫండ్‌కు అన్నదమ్ముల సాయం

కొండపి, సెప్టెంబరు 5 : విజయవాడ విలయానికి చిన్నారులైన అన్నదమ్ములు స్పందించారు. మేము సైతం అంటూ వారు పొదుపు చేసుకున్న హుండీలను సీఎంఆర్ఎఫ్‌కి అందజేశారు. వివరాల్లోకెళ్తే... మండలంలోని వెన్నూరు గ్రామంలో ఏడో తరగతి చదువుతున్న పోలినేని వర్షిత్, 3వ తరగతి చదువుతున్న పోలినేని రోహిత్ అన్నదమ్ములు. తల్లితండ్రులు ఇచ్చిన డబ్బులను వీరిద్దరూ హుండీల్లో దాచుకున్నారు. ఆ డబ్బును విజయవాడ వరద బాధితులకు తమ సాయంగా అందించేందుకు ముందుకువచ్చారు. గ్రామ సర్పంచ్ గొర్రెపాటి సంధ్యారాణికి తాము దాచుకున్న రెండు హుండీలను సీఎం సహాయనిధికి పంపాలని గురువారం వాటిని అందజేశారు. అనంతరం సర్పంచ్ హుండీలను పగులగొట్టి అందులోని 6,440 రూపాయలను వెంటనే కె.ఉప్పలపాడు యూనియన్ బ్యాంకు ద్వారా సీఎం సహాయనిధికి జమ చేయించారు. చిన్నారుల దాతృత్వం పట్ల సర్పంచ్ సంధ్యారాణి అభినందించారు.


దాచుకున్న డబ్బులు సర్పంచ్‌కు అందజేస్తున్న విద్యార్థులు

మర్రిపూడిలో బీసీ బాలుర వసతిగృహం

నివేదికలు సిద్ధం చేసిన అధికారులు
మంత్రి స్వామి ఆదేశాలతో కదిలిన ఫైల్

మర్రిపూడి, సెప్టెంబరు 5 : రాష్ట్ర మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి ఆదేశాలతో మర్రిపూడిలో బీసి బాలర వసతిగృహం ఏర్పాటుకు ఆ శాఖ సంక్షేమ అధికారులు ఉపక్రమించారు. ఇటీవల మర్రిపూడిలో వసతిగృహం ఏర్పాటు సాధ్యాసాధ్యాలపై బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాసరావు పరిశీలించారు. విద్యాశాఖ అధికారుల నుంచి విద్యార్థుల వివరాలను సేకరించారు. మర్రిపూడికి 15 కిలోమీటర్ల దూరంలో ఎస్సీ బాలురవసతి గృహం ఉండటం, మరో 15 కిలోమీటర్ల దూరంలో కస్తూరాబా బాలికల విద్యాలయం ఉండటంతో మర్రిపూడిలో బీసీ బాలుర వసతిగృహం ఏర్పాటుకు అవసరమని గుర్తించి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. అలాగే మర్రిపూడి నుంచి 5 కి.మీ పైబడిన గ్రామాల్లో 244 మంది విద్యార్థులు జడ్పీ ఉన్నత పాఠశాలకు వస్తున్నట్లు హెచ్ఎం రెబ్బా వెంకటేశ్వర్లు లిఖితపూర్వకంగా ఇచ్చారు. ఎంఈవో రంగయ్య కూడా హాస్టల్ ఏర్పాటు ఆవశ్యకతను వివరించారు. మొత్తం మీద మంత్రి చొరవతో బీసీ వసతిగృహం ఏర్పాటు కల సాకారం కానుండటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

లోఓల్టేజ్ సమస్య పరిష్కారం

టంగుటూరు, సెప్టెంబరు 5 : తమ గృహంలో లోఓల్టేజ్ విద్యుత్ ఉందని, వినియోగదారుడు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేయగా వెంటనే ఆ శాఖ స్పందించింది. సమస్యను పరిష్కరించింది. ఈసంఘటన మండలంలోని జమ్ములపాలెంలో గురువారం చోటుచేసుకుంది. జమ్ములపాలేనికి చెందిన నల్లూరి అశోక్ తమ గృహంలో లోఓల్టేజ్ సమస్య ఉందని చేసిన ఫిర్యాదు విద్యుత్‌శాఖ సూపరింటెండెంటింగ్ ఇంజనీర్ కేవీజీ సత్యనారాయణకు గ్రీవెన్స్ ద్వారా చేరింది. అర్జీ చూడగానే ఎస్ఈ స్పందించారు. ఆయన తన సిబ్బందిని వెంటబెట్టుకొని జమ్ములపాలెం చేరుకున్నారు. తక్షణమే ఆ సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ ఇంటికి సంబంధించిన ఎర్తింగ్ సరిచేసుకోవాలని, డ్యామేజ్ స్థితిలో ఉన్న సర్వీస్ వైరు మార్చుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఏఈ శ్రీనివాసులు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్ మోహన్‌రావు, ఒంగోలు రూరల్ 2 ఏఈ చంద్రశేఖర్ పాల్గొన్నారు.


సమస్యను పరిష్కరిస్తున్న విద్యుత్ సిబ్బంది

వ్యక్తి బైండోవర్

మద్దిపాడు, సెప్టెంబరు 5: మారెళ్లగుంటపాలెంకు చెందిన మందా చిన్నయ్యను గురువారం బైండోవర్ చేసినట్లు ఎస్సై శివరామయ్య తెలిపారు. గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నందున ఈ చర్య తీసుకున్నామని చెప్పారు. కాగా చిన్నయ్యను తహసీల్దార్ సృజనకుమార్ ఎదుట హాజరుపరచి రూ.3లక్షలకు బైండోవర్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

ఎన్టీఆర్ కళాక్షేత్రాన్ని అందుబాటులోకి తేవాలి

● పలువురు కళాకారుల విజ్ఞప్తి

ఒంగోలు(కల్చరల్), సెప్టెంబరు 5: ఒంగోలులోని ఎన్టీఆర్ కళాక్షేత్రాన్ని కళాకారులు ఉపయోగించుకునేలా అద్దెను తగ్గించాలని, అప్పుడే అనేక సాంస్కృతిక సంఘాల వారు కార్యక్రమాలు నిర్వహించుకోవటానికి వీలవుతుందని పలువురు కళాకారులు కోరారు. గురువారం ఉదయం స్థానిక ఎన్టీఆర్ కళాక్షేత్రం ప్రాంగణంలో నగరానికి చెందిన పలు సాహిత్య, సంగీత, సాంస్కృతిక సంస్థల ప్రతినిధులు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా కళారంగం జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ చల్లా నాగేశ్వరమ్మ మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ చొరవతో కళాక్షేత్రం నిర్మాణం జరిగిందన్నారు. అప్పట్లో నామమాత్రపు అద్దెను వసూలు చేసేవారని, దీంతో అనేక కార్యక్రమాలు జరిగాయన్నారు. అయితే ప్రస్తుతం వైసీపీ కార్పొరేటర్ల అధీనంలో కళాక్షేత్రం ఉండటంతో వారు విపరీతమైన అద్దెను వసూలు చేస్తున్నారన్నారు. ఏపీ నాటక అకాడమీ మాజీ డైరెక్టర్ ధేనువకొండ వెంకటసుబ్బారావు మాట్లాడుతూ కళాక్షేత్రం కళాకారుల కోసం ఒక మంచి ఆశయంతో నిర్మించిందని, ప్రస్తుతం దానిని ఉపయోగించుకోలేని పరిస్థితిలో కళాకారులు, సాంస్కృతిక సంఘాలు ఉన్నాయన్నారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ చొరవచూపి కళాకారులకు న్యాయం జరిగేలా చూడాలని ఆయన కోరారు. అదేవిధంగా త్వరలో ఎమ్మెల్యేను కలిసి కళాక్షేత్రం సమస్యపై వినతిపత్రాన్ని అందజేయనున్నట్లు వారు పేర్కొన్నారు. సమావేశంలో రంగభూమి కళాకారుల సంఘ కార్యదర్శి అంగలకుర్తి ప్రసాదు, పలు సంస్థల ప్రతిని ధులు లక్ష్మీతులసి, కోటేశ్వరరావు, ఏల్చూరి శ్రీదేవి, పొత్తూరి పద్మ, మొవ్వా నాగేశ్వరరావు, ఎస్కే.బాబు, నక్కా సుకుమార్, బి.శేషారత్నం, మూర్తి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు బాసటగా..

● ఆహారం, నీరు తరలించిన దాతలు

చీమకుర్తి, సెప్టెంబరు 5 : విజయవాడ వరద బాధితులకు సూర్యాగ్రానైట్స్ సంస్థ బాసటగా నిలిచింది. చీమకుర్తిలోని బీవీఎస్ఆర్ కళ్యాణమండపంలో బీవీఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్, సూర్యాగ్రానైట్స్ ఆధ్వర్యంలో 10వేలమందికి పులిహోర డబ్బాలు, 10వేల వాటర్‌బాటిళ్లతో వాహనాలు విజయవాడ బయలుదేరి వెళ్లాయి. అక్కడ 42వ డివిజన్‌లో వీటిని పంపిణీ చేయనున్నట్లు జడ్పీచైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి తెలిపారు. విపత్కరపరిస్థితుల్లో తమ వంతుగా తోడ్పాటు అందిస్తున్నట్లు చెప్పారు.

పలు గ్రామాల నుంచి...

చంద్రపాడుకు చెందిన చిలిపి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వరదబాధితులకు ఆహారాన్ని పంపిణీ చేసే నిమిత్తం పులిహోరను తయారుచేసి ప్యాకెట్లను విజయవాడకు తీసుకెళ్తున్నారు. అదేవిధంగా పల్లామల్లి సాయిసత్సంగ కేంద్రం భక్తులు పులిహోర, వాటర్‌బాటిళ్లను తీసుకెళ్లి పంపిణీ చేశారు.


ఆహారాన్ని లారీలో తరలిస్తున్న బ్యాంకు అధికారులు

పలు బ్యాంకుల ఆధ్వర్యంలో..

ఒంగోలు(కలెక్టరేట్): వరద బాధితుల కోసం ఒంగోలు నగరంలోని పలు బ్యాంకుల అధికారులు గురువారం 9వేల ఆహార ప్యాకెట్లు, 1000 వాటర్‌బాటిళ్లను లారీలో తరలించారు. కలెక్టర్ తమీమ్ అన్సారియా పిలుపు మేరకు కెనరా బ్యాంకు, యూనియన్ బ్యాంకు, ఆంధ్రప్రగతిగ్రామీణ బ్యాంకు, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆహారాన్ని పంపారు. కార్యక్రమంలో కెనరాబ్యాంకు జిల్లా మేనేజర్ డి.రమేష్, అధికారులు రవికుమార్, శశిధర్, యూసఫ్, ఎస్.గున్నేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ ఆధ్వర్యంలో..

మద్దిపాడు: వరద బాధితులకు మండలంలోని రామకృష్ణ హేచరీస్ గురువారం పులిహోర, పెరుగన్నం, బిస్కెట్ ప్యాకెట్లు, వాటర్ బాటిల్స్‌ను మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక వాహనాల్లో విజయవాడకు పంపారు. అనంతరం అక్కడ పలుప్రాంతాలలో ఆహార పంపిణీ జరిగింది. కార్యక్రమంలో నాయకులు నున్నా బాలసుబ్రహ్మణ్యం, తిరుమలశెట్టి సురేష్, తిరుమలశెట్టి చిరంజీవి, అంగలకుర్తి నరసింహారావు పాల్గొన్నారు.

పారిశుధ్య సమస్యలు లేకుండా చూడాలి : కమిషనర్

ఒంగోలు (కార్పొరేషన్), సెప్టెంబరు 5 : వర్షాలు పడుతున్న నేపథ్యంలో నగరంలో పారిశుధ్య సమస్య ఏర్పడకుండా చూడాలని కమిషనర్ కె.వెంకటేశ్వరరావు ఆదేశించారు. గురువారం స్థానిక కార్పొరేషన్ కార్యాలయం వద్ద శానిటరీ సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగ కమిషనర్ మాట్లాడుతూ విజయవాడలో తుఫాను విపత్తు కారణంగా సహాయ చర్యల్లో పాల్గొనేందుకు ఒంగోలు కార్పొరేషన్ నుంచి సుమారు 300మంది కార్మికులు వెళ్ళినందున నగరంలో సిబ్బంది కొరత ఉందన్నారు. అయితే పరిస్థితికి అనుగుణంగా ప్రతి ఒక్కరు దృష్టి సారించి, ప్రజల నుంచి ఫిర్యాదులు రాకుండా చూడాలని ఆదేశించారు. ఏరోజుకారోజు చెత్తను తొలగించడంతోపాటు, బ్లీచింగ్, సున్నం చల్లాలని ఆదేశించారు. సచివాలయల పరిధిలో సెక్రటరీలో ఫీల్డులో పర్యటించి సక్రమంగా జరుగుతున్నాయో లేదో చూడాలని చెప్పారు. వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో హెల్త్ ఆఫీసర్ మనోహర్ రెడ్డి, సూపర్‌వైజర్లు షేక్ బాబ్జి పాల్గొన్నారు.


సిబ్బందితో మాట్లాడుతున్న కమిషనర్ వెంకటేశ్వరరావు

విరాళాల సేకరణ

ఒంగోలు(కలెక్టరేట్): విజయవాడలో వరదబాధితుల కోసం ఏపీ మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం ఒంగోలులో విరాళాలను సేకరించారు. నగరపాలక సంస్థతోపాటు నాలుగు డివిజన్ పాయింట్ల వద్ద దాతల నుంచి విరాళాలను స్వీకరించారు. కార్యక్రమంలో యూనియన్ నగర కార్యదర్శి తేళ్ళ విజయమ్మ, యు.కుమారి, కె.శ్రీనివాసరావు, టి.మహేష్, ఆర్.శ్రీనివాసరావు, కె.రవికుమార్, సీహెచ్.అక్కేశ్వరరావు, ఎద్దు రవికుమార్, ఎం.లక్ష్మి, ఎ.కిషోర్ పాల్గొన్నారు.

ఎస్టీయూ ఆధ్వర్యంలో..

ఒంగోలు(విద్య): వరద బాధితుల సహాయార్థం ఎస్టీయూ తమ వంతు సహాయార్థం రూ.55,300 విరాళం ప్రకటించింది. ఈ మొత్తాన్ని గురువారం కలెక్టర్‌కు చెక్కురూపంలో అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కె.ఎర్రయ్య, రాష్ట్ర కార్యదర్శి చల్లా శ్రీనివాసులు, ఆర్థిక కార్యదర్శి దేవరకొండ నాగయ్య, కనిగిరి మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


కలెక్టర్ అన్సారియాకు చెక్‌ను అందజేస్తున్న నాయకులు

మైనంపాడులో..

సంతనూతలపాడు: వరదబాధితుల కోసం సీపీఎం ఆధ్వర్యంలో గురువారం మైనంపాడులో రూ.18,500లను విరాళాల రూపంలో సేకరించారు. వాటిని రాష్ట్ర కమిటీకి పంపించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బి.సుబ్బారావు, ఎన్.వెంకటేశ్వర్లు, హనుమంతరావు, పెద్దబ్బాయి, భగత్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీఅభయ సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

ఒంగోలు(కల్చరల్): వరద బాధితులకు శ్రీఅభయ సేవ ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ మద్దాలి మాధవరావు గురువారం రూ.5 వేలు విరాళం అందజేశారు. చీమకుర్తిలో శ్రీవిద్యానికేతన్ హైస్కూలు ఆధ్వర్యంలో విరాళాలు సేకరిస్తుండగా కరస్పాండెంట్ పి.రవీంద్రబాబుకు నగదును అందించారు.

సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు ఘన నివాళి

మద్దిపాడు, సెప్టెంబరు 5: మండలంలోని గురుపూజోత్సవం సందర్భంగా స్కూళ్లలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కారుమూడివారిపాలెం మెయిన్ స్కూల్లో ప్రధానోపాధ్యాయులు పి.నాగేశ్వరరావు సర్వేపల్లి చిత్రపటానికి నివాళులర్పించారు. బసవన్నపాలెం ఉన్నత పాఠశాలలో హిందీ టీచర్ షేక్ మజ్నుబేగం ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు పొందడంతో సత్కరించారు. మద్దిపాడులోని కడియాల యానాదయ్య ఉన్నత పాఠశాలలో హెచ్ఎం పెద్దిరెడ్డి కోటిరెడ్డి ఆధ్వర్యంలో గురుపూజోత్సవం నిర్వహించారు. ఇనమనమెళ్లూరు ఉన్నత పాఠశాలలో హెచ్ఎం నూతక్కి నాగకళ్యాణి, లింగంగుంట హైస్కూలులో హెచ్ఎం ముచ్చు రామారావు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. అటు తెల్లబాడు, దొడ్డవరం, గుండ్లాపల్లి ఉన్నత పాఠశాలల్లో సైతం గురుపూజోత్సవం నిర్వహించి విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.

మోటార్‌సైక్లిస్టుకు గాయాలు

మద్దిపాడు, సెప్టెంబర్ 5: రోడ్డుప్రమాదంలో మోటార్‌సైక్లిస్టుకు గాయాలయ్యాయి. ఈ ఘటన గురువారం ఏడుగుండ్లపాడు హర్షిణి కళాశాల సమీపంలో జరిగింది. ఒంగోలు నుంచి అద్దంకి వెళ్తున్న మోటార్‌సైకిల్‌కు కుక్క అడ్డురావడంతో అదుపుతప్పి కిందపడింది. దీంతో అద్దంకి పట్టణం భవానీసెంటర్‌కు చెందిన అరెగల హరికృష్ణ గాయాలు కాగా ఒంగోలుకు తరలించారు.

గర్భిణులకు సీమంతం

ఒంగోలు(కార్పొరేషన్), సెప్టెంబరు 5 : శ్రీపరంజ్యోతి మానవ సేవా సమితి ఆధ్వర్యంలో ఒంగోలులోని మతాశిశు వైద్యశాలలో గురువారం గర్భిణులకు సామూహిక సీమంతం నిర్వహించారు. సమితి నిర్వాహకులు సౌజన్య, శేషగిరి దంపతులు, వైద్యులు వారికి సీమంతం చేశారు. కార్యక్రమంలో సాంబశివరావు, నాగేశ్వరమ్మ, వనజ, తేజశ్వి, పావని, నందిని, కవితా, రవితేజ పలువురు పాల్గొన్నారు.


సీమంతం నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది, నిర్వాహకులు

అవీ..ఇవీ..

ఎంపీ మాగుంట రూ.1.50 కోట్ల విరాళం

ఒంగోలు(కలెక్టరేట్), సెప్టెంబరు 5: విజయవాడ వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి ఒంగోలు లోక్‌సభ సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి రూ.1.50 కోట్ల విరాళం అందజేశారు. గురువారం విజయవాడలోని కలెక్టరేట్‌లో ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడును ఎంపీ మాగుంట, మాజీ ఎంపీ స్వర్గీయ మాగుంట సుబ్బరామరెడ్డి అల్లుడు ఆనం శివకుమార్‌రెడ్డితో కలిసి విరాళం చెక్కును అందజేశారు. అలాగే ఎంపీ మాగుంట తన ప్రతినిధుల ద్వారా బుధవారం ఒంగోలులో కలెక్టర్ తమీమ్ అన్సారియాకు రూ.10 లక్షల చెక్కును అందించిన సంగతి విదితమే.

20 వరకు ఇంటింటి సర్వే : డీఆర్వో

ఒంగోలు(కలెక్టరేట్), సెప్టెంబరు 5: ఓటర్ల జాబితా సవరణలో భాగంగా జిల్లాలో ఇంటింటి సర్వే ఈనెల 20వ తేదీ వరకు జరుగుతుందని డీఆర్వో ఆర్.శ్రీలత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గత నెల 20నుంచి ఈ ప్రక్రియ ప్రారంభమైందని, ఇప్పటి వరకు 40శాతం పరిశీలన పూర్తయిందన్నారు. ఓటర్ల జాబితాలో తమ పేరు లేని అర్హులు ఎవరైనా ఉంటే స్థానిక బీఎల్‌వో దృష్టికి తీసుకెళ్లి జాబితాలో తమ పేరు నమోదు చేసుకోవాలన్నారు. మార్పులు, చేర్పులకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించిందని, ఏదైనా సందేహాలు ఉంటే టోల్‌ఫ్రీ నెంబరు-1950కు కాల్ చేయవచ్చని డీఆర్వో పేర్కొన్నారు.

8న భవిత కోసం బాలోత్సవం

ఒంగోలు(కల్చరల్), సెప్టెంబరు 5: ప్రజాకళావేదిక ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీన ప్రజా కళాకారులు గరికపాటి రాజారావు వర్ధంతి సందర్భంగా భవిత కోసం బాలోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వేదిక అధ్యక్షులు వెల్లంపల్లి ఆంజనేయులు తెలిపారు. గురువారం ఒంగోలులో ఇందుకు సంబంధించిన పోస్టర్లను బీఎంఆర్ సంస్థల అధినేత బొమ్మిశెట్టి శంకరరావు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో చైతన్యం తెచ్చేందుకు బాలోత్సవం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో కె.నాగరాజు, వెంకటేశ్వర్లు, డి.కోటేశ్వరరావు పాల్గొన్నారు. బాలోత్సవం స్థానిక ఎన్టీఆర్ కళాక్షేత్రంలో ఆరోజు సాయంత్రం 6 గంటల నుంచి ఉంటుందని, కనుక కళాకారులు, కళాభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న కళాకారులు

పేస్‌లో అవగాహన సదస్సు

ఒంగోలు(విద్య), సెప్టెంబరు 5: ఒంగోలులోని పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో గురువారం కెరీర్ ప్రాస్‌పెక్ట్స్ అండ్ పర్సనల్ డెవలప్‌మెంట్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎక్స్‌సీ టెక్నాలజీ కంపెనీలో సాఫ్ట్‌వేర్‌ఇంజనీర్‌గా పనిచేస్తున్న బి.గోపికృష్ణ విద్యార్థులకు కెరీర్ అవకాశాలపై అవగాహన కల్పించారు. కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకుని అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జీవీకే.మూర్తి, విభాగాధిపతి ఎం.అప్పారావు పాల్గొన్నారు.

జడ్పీటీసీ సభ్యురాలి భర్త మృతి

జరుగుమల్లి (కొండపి), సెప్టెంబరు 5 : జరుగుమల్లి జడ్పీటీసీ సభ్యురాలు మాతంగి చంద్రలీల భర్త, రిటైర్డ్ హెచ్ఎం జడా రిచర్డ్(70) గురువారం ఉదయం స్వగ్రామం చిర్రికూరపాడులోని స్వగృహంలో మరణించారు. రెండు రోజుల క్రితం జ్వరంతో బాధపడుతూ ప్రైవేటు వైద్యశాలలో వైద్యం సాయం పొందారు. అకస్మాత్తుగా గురువారం ఉదయం మరణించాడని కుటుంబ సభ్యులు తెలిపారు. రిచర్డ్ భౌతికకాయాన్ని జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి ఎమ్మెల్యే శివప్రసాద్‌రెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు.

11న బహిరంగ వేలం

సింగరాయకొండ, సెప్టెంబరు 5 : సింగరాయకొండలోని ఎస్ఈబీ కార్యాలయంలో నెల్లూరు ఎస్ఈబీ డిప్యూటీ కమిషనర్ ఉత్తర్వుల ప్రకారం ఈ నెల 11వ తేదీన ఉదయం 10.30 గంటలకు ఒంగోలు ఎస్ఈబీ సూపరింటెండెంట్ సమక్షంలో హోండా యాక్టివా స్కూటీకి బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఎస్సై దయాకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ నిర్ణయించిన ధర రూ.15వేలు అని పేర్కొన్నారు. పాటలో పాల్గొనదలచినవారు 10శాతం దరావత్తు సొమ్మును చెల్లించాలని వివరించారు. ఆధార్, పాన్‌కార్డు తప్పనిసారిగా పాటదారులు తెచ్చుకోవాలని సూచించారు.

రైజ్‌లో ముగిసిన వర్క్‌షాపు

ఒంగోలు(విద్య), సెప్టెంబరు 5: ఒంగోలులోని రైజ్ కృష్ణసాయి గ్రూప్ ఇంజనీరింగ్ కళాశాలలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న వర్క్‌షాపు గురువారంతో ముగిసింది. ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఆర్డునో అనే అంశంపై నిర్వాహకులు మాచవరపు కమల్‌కుమార్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల కోశాధికారి శిద్దా భరత్, గౌరవ చైర్మన్ ఇస్కాల చినరంగ మన్నార్, కరస్పాండెంట్ శిద్దా హనుమంతరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానం అభినందనీయం : గరటయ్య

ఒంగోలు(కలెక్టరేట్), సెప్టెంబరు 5: జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ స్ఫూర్తితో డొక్కా సీతమ్మ పేరుతో క్యాంటీన్ ఏర్పాటు చేసి నిత్యాన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం అభినందనీయమని టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే బాచినచెంచు గరటయ్య పేర్కొన్నారు. గురువారం ఒంగోలులోని డొక్కా సీతమ్మ క్యాంటీన్ వద్ద జనసేన పార్టీ జిల్లా ప్రచార కమిటీ కో ఆర్డినేటర్ జడా బాలనాగేంద్రయాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని బీజేపీ ఒంగోలు నియోజకవర్గ ఇన్‌చార్జి వైసీ.యోగయ్య యాదవ్‌తో కలిసి గరటయ్య ప్రారంభించారు. గత 50 రోజులుగా అన్నదానం చేయడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకురాలు అరుణ, కూటమి నాయకులు పాల్గొన్నారు.


భోజనం వడ్డిస్తున్న గరటయ్య, యోగయ్యయాదవ్

పోషకాహారంపై అవగాహన

కొండపి, సెప్టెంబరు 5 : పోషకాహార మాసోత్సవాల్లో భాగంగా వెన్నూరులోని అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు, బాలింతలకు, తల్లులకు పోషకాహారంపై గురువారం అవగాహన కలిగించారు. ఐసీడీఎస్ కొండపి ప్రాజెక్ట్ సీడీపీవో మాధవీలత మాట్లాడుతూ పోషకాహారం వల్ల కలిగే ప్రయోజనాలను అందరూ అందిపుచ్చుకోవాలన్నారు. పోషకాహారం అందించే కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు ప్రదర్శించి, వాటి వల్ల వచ్చే పోషకాలను వివరించారు. అంగన్‌వాడీ కేంద్రంలో ఇచ్చే పాలు, గుడ్లను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ విక్టోరియారాణి, ఏఎన్ఎం శ్రీవేణి అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్మికుని కుటుంబానికి ఆర్థికసాయం

ఒంగోలు(కార్పొరేషన్), సెప్టెంబరు 5: ఒంగోలు నగరపాలక సంస్థలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుని కుటుంబానికి ఇన్‌స్పెక్టర్ షేక్ బాబ్జి, డివిజన్ కార్మికులు ఆర్థిక సహాయం అందించి ఆదుకున్నారు. ఆప్కాస్ కింద పనిచేస్తున్న బత్తిన ఝాన్సీ స్థానిక 2వ డివిజన్‌లో వర్కర్‌గా పనిచేస్తున్నారు. ఇటీవల కాలంలో ఆమె ఆరోగ్యం బాగా లేక మరణించారు. దీంతో గురువారం కుమారుడు ఎబినేజర్‌కు రూ.40వేలును శానిటరీ ఇన్‌స్పెక్టర్ షేక్ బాబ్జి, ఇతర సిబ్బంది అందజేశారు.


నగదును అందజేస్తున్న బాబ్జి, సిబ్బంది

చిల్లరదుకాణంలో పేలిన తూనికల కాటా

చీమకుర్తి, సెప్టెంబరు 5 : చీమకుర్తి పట్టణం శిద్దా వారి వీధిలో ఉన్న చిల్లర దుకాణంలో తూనికల కాటా పేలింది. పట్టణానికి చెందిన అప్పల రామ్మోహన్, సుజాత దంపతులు చిల్లరదుకాణం నడుపుతున్నారు. ఈక్రమలో బుధవారం రాత్రి దుకాణం మూసేసమయంలో ఎలక్ట్రానిక్ కాటా స్విచాఫ్ చేయటం మర్చిపోయారు. ఈక్రమంలో కాటా పేలిపోయి దుకాణంలోని సరకులు కాలిపోయాయి.

వరద బాధితుల సహాయార్థం తరలిన ముస్లింలు

ఒంగోలు(కార్పొరేషన్), సెప్టెంబరు 5 : వరద బాధితుల సహాయార్థం ఒంగోలు నగరంలోని 42మసీదులకు చెందిన ముస్లింలు మూడు ప్రత్యేక బస్సుల్లో గురువారం విజయవాడ బయలుదేరారు. మర్కజ్ మసీదు తరుపున 10వేల మంది బాధితులకు సరిపడా ఆహారం, మజ్జిగ, వాటర్‌బాటిళ్లను పంపిణీ చేసేందుకు బయలుదేరగా స్టేట్ మాజీ మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ కపిల్‌బాషా జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో మతపెద్దలు షేక్ జిలానీ, సయ్యద్ ముక్తియార్, సయ్యద్‌హమీద్, పఠాన్ నజీర్‌ఖాన్, షేక్ ఇమ్రాన్, సయ్యద్ జమీల్, షేక్ కలామ్, పఠాన్ హుస్సేన్‌ఖాన్, షేక్ షైలా, ఇంతియాజ్ పాల్గొన్నారు.

వరద బాధితులకు పాల ప్యాకెట్లు, మంచి నీళ్లు






బాధితులకు పాలప్యాకెట్‌లు పంపిణీ చేస్తున్న అద్దంకి నియోజకవర్గ టీడీపీ నేతలు, పాలప్యాకెట్లు అందజేస్తున్న బల్లికురవ తెలుగుయువత, ఆహార వాహనాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

దాతలూ సాయమందించండి

- మంత్రి గొట్టిపాటి పిలుపు
- నాలుగు రోజుల్లో రూ.కోటి విలువైన ఆహారం, పాలప్యాకెట్లు, నీళ్ల బాటిళ్ల అందజేత

అద్దంకి, సెప్టెంబరు 5 : వరద బాధితులను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ గురువారం ప్రకటనలో పిలుపునిచ్చారు. నాలుగు రోజులుగా కోటి రూపాయలు తన సొంత నిధులతో వరద బాధితులకు ఆహార ప్యాకెట్‌లు, వాటర్‌బాటిల్స్, 90వేల పాలప్యాకెట్‌లను అద్దంకి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు విజయవాడలోనే ఉండి పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రధానంగా విజయవాడలోని సింగ్‌నగర్, రాజేశ్వరినగర్‌తో పాటు బాపట్ల జిల్లాలోని పునరావాస కేంద్రాలలోని బాధితులకు కూడా అందజేశారు. గురువారం విజయవాడలోని గొల్లపూడి, సింగ్‌నగర్, వైఎస్సార్ కాలనీలలోని బాధితులకు స్థానిక టీడీపీ నేతలు పాలప్యాకెట్‌లు, వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. టీడీపీ నేతలు కరి పరమేష్, సందిరెడ్డి శ్రీనివాసరావు, చాగంటి రాజేంద్ర ప్రసాద్, తేలప్రోలు రమేష్, మహేష్, వీరయ్య, వెంకటసుబ్బారావు ఆధ్వర్యంలో పంపిణీ సాగుతోంది.

బాధితులకు హలాల్ బిర్యానీ ప్యాకెట్లు

అద్దంకి : విజయవాడలో వరద బాధితుల కోసం అద్దంకి పట్టణంలోని హలాల్ దమ్ బిర్యానీ పాయింట్ అధినేత షేక్ బాజీ ఆధ్వర్యంలో గురువారం సుమారు 1.60 లక్షల రూపాయలతో వెయ్యి చికెన్ బిర్యానీ ప్యాకెట్ లు, వెయ్యివాటర్ బాటిల్స్ పంపించారు. అద్దంకిలో ప్యాకింగ్ చేయించి ప్రత్యేక వాహనంలో విజయవాడకు తీసుకు వెళ్లి పంపిణీ చేశారు.

వెజిటబుల్ బిర్యానీ పంపిణీ

విజయవాడలోని వరద బాధితులకు అద్దంకి మండలంలోని వెంకటాపురంకు చెందిన రెకోమాక్స్ ఇంజనీరింగ్ ప్రైవేటు లిమిటెడ్ డైరెక్టర్‌లు దాట్ల రత్నాకర్, సురేష్ సోదరుల ఆధ్వర్యంలో 1500 మందికి గురువారం వెజిటబుల్ బిర్యానీ ప్యాకెట్లను విజయవాడ తీసుకు వెళ్లి పంపిణీ చేశారు. శుక్రవారం కూడా పంపనున్నట్లు తెలిపారు. దాట్ల రత్నాకర్, సురేష్, వీఆర్‌వో విజయకుమార్, చంద్రారెడ్డి, మున్నగంటి నరసింహాచారి, గొల్లపాటి వెంకటాచారి పాల్గొన్నారు.

మంత్రి గొట్టిపాటి సూచనతో నేరుగా వెళ్లి అందజేసిన బల్లికురవ తెలుగు యువత

బల్లికురవ : మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాల మేరకు అద్దంకి నియోజకవర్గం నుంచి విజయవాడ వరద బాధితులకు గురువారం పాలప్యాకెట్లు, మంచి నీటి బాటిళ్లను తీసుకెళ్లారు. బల్లికురవ మండలం నుం చి వెళ్లిన తెలుగుయువత సభ్యులు వరద ప్రాంతంలో నీటిలో తీవ్ర ఇబ్బంది పడుతున్న ప్రజల వద్దకు జీపుతో వెళ్లి వారికి మంత్రి రవికుమార్ పంపిన పాలప్యాకెట్లను అందజేశారు. కార్యక్రమంలో దేవినేని నరేంద్ర, అమరనేని వినోద్, అమరనేని కాశీవిశ్వనాథం, వడ్లమూడి వెంకయ్య ఉన్నారు.

ఎమ్మెల్యే ఏలూరి ఆధ్వర్యంలో 15వేల లీటర్ల పాలు

పర్చూరు : విజయవాడ నగరంలో గురువారం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు 15వేల లీటర్ల పాల ప్యాకెట్లను వరద ముంపు బాధితులకు అందజేశారు. భారీ వర్షాల కారణంగా ముంపునకు గురైన విజయవాడ ప్రాంతంలో మూడవరోజు గురువారం కూడా ఏలూరి ఆధ్వర్యంలో నిత్యావసరాల పంపిణీ కార్యక్రమం కొనసాగింది. మరోపక్క ఏలూరి పిలుపు మేరకు నియోజకవర్గానికి చెందిన ఎన్నారైలు, దాతలు ఆహారం, వస్త్రాలు, మంచినీటి బాటిళ్లను పెద్ద ఎత్తున బాధితులకు తరలించారు.

సహాయం చేసేందుకు ముందుకొస్తున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు

- ఎమ్మెల్యే కొండయ్య

చీరాల, సెప్టెంబరు 5 : విజయవాడ వరద బాధితుల సహాయార్థం స్పందిస్తున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలని, అందరూ ముందుకు రావాలని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు. చీరాల పట్టణ పాస్టర్స్ ఆధ్వర్యంలో బాధితులకు దుప్పట్లు, ఆహార పొట్లాలు, వాటర్ బాటిళ్ల తదితరాలను సమకూర్చారు. అందుకు సంబంధించిన వాహనాలను గడియార స్తంభం సెంటర్ వద్ద ఎమ్మెల్యే కొండయ్య జెండా ఊపి విజయవాడకు పంపించారు. వదర ప్రభావిత ప్రాంతాల్లోని బాధితులు తిరిగి యథాస్థితికి వచ్చేందుకు ఎవరి వంతు తోడ్పాటు వారి అందించడం కర్తవ్యంగా భావించాలన్నారు. పాస్టర్స్ సాయం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పట్టణ పాస్టర్లు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చీరాల మండల వెలుగు కార్యాలయం పరిధిలో గ్రామ సంఘాల సభ్యులు, ప్రతినిధులు సేకరించిన బియ్యం, కందిపప్పు, వాటర్ బాటిల్స్, బిస్కెట్ ప్యాకెట్లను తీసుకెళ్లే వాహనాలను ఎమ్మెల్యే కొండయ్య జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, వెలుగు సంఘాల సభ్యులు పాల్గొన్నారు. ఈపురుపాలెంలో వరదబాధితులు సహాయార్థం సమాఖ్య సభ్యులు సమకూర్చిన ఆహార పదార్థాల వాహనాలను ప్రారంభించారు.

- జాండ్రపేటలో టీడీపీ నేత సిద్ది బుచ్చేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామ సమాఖ్య సభ్యులు, యువత ఆధ్వర్యంలో వరద బాధితుల సహాయార్థం ఆహారపదార్థాలను పంపారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, సమాఖ్యల సభ్యులు, బాధ్యులు పాల్గొన్నారు.

యువకుడి అనుమానాస్పద మృతి


మృతుడు రేణుమాల శశిధర్ (ఫైల్)

సింగరాయకొండ, సెప్టెంబరు 5 : ఉన్నత విద్యకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను తెచ్చుకోవడానికి పొరుగు రాష్ట్రానికి వెళ్లి ఒక యువకుడు అనుమానాస్పదంగా మృతిచెందాడు. మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఊళ్ల పాలెం పంచాయతీ పరిధిలోని చలివేంద్రం దిబ్బ ఎస్సీ కాలనీకి చెందిన రేణుమాల శశిధర్ (23) మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భోపాల్ ఎన్ఐటీ కళాశాలలో ఎంటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. ఇటీవల ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగానికి ఎంపికయ్యారు. గత నెల 25న స్వగ్రామం నుంచి సర్టిఫికెట్ల కోసం భోపాల్ వెళ్లారు. గత మంగళవారం శశిధర్ కళాశాలలో బలన్మారణానికి పాల్పడినట్లు సిబ్బంది ఫోన్‌లో మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. దీంతో శశిధర్ కుటుంబ సభ్యులు భోపాల్ వెళ్లారు. శశిధర్ మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి మెడపై, శరీరంపై గాయాలు ఉండటంతో స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి శవపరీక్ష పూర్తిచేసి మృతదేహాన్ని అందజేశారు. గురువారం మృతదేహాన్ని తీసుకొని అంబులెన్స్‌లో మృతుడి బంధువులు స్వగ్రామం ఉళ్లపాలెం వచ్చారు. శశిధర్ మృతిపట్ల పలు అనుమానాలు ఉన్నాయని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. మృతుడి తండ్రి కొన్నేళ్ల క్రితం మృతి చెందగా తల్లి ఏసమ్మ రొయ్యల పరిశ్రమలో కూలి పనులు చేసుకుంటూ శశిధర్‌ను ఉన్నత చదువులు చదివించింది. ప్రయోజకుడిగా మారి తమ కష్టాలు తీరుస్తాడని సంబరపడే సమయంలో తన కుమారుడు అనుమానాస్పద రీతిలో మృతిచెందడం పట్ల ఆ తల్లి కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. తన కుమారుడు మృతిపై నిజాలను నిగ్గు తేల్చాలని డిమాండ్ చేస్తున్నారు.


సీఎం చంద్రబాబుకు చెక్కును అందజేస్తున్న ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధులు

వరద బాధితుల కోసం ఏపీయూడబ్ల్యూజే రూ.50వేల విరాళం

ఒంగోలు(కలెక్టరేట్), సెప్టెంబరు 5: ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్(ఏపీయూడబ్ల్యూజే) తరుపున రూ.50వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ.సుబ్బారావు నేతృత్వంలో గురువారం సాయంత్రం విజయవాడలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును కలిసి ఈమేరకు చెక్కును అందించారు. వరద బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషిని అభినందిస్తూ వరద ప్రాంతంలో ఇబ్బందులు పడుతున్న జర్నలిస్టుల కుటుంబాలకు తక్షణ సహాయం అందించాలని సీఎంను కోరారు. సమాచారశాఖ ద్వారా ప్రత్యేకంగా బాధిత జర్నలిస్టు కుటుంబాలకు తక్షణ సహాయం అందించాలని చేసిన విజ్ఞప్తిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చందు జనార్దన్, ఉపాధ్యక్షుడు జయరాజ్, ఏచూరి శివ, చావా రవి, నాగరాజు, మల్లి, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మహిళ ఆత్మహత్య

ఇంకొల్లు, సెప్టెంబరు 5 : ఇంకొల్లు శివబ్రహ్మ కాలనీకి చెందిన గోనుగుంట వేదవతి(40) సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. ఆమె అంగన్‌వాడీ ఆయాగా, సాయంత్రం నుంచి పాల కేంద్రంలో గుమస్తాగా పనిచేస్తున్నారు. బుధవారం అర్ధరాత్రి ఆమె స్వగృహంలో ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఆమె కుమారుడు గోనుగుంట శ్రీనివాసులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు. సీఐ వైవీ రమణయ్య, ఎస్ఐ పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టంకు చీరాల వైద్యశాలకు పంపించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

ముండ్లమూరు, సెప్టెంబరు 5: రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. ఈఘటన గురువారం మండలంలోని రమణారెడ్డిపా లెం, వేముల గ్రామాల మధ్య చోటుచేసుకొంది. ఎదురెదురుగా ద్విచ క్ర వాహనాలు ఢీకొనడంతో ఈప్రమాదం జరిగింది. కురిచేడు మం డలం దేకనకొండ గ్రామానికి చెందిన ఎర్రగుంట్ల అంకారావు తన అత్తగారి ఊరైన మండలంలోని ఈదర గ్రామానికి వెళ్ళి భార్య, పిల్లలను స్వగ్రామానికి తీసుకెళుతున్నారు. ఈక్రమంలో రమణారెడ్డి పాలెం గ్రామానికి చెందిన రాగిపూడి దిబ్బయ్య వేముల నుంచి స్వగ్రామానికి వెళుతుండగా ఎదురెదురుగా ద్విచక్ర వాహనాలు ఢీకొనటంతో వారిద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆ దారిన వెళ్తున్న వారు చూసి 108కు ఫోన్ చేయగా, వారువచ్చి క్షతగాత్రులను దర్శి ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు.


సూపరింటెండెంట్‌కు నేత్రదాన హామీపత్రాలను అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ గఫార్

నేత్రదానంపై అవగాహన కల్పించాలి

కనిగిరి, సెప్టెంబరు 5: నేత్రదానంపై అవగా హన కల్పించాలని ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ అబ్దుల్‌కలాం అన్నారు. జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా గురువారం స్థా నిక ప్రభుత్వాసుపత్రిలో నేత్రదానం కరపత్రాలు ఆవిష్కరించారు. ఈసందర్భగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఎంతోమంది కంటి చూ పును కోల్పోయి అంధకారంలో ఉన్నారన్నారు. వారికి చూపు ఇచ్చేందుకు ప్రతిఒక్కరూ నేత్రదా నం చేసి వారి పాలిట దైవంగా నిలవాలని కో రారు. నేత్రదానంతో ఎంతో మందికి మేలు చేసిన వారవుతారని చెప్పారు. నేత్రదానం చేసి ఇరుజీవితాల్లో వెలుగులు నింపాలని చెప్పారు. కొంత మంది పుట్టుకతో, మరి కొంతమంది ప్రమాదాల్లో కంటి చూపును కోల్పోతున్నారన్నారు.

ఈసందర్భంగా మున్సిపల్ చై ర్మన్ గఫార్ నేత్రదానం హామీ పత్రాలపై సంతకాలు చేసి నే త్రదానానికి అంగీకారం తెలపటం ఎంతో గొప్ప విషయమ న్నారు. వారిని ఆదర్శంగా తీసుకోవాలని సూపరింటెండెంట్ కోరా రు. కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి వైద్యులు యోషితా రెడ్డి, చంద్రష్, కంటి వైద్య నిపుణులు సృజనకుమారి తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు విరాళాలు

- ఏలూరి పిలుపుతో ముందుకొస్తున్న దాతలు

పర్చూరు, సెప్టెంబరు 5 :విజయవాడలో వరద సహాయక చర్యలు శరవేగంగా చేపడుతున్నామని, బాధితులకు అక్కడ ఎలాంటి కష్టం రాకుండా ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. గురువారం విజయవాడలో ఏలూరిని కలసిన స్థానిక నేతలతో ఆయన మాట్లాడారు. వరద బాధితుల సహాయార్థం దాతలు స్పందిస్తున్న తీరు మరువలేనిదన్నారు. బాధితులను ఆదుకునేందుకు పెద్ద ఎత్తున దాతలు ముందుకు రావాలని ఏలూరి విజ్ఞప్తి చేశారు. ప్రజలను కష్టం నుంచి గట్టెక్కించేందుకు చంద్రబాబు సారథ్యంలో అందరూ రేయింబవళ్లు పనిచేస్తున్నామన్నారు. ఎవరై అధైర్య పడవద్దని, ప్రతి కుటుంబానికీ ప్రభుత్వం అండగా ఉంటుందని ఏలూరి బాధితులకు చెప్తున్నారు.


వరద బాధితుల కోసం ఎమ్మెల్యే ఏలూరికి విరాళాలు అందజేసిన యద్దనపూడి మండల నేతలు


కలెక్టర్ వెంకటమురళికి రూ.10లక్షల చెక్కును అందజేస్తున్న హెచ్ఆర్ మేనేజర్ సలామ్

విరాళాలు ఇలా

విజయవాడ వరద బాధితుల సహాయార్థం పర్చూరు నియోజకవర్గానికి చెందిన ఆయా గ్రామాల నేతలు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు విరాళాలను అందజేశారు. యద్దనపూడి మండలానికి చెందిన నాయకులు రూ.2,05,000 లక్షలు ఏలూరికి అందజేసి దాతృత్వం చాటుకున్నారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి ఉన్నారు.

సింథైట్ రూ.10లక్షల సాయం

మేదరమెట్ల, సెప్టెంబరు 5 : ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన వరద బాధితుల సహాయార్థం మేదరమెట్లకు చెందిన సింథైట్ ఫ్యాక్టరీ యాజమాన్యం రూ.10లక్షల చెక్కును కలెక్టర్ వెంకటమురళికి అందజేశారు. గురువారం సింథైట్ ఫ్యాక్టరీ హెచ్ఆర్ జనరల్ మేనేజర్ సలామ్ చెక్కును అందజేశారు.

నిరుపయోగంగా ముండ్లమూరు బస్ స్టేషన్

- చిల్లచెట్లతో మూసుకుపోయిన వైనం
- పట్టించుకోని అధికారులు

ముండ్లమూరు, సెప్టెంబరు 5: ముండ్లమూరులోని ఆర్టీసీ బస్ స్టేషన్ నిరుప యోగంగా మారింది. ప్రాంగణమంతా చిల్లచెట్లతో నిండిపోయింది. పట్టించుకోవాల్సిన ఆర్టీసీ అధికారులు కన్నెత్తి కూడా చూడటం లేదు. లక్షలాది రూపాయలతో నిర్మించిన బస్ స్టేషన్ కొన్ని సంవత్సరాలుగా వృథాగా ఉంది. 1989 లో మండల వ్యవస్థ ఏర్పడిన మరుసటి సంవత్సరమే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండల కేంద్రంలో బస్ స్టేషన్‌ను నిర్మించాలని నిర్ణయించింది. ఆ లక్ష్యంతోనే బస్ స్టేషన్ నిర్మించారు. దశాబ్దకాలంపాటు బస్ స్టేషన్‌కు బస్సులు వస్తూ పోతుండేవి. క్రమేపీ బస్ స్టేషన్‌కు బస్సులు రాకపోవటం నిరుపయోగంగా మారింది. ఒకప్పుడు మండల కేంద్రానికి సుదూరంగా నిర్మించారనే సాకుతూ అద్దంకి - దర్శి నుంచి వ చ్చే బస్సులు బస్టాండ్‌లోకి రాకుండానే ముండ్లమూరు గ్రామంలోని బస్టాండ్‌లో బస్సులు తిప్పుకొని వెళ్ళేవారు. ప్రస్తుతం ప్రభుత్వ కార్యాలయాల సమీపంలోనే బస్ స్టేషన్ ఉంది. అయినా అధికారులు పట్టించుకోవడంలేదు. మండల కేంద్రానికి దాదాపు 40 గ్రామాల ప్రజలు నిత్యం పనులపై వస్తుంటారు. అలాంటిది బస్టాండ్ నిరుపయోగంగా ఉండటంతో అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారింది.


చిల్ల చెట్లతో మూసుకుపోయిన బస్ స్టేషన్

ఇప్పటికైనా సంబంధిత అధికారు లు స్పందించి నిరుపయోగంగా ఉన్న బస్సు స్టేషన్‌ను వాడుకలోకి తీసుకువచ్చి అద్దంకి, దర్శి, పొందిలి, ఈదర, మారెళ్ళ వైపు నుంచి వచ్చే బస్సులు స్టేషన్‌లోకి వచ్చే విధంగా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి

- రోడ్డు ప్రమాదంలో గాయపడి కోమాలోకి
- మానవతాదృక్పథంతో అవయవాలు ప్రభుత్వానికి అందజేత
- కొమ్మినేనివారిపాలెంలో అలుముకొన్న విషాదఛాయలు


చంద్రశేఖర్ (ఫైల్)

బల్లికురవ, సెప్టెంబరు 5 : మండలంలోని కొమ్మినేనివారిపాలెం గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ యువ ఉద్యోగి వెల్లలచెరువు చంద్రశేఖర్ (36) తమిళనాడులో రోడ్డు ప్రమాదానికి గురై వారం రోజులుగా మృత్యువుతో పోరాడి బుధవారం మధ్యాహ్నం మృతి చెందారు. గత నెల 28వ తేదీన తన ఇంటి నుంచి దేవాలయానికి బైకుపై వెళుతుండగా ఎదురుగా వస్తున్న బైకు ఢీకొని చంద్రశేఖర్ తలకు బలమైన గాయం అయింది. వెంటనే వారి బంధువులు తమిళనాడులోని సూపర్ స్పెషాలిటీ వైద్యశాలకు తరలించి చికిత్సను అందించారు. తలకు సర్జరీ చేసినప్పటికీ అతడు కోమాలోకి వెళ్లారు. దీంతో ఉద్యోగి కుటుంబ సభ్యులు మానవతాదృక్పథంతో చంద్రశేఖర్ శరీర అవయవాలను తమిళనాడు ప్రభుత్వానికి డోనేట్ చేశారు. గుండె, కళ్లు, కిడ్నీ ఇతర అవయవాలను అందజేశారు. మృతదేహాన్ని స్వగ్రామం కొమ్మినేనివారిపాలెం గ్రామానికి గురువారం తీసుకు వచ్చి అంత్యక్రియలు నిర్వహించారు. చంద్రశేఖర్ ఆరేళ్ల నుంచి ఉద్యోగం చేస్తున్నారు. అతనికి భార్య, ఇద్దరు కుమార్తెలున్నారు.చంద్రశేఖర్ మృతితో గ్రామంలో విషాదచాయలు అలముకున్నాయి.

ఆక్రమిత స్థలం ప్రభుత్వ భూమిగా నిర్ధారణ

తాళ్లూరు, సెప్టెంబరు 5: తాళ్లూరు గ్రామశివారున కొర్రపాటివారిపాలెం వెళ్లే మార్గంలో పాములకాలనీ సమీపాన గల సర్వే 474లోని ఆక్రమిత భూమిని ప్రభుత్వభూమిగా గుర్తించారు. ఇందుకుసంబంధించి గురువారం బోర్డు ఏర్పాటుచేశారు. ఈ భూమిని ఎస్సీ కాలనీకి చెందిన వ్యక్తి ఆక్రమిం చాడని పాములకాలనీ వాసులు తహసీల్దార్‌కు ఇటీవల ఫిర్యాదుచేశారు. తహసీల్దార్ పి.సింగారావు, రెవెన్యూ అధికారులు ఆభూమిని పరిశీలించారు. ఇది ప్రభుత్వ భూమిగా, ఎవరికి పట్టాలు ఇవ్వలేదని నిర్ధారించారు. అయితే, ఇది వివాదాస్పదంగా ఉండటంతో ఆస్థలంలోకి ఎవరూ ప్రవేశించరాదని బోర్డు ఏర్పాటుచేశారు. ఆ భూమిలో సాగు, నిర్మాణాలు చేపట్టరాదని హెచ్చరిస్తూ బోర్డు ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో వీఆర్వో నాగలక్ష్మి, ఏఎస్సై మోహన్‌రావు, విలేజ్ సర్వేయర్లు పాల్గొన్నారు.

హెచ్చరిక బోర్డును పీకేశారు!

- దేవదాయశాఖ భూమిలో వైసీపీ నేతల దౌర్జన్యం
- పోలీసుల సహకారంతో తిరిగి ఏర్పాటు

మార్కాపురం రూరల్ సెప్టెంబర్ 5. మండల పరిధిలోని నరసింహాపురం గ్రామ ఇలాకాలోని శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానానికి సంబంధించిన భూములు ఆక్రమణలకు గురికాకుండా దేవదాయశాఖ అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులను వైసీపీ నాయకులు పీకి పడేసి దౌర్జన్యం చేశారు. దేవదాయశాఖకు సంబంధించిన భూములు ఆక్రమణకు గురికావడంతో ఆ శాఖ మార్కాపురం డివిజన్ ఇన్‌స్పెక్టర్ నాగమల్లేశ్వరరావు, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయ ఈవో గొలమారి శ్రీనివాసరెడ్డి, సిబ్బంది కలిసి దేవదాయ శాఖకు సంబంధించిన సర్వే నంబరు 1145-3, 1145-1డి, 1148, 1110-1, 1144-1, 1144-3, 1144-5, 1144-6, 1144-7 భూములలో మొత్తం 25.19 ఎకరాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. అన్యాక్రాంతం అయిన భూములో అధికారులు బుధవారం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు.

అయితే మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, వైసీపీ నాయకులు బొగ్గవరపు శేషయ్య నాయకులు అక్కడికి చేరుకుని అధికారులతో తమకు 99 సంవత్సరాల లీజు ఉందని వాగ్వాదానికి దిగారు. దేవదాయశాఖ అధికారులు జరిగిన విషయాన్ని రూరల్ పోలీసులకు తెలిపారు. ఘటనా స్థలం వద్దకు రూరల్ ఎస్సై అంకమ్మరావు తన సిబ్బందితో చేరుకుని అధికారులతో వాగ్వాదానికి దిగారు. వైసీపీ నాయకులను వారించి అన్యాక్రాంతం అయిన భూములలో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయించారు.

ఎట్టకేలకు స్వగ్రామానికి మత్స్యకారులు

చినగంజాం, సెప్టెంబరు 5 : పొట్టకూటి కోసం చేపల వేటకు వెళ్లి సముద్రంలో చిక్కుకున్న మత్స్యకారులు ఎట్టకేలకు గురువారం స్వగ్రామానికి చేరారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చొరవతో క్షేమంగా మత్స్యకారులు తమ ఇళ్లకు చేరుకున్నారు. మోటుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని రుద్రమాంబపురం గ్రామానికి చెందిన బసంగారి జయరామ్, కొండూరి రాముడు కాకినాడ నుండి గురువారం స్వగ్రామానికి వచ్చారు. గత నెల 23వ తేదీన చెన్నై నుంచి చేపల వేట చేసుకుంటూ విశాఖపట్నం సముద్రతీరానికి 52 నాటికల్ మైళ్ల దూరంలో బరన్‌బోటు ఇంజన్ దెబ్బతినడంతో వారు సముద్రంలో చిక్కుకున్నారు. బోటు ఇంజన్ మరమ్మత్తులు చేసుకొని కాకినాడ తీరానికి చేరుకోవడానికి రెండు రోజుల సమయం పట్టిందని జయరామ్ తెలిపారు. రుద్రమాంబపురానికి నేను, రాముడు మాత్రమే వచ్చామని, మాతో పాటు ఉన్న కాటంగారి బాబూరావు, ఆవల మునియ్య చెన్నై వెళ్లినట్లు తెలిపారు. వీరిద్దరితో పాటు ఉన్న మరో ఆరుగురు మత్స్యకారులు కలిసి బోటుని యాజమానికి అప్పగించేందుకు వెళ్లారని చెప్పారు. సముద్రంలో చిక్కుకున్న మమ్మలను క్షేమంగా తీరానికి చేర్చేందుకు చర్యలు చేపట్టిన హోం, రెవెన్యూ మంత్రులు వంగలపూడి అనిత, అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, అధికారులకు మత్స్యకారులు జయరామ్, రాముడులు కృతజ్ఞతలు తెలిపారు.

హెచ్చరిక బోర్డులను పీకేశారు!

- దేవదాయశాఖ భూమిలో వైసీపీ నేతల దౌర్జన్యం
- పోలీసుల సహకారంతో తిరిగి బోర్డుల ఏర్పాటు


ఇరువర్గాలకు సర్దిచెబుతున్న ఎస్సై

మార్కాపురం రూరల్ సెప్టెంబర్ 5. మండల పరిధిలోని నరసింహాపురం గ్రామ ఇలాకాలోని శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానానికి సంబంధించిన భూములు ఆక్రమణలకు గురికాకుండా దేవదాయశాఖ అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులను వైసీపీ నాయకులు పీకి పడేసి దౌర్జన్యం చేశారు. దేవదాయశాఖకు సంబంధించిన భూములు ఆక్రమణకు గురికావడంతో ఆ శాఖ మార్కాపురం డివిజన్ ఇన్‌స్పెక్టర్ నాగమల్లేశ్వరరావు, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయ ఈవో గొలమారి శ్రీనివాసరెడ్డి, సిబ్బంది కలిసి దేవదాయ శాఖకు సంబంధించిన సర్వే నంబరు 1145-3, 1145-1డి, 1148, 1110-1, 1144-1, 1144-3, 1144-5, 1144-6, 1144-7 భూములలో మొత్తం 25.19 ఎకరాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. అన్యాక్రాంతం అయిన భూములో అధికారులు బుధవారం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. అయితే మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, వైసీపీ నాయకులు బొగ్గవరపు శేషయ్య నాయకులు అక్కడికి చేరుకుని అధికారులతో తమకు 99 సంవత్సరాల లీజు ఉందని వాగ్వాదానికి దిగారు. దేవదాయశాఖ అధికారులు జరిగిన విషయాన్ని రూరల్ పోలీసులకు తెలిపారు. ఘటనా స్థలం వద్దకు రూరల్ ఎస్సై అంకమ్మరావు తన సిబ్బందితో చేరుకుని అధికారులతో వాగ్వాదానికి దిగారు. వైసీపీ నాయకులను వారించి అన్యాక్రాంతం అయిన భూములలో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయించారు.

అర్ధవీడు ఎస్సైగా సుదర్శన్ యాదవ్


బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్సై

కంభం, సెప్టెంబరు 5 : అర్ధవీడు మండల నూతన ఎస్సైగా సుదర్శన్ యాదవ్ గురువారం బాధ్యతలు చేపట్టారు. బదిలీల్లో భాగంగా అర్ధవీడు ఎస్సైగా పనిచేస్తున్న అనితను గుంటూరుకు బదిలీ చేయగా ఒంగోలులో వీఆర్‌లో ఉన్న సుదర్శన్ యాదవ్‌ను అర్ధవీడుకు బదిలీ చేయగా బాధ్యతలు స్వీకరించారు.

డాక్టర్ జయానంద ప్రకాశ్ మృతి


డాక్టర్ ప్రకాశ్ (ఫైల్)

మార్కాపురం వన్‌టౌన్, సెప్టెంబరు 5: మార్కాపురం పట్టంలోని శాంతిక్లినిక్ అధినేత, ప్రముఖ వైద్యులు జయానంద ప్రకాశ్(75) గురువారం మృతి చెందారు. ఈయన గత కొన్ని దశాబ్దాలుగా పట్టణంలో వైద్యసేవలు అందిస్తున్నారు. పేదల వైద్యుడిగా గుర్తింపు పొందారు. ఈయన మృతి పట్ల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మాధవరావు, డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ సీహెచ్ కనకదుర్గలు సంతాపం వ్యక్తం చేశారు.

గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించాలి


సమావేశమైన గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు

మార్కాపురం వన్‌టౌన్, సెప్టెంబరు 5: రానున్న గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా మతసామరస్యంతో నిర్వహించుకోవాలని విఘ్నేశ్వర సేవా సమితి కార్యదర్శి దేవిశెట్టి చంద్రశేఖర్ అన్నారు. స్థానిక షిరిడి సాయి మందిరంలో సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 22 ఏళ్లుగా ఉచితంగా వినాయక విగ్రహాలు పంపిణీ చేస్తున్నామన్నారు. విశ్వహిందూ పరిషత్ జిల్లా నాయకులు ఇమ్మడిశెట్టి వీరారావు మాట్లాడుతూ.. గణేష్ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించాలన్నారు. మద్యపాన నిషేధం పాటించాలన్నారు. పోలీస్ వారికి సహకరించాలన్నారు. కార్యక్రమంలో దేవిశెట్టి రామ్మోహన్, పీవీ కృష్ణారావు, మోహన్, శంకర్, మహేష్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

'పీఎం జన్‌మన్'ను సద్వినియోగం చేసుకోండి

మార్కాపురం రూరల్, సెప్టెంబరు 5: ప్రధానమంత్రి జన్‌మన్ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం అందించే పథకాలను గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని డీఎల్‌డీవో సాయికుమార్ కోరారు. మండలంలోని జమ్మనపల్లి గిరిజన కాలనీలో గురువారం నిర్వహించిన పీఎం జన్‌మన్ అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పీఎం జన్‌మన్ యోజన, పీఎం ఆవాస్ యోజన తదతర పథకాల వివరాలను తెలియజేశారు. ఎల్‌పీజీ గ్యాస్ కనెక్షన్లు ఉచితంగా పొందే అవకాశం ఉందని వివరించారు. ఎంపీడీవో చందన మాట్లాడుతూ.. చెంచుగిరిజన ప్రజల కోసం ప్రత్యేకంగా ఆధార్ క్యాంపు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాలనీలోని లబ్ధిదారులకు రేషన్ కార్డులు, పౌష్టికాహార కిట్లను అందజేశారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఈవోపీఆర్‌డీ రామ్మోహన్‌రెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్‌ఐగా బాబురావు బాధ్యతలు


ఎస్‌ఐ బత్తుల బాబురావు

పుల్లలచెరువు, సెప్టెంబరు 5 : పుల్లలచెరువు మండల ఎస్‌ఐగా బత్తుల బాబురావు బాధ్యతలు గురువారం స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సమస్యలపై నేరుగా పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలన్నారు. అసాంఘిక కార్యకాలపాలపై ఉక్కుపాదం మోపుతామన్నారు. ప్రజలు స్వేచ్ఛగా తమ పనులు చేసుకోవాలన్నారు. ఎలాంటి గొడవల జోలికి వెళ్లకూడదన్నారు. స్టేషన్ సిబ్బంది ఆయనను కలిసి అభినందనలు తెలిపారు.

పింఛన్ పంచే విషయంలో ఘర్షణ

- సచివాలయ ఉద్యోగి, లబ్ధిదారు ఒకరిపై ఒకరు ఫిర్యాదు

మార్కాపురం రూరల్, సెప్టెంబరు 5: మండలంలోని గజ్జలకొండ 1వ సచివాలయంలో సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ కుందూరు శ్రీనివాసరెడ్డి, పింఛన్ కోసం ఇచ్చిన ఓ మహిళ పరస్పరం ఘర్షణపడి ఒకరిపై ఒకరు గురువారం పోలీసులకు ఫిర్యాదు చేసుకున్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గజ్జలకొండ ఒకటో సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్‌గా కుందూరు శ్రీనివాసరెడ్డి విధులు నిర్వహిస్తున్నాడు. పింఛన్ పంచే విషయంలో ఓ మహిళకు మద్దతుగా గ్రామస్థుడు అశోక్‌రెడ్డి వచ్చి తనపై దాడి చేశాడని మహిళతోపాటు అశోక్‌రెడ్డిపై శ్రీనివాసరెడ్డి ఫిర్యాదు చేశాడు. ఇక సచివాలయ ఉద్యోగి శ్రీనివాసరెడ్డి నిర్లక్ష్యపు సమాధానం చెప్పడంతో దుర్భాషలాడి తమపై దాడి చేశాడని, పింఛన్ కూడా ఇవ్వకుండా ఇబ్బంది పెట్టినట్లు సదరు మహిళ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇరువర్గాల నుంచి పోలీసులు ఫిర్యాదులు స్వీకరించారు.

రాయవరంలో పౌష్టికాహార వారోత్సవాలు


సమావేశంలో మాట్లాడుతున్న సూపర్‌వైజర్ మహిళ

మార్కాపురం రూరల్, సెప్టెంబరు 5: మండలంలోని రాయవరంలో అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహార వారోత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సెక్టార్ సూపర్‌వైజర్ లలిత సలోమి మాట్లాడుతూ.. తక్కువ ఖర్చుతో ఎక్కువ పౌష్టికాహారం పొందే విధానాలను తల్లులకు, బాలింతలకు వివరించారు. రొట్టెలు, మునగాకు, సజ్జలు, ఆకుకూరలతో పలు వంటకాలు చేసి మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త రమాదేవి, హెల్పర్ అల్లూరమ్మ, గర్భిణీ స్త్రీలు, తల్లులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం

మార్కాపురం వన్‌టౌన్, సెప్టెంబరు 5: పౌష్టికాహారంతోనే ఆరోగ్యం సమకూరుతుందని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రవికుమారి అన్నారు. పట్టణంలోని 78, 79, 80అంగన్‌వాడీ కేంద్రాలలో పౌష్టికాహార మాసోత్సవం సందర్భంగా గురువారం పౌష్టికాహారం తయారుచేసి ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమారి మాట్లాడుతూ.. గర్భవతులు, బాలింతలు, మహిళలు, పిల్లలు పోషకాహార లోపం లేకుండా చూసుకోవాలన్నారు. మన పరిసర ప్రాంతాలలో లభించే చిరుధాన్యాలు, ఆకుకూరలతోనే మంచి పౌష్టికాహారం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు మధుమతి, సరోజిని, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

పొదిలి, సెప్టెంబరు 5 : మండలంలో 2024-25 సంవత్సరానికి 11మంది ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనట్లు ఎంఈవో శ్రీనివాసరెడ్డి తెలిపారు. వారికి స్థానిక ఎంఈవో కార్యాలయంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఎస్‌కే. మాలిక్ (ఫిర్‌దౌస్‌నగర్) కేవీ.సుబ్బారెడ్డి (కంభాలపాడు), కే.సుగణ (ఓబులక్కపల్లి), ఎస్‌కే. మస్తాన్‌వలి (బట్టువారిపల్లి), ఎస్‌వీ. నారాయణమూర్తి (పొదిలి), ఎస్.లక్ష్మీప్రసన్న (గురుగుబాడు) సీహెచ్ శిరీషా (కాశీపురం), ఎస్ కేశవరావ్ (తుమ్మగుంట), జి లక్ష్మీకుమారి (ఉప్పలపాడు). ఏ మాధవి (ఆముదాలపల్లి), ఎస్‌కె ఆలీరిజ్వాన (పార్వతీపురం) ఎంపికయ్యారు.

పెద్దదోర్నాల : ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన మహనీయులు సర్వేపల్లి రాధాకృష్ణన్ అని ఎంఈవో మస్తాన్‌నాయక్ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆడిటోరియంలో ప్రధానోపాధ్యాయులు ఎస్‌వీ నారాయణ రెడ్డి అధ్యక్షతన గురుపూజోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది వీ.నాగమూర్తి, విజయకుమారి, అనసూయాదేవి, మీటేనాయక్, రామానాయక్, తదితరులు పాల్గొన్నారు.

కంభం : కంభం మండలం తురిమెళ్ల పాఠశాలలో హెచ్‌ఎంగా పనిచేస్తున్న సీహెచ్. భాస్కర్ నాయుడును జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారిణి సుభద్ర చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఎంఈవోతో పాటు పలువురు ఉపాధ్యాయులు భాస్కర్‌నాయుడు ప్రశంసించారు. అర్బన్ కాలనీ, ఉర్దూ పాఠశాలలో స్కూల్ చైర్మన్ రజియా సుల్తానా ఆధ్వర్యంలో గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నూరుల్లా ఖాద్రి, పాఠశాల వైస్‌చైర్మన్ పఠాన్ ఇస్మాయిల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు. రావిపాడు జడ్పీ హైస్కూలులో తొమ్మిది మంది ఉపాధ్యాయులను లయన్స్‌క్లబ్ వారు ఘనంగా సన్మానించారు. తురిమెళ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. పాలిటెక్నిక్ కళాశాలలో చైర్మన్ రావూరి జనార్ధన్ ఆధ్వర్యంలో ఫ్రెషర్స్‌డేతోపాటు గురుపూజోత్సవం నిర్వహించారు.


దోర్నాలలో ఉపాధ్యాయులకు సన్మానం

మార్కాపురం వన్‌టౌన్ : ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా స్థానిక వాసవి విద్యానికేతన్‌లో డైరెక్టర్, ప్రిన్సిపాల్ కందెపు రంగయ్య ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను సన్మానించారు. వివిధ పోటీలలో గెలుపొందిన ఉపాధ్యాయులకు బహుమతులు అందించారు. విద్యార్థులు, ఉపాధ్యాయల పాత్రలు ధరించి విశేషంగా ఆకట్టుకున్నారు. సాయిబాలాజీ ఉన్నత పాఠశా లలో కరస్పాండెంట్ ప్రకాశ్‌రావు, ప్రిన్సిపాల్ మస్తాన్‌వలిల ఆధ్వర్యంలో గురుపూజోత్సవం నిర్వహించారు. జీఎంఆర్ పాఠశాలలో కరస్పాండెంట్ గొట్టం మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో, శ్రీ చైతన్య హైస్కూల్‌లో కరస్పాండెంట్ ఎం.చంద్రశేఖర్, ప్రిన్సిపాల్, సెక్రటరీ ఎం.శ్రీనివాస్ ఆధ్వర్యంలో, కమల పాఠశాలలో కమలా విద్యాసంస్థల వైస్ చైర్మన్ పి.పవన్‌కుమార్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు.


వెంకటేశ్వర్లును సన్మానిస్తున్న డీఈవో

తర్లుపాడు : ఉపాధ్యా దినోత్సవం సందర్భంగా తర్లుపాడు జిల్లా పరిషత్ పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ బాబు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు తీసుకున్న సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఉత్తమ ఉపాధ్యాయురాలుగా మీర్జపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎ.రావేల్మను కూడా ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈవో దేవరకొండ సుజాత, ఎంఈవో-2 అచ్యుతసుబ్బారావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కృష్ణవేణి, నెహ్రూయూత్ అధ్యక్షులు బి.పుల్లయ్య పలువురు ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

మార్కాపురం వన్‌టౌన్ : మార్కాపురంలోని పీఎస్‌కాలనీ మున్సిపల్ హైస్కూల్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు కాళంగి వెంకటేశ్వర్లకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది. కొత్త పాఠశాలకు రెండు ఎకరాల విలువైన స్థలం, 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ దాతల సహకారంతో అందించి మంచి ఫలితాలు రావటానికి కృషి చేశారు. ఈ సందర్భంగా ఒంగోలులో జిల్లా కలెక్టర్, డీఈవో సుభద్రల చేతులమీదుగా అవార్డు, సన్మానం పొందారు.

ఉపాధి పనుల్లో అవకతవకలు

- ఏడాదిలో కోటి అరవైనాలుగు లక్షలు అక్రమాలు
- రికవరీ చేస్తామన్న పీడీ

పెద్దదోర్నాల, సెప్టెంబరు 5 : మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా మండలంలో చేపట్టిన పనుల్లో కోటి అరవై నాలుగు లక్షలకు పైగా అవకతవకలు జరిగినట్లు సామాజిక తనీఖీ బృందం తేల్చింది. స్థానిక నూతన ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో గురువారం ఎంపీడీవో నాసర్ రెడ్డి అధ్యక్షత ఉపాధి పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదికను నిర్వహించారు. ఈ వేదికలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ ప్రాజెక్టు డైరక్టర్ అర్జున్‌రావు పాల్గొన్నారు. ఈ క్రమంలో సామాజిక బృందం కొద్ది రోజులుగా ఆయా గ్రామాల్లో ఉపాధి పనులను పరిశీలించగా అంతా డొల్లగా కనిపించిందని సభ దృష్టికి తీసుకొచ్చారు. మండలంలో 2023 ఏప్రిల్ నుంచి 2024 ఏప్రిల్ వరకు ఈజీఎస్ కింద 495, పంచాతీరాజ్ శాఖ ద్వారా 24, ఆర్‌డబ్ల్యూఎస్ 3, ఐటీడీఏ 22 మొత్తం 544 పనులకు గానూ రూ.16,40,56,660లు విలువైన పనులు జరగ్గా, రూ.1,64,09,328లు అక్రమాలు జరిగినట్లు సామాజిక తనిఖీ బృందం ప్రజావేదికలో వెల్లడించింది. ప్రధానంగా మొక్కలు ఒక్కటీ కనిపించలేదని, గ్రామంలో లేనివారు, చనిపోయినవారికి మస్టర్లు వేశారని, కందకం పనుల్లో కొలతల్లో చాలా వ్యత్యాసం కనిపించిందని చెప్పారు. అయితే మొక్కలు నాటించామని, వానలు లేక అన్ని చనిపోయాయని ఎన్‌ఆర్‌ఈజీఎస్ క్షేత్ర స్థాయి సిబ్బంది ప్రజావేదికలో తెలపడం గమనార్హం. చెరువులు, కొండఅంచున తీసిన కందకాల్లో వర్షాలు కురవడం వల్ల మట్టి పేరుకుపోయి కొలతలకు రావడం లేదని సమాధానమిచ్చారు. అయితే పనులు చేసినప్పుడు ఫోటోలు తీసి ఉంటారు కదా చూపించమని అడిగితే సమాధానం సక్రమంగా రాలేదు. దీంతో పీడీ అర్జున్‌రావు రికవరీకి సిఫారసు చేస్తామన్నారు. మొక్కల విషయంలో నిన్న మొన్నటి వరకు వర్షాలు లేవన్నారు కాబట్టి మరో పదిహేను రోజుల్లో తిరిగి నాటించాలన్నారు. లేకపోతే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో డీపీవో ఝాన్సీ, అంబుడ్స్‌మెన్ శ్రీకాంత్‌రెడ్డి, ఏపీవో వెంకటస్వామి, ఏపీడీ నిర్మలాదేవి, ఎస్ఆర్‌పీ వెంకటేశ్వర్లు, ఏపీఎం కే.వినయ్‌కుమార్ పాల్గొన్నారు.


ప్రజావేదికలో పాల్గొన్న అధికారులు

ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు

పట్టణ ఎస్సై సైదుబాబు

మార్కాపురం, సెప్టెంబరు 5: మార్కాపురం పట్టణ పరిధిలో ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగిస్తే, ఎవరినీ ఉపేక్షించేది లేదని మార్కాపురం పట్టణ ఎస్సై సైదుబాబు అన్నారు. రెండు రోజులుగా పట్టణంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న ప్రాంతాల్లో పట్టణ పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. ట్రాఫిక్ సిబ్బందితో కలిసి ఎస్సై సైదుబాబు ప్రధాన ప్రాంతాలో పర్యటించారు. ఈ సందర్భంగా మెయిన్‌బజార్, నాయుడువీధి, నెహ్రూబజార్, కంభంకూడలి, దోర్నాల బస్టాండ్ కూడలి, కళాశాల రోడ్డుల్లో ట్రాఫిక్‌కు ఎక్కువగా అంతరాయం కలుగుతున్నట్లు గుర్తించారు. ముఖ్యంగా వాహనాలను ఇష్టారీతిన పార్కింగ్ చేయడం, వీధివ్యాపారులు రోడ్లపైనే తోపుడుబండ్లు ఏర్పాటు చేయడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నందున వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ప్రధానంగా పట్టణంలో ఇష్టారీతిన సంచరిస్తున్న ఆవుల వలన కూడా ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలుగుతున్నాయని గుర్తించారు. ఆవుల యజమానులు రెండు రోజుల్లో వాటిని తీసుకెళ్లకపోతే గోశాలకు తరలిస్తానని హెచ్చరికలు జారీ చేశారు.


ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్న టౌన్ ఎస్సై సైదుబాబు

వరద బాధితులకు చేయూత

మార్కాపురం, సెప్టెంబరు 5: వర్షబీభత్సంతో అతలాకుతలమైన విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు చిన్నారులు చేయూతనందించారు. వారికి తల్లిదండ్రులు ఇచ్చిన పాకెట్ మనీతోపాటు పలుచోట్ల తిరిగి సేకరించిన రూ.22,500లను పాఠశాల యాజమాన్యానికి అందజేసి చిన్నారులే అయినా పెద్ద మనసును చాటుకున్నారు. స్థానిక సాయిబాలాజీ పాఠశాలకు చెందిన విద్యార్థులు సేకరించిన నగదును గురువారం యాజమాన్యం సబ్‌కలెక్టర్ సహదిత్ వెంకట్ త్రివినాగ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ చిన్నా రులైన విద్యార్థుల చొరవను అభినందించారు. కార్య క్రమంలో పాఠశాల డైరెక్టర్ పి.ప్రకాశరావు, ప్రిన్సిపల్ మస్తాన్‌వలి, ఇన్‌ఛార్జిలు కృష్ణవేణి, సుభాషిణిలు పాల్గొన్నారు.

హోటళ్ల యజమానులు రూ.50 వేలు అందజేత

మార్కాపురం పట్టణానికి చెందిన హోటల్స్ అసోసియేషన్ నాయకులు వరద బాధితుల సహాయార్థం రూ.50 వేలను గురువారం సహాయనిధికి పంపారు. హోటళ్ల యజమానుల నుంచి విరాళాలు సేకరించినట్లు నటరాజ్ ప్రసాద్, స్పైసీ మధు, అభిరుచి ప్రదీప్‌లు తెలిపారు.

విజయవాడ తరలిన పారిశుధ్య కార్మికులు

వరద బీభత్సంతో అల్లాడిపోతున్న విజయ వాడ ప్రజలకు మెరుగైన పారిశుధ్యాన్ని అందించడంలో భాగంగా రాష్ట్ర పురపాలకశాఖామంత్రి పి.నారాయణ ఆదేశాల మేరకు మార్కాపురం మున్సిపాలిటీ నుంచి గురువారం పారిశుధ్య కార్మికులు తరలివెళ్లారు. పారిశుధ్య విభాగం కార్యదర్శులు ఆరుగురు, పారిశుధ్య కార్మికుల 60 మందిని ప్రత్యేక వాహనాల్లో తరలించినట్లు శానిటరీ ఇన్‌స్పెక్టర్ బత్తుల చెన్నకేశవులు తెలిపారు. వరద బాధితుల సహాయ చర్యల్లో పాల్గొంటారన్నారు.

వరదప్రాంతాల్లో ఎరిక్షన్‌బాబు పర్యటన

పుల్లలచెరువు : విజయవాడలో వరద ముంపులో చిక్కుకున్న బాధితుల సహాయక చర్యల్లో వై.పాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు పాల్గొంటున్నారు. రెండు రోజులుగా విజయవాడలోని 43వ డివిజన్‌లో బాధితులకు ఆహారం, నీరు, పాలు, నిత్యావసర సరుకులు అందేలా తన బృందంతో కలిసి ట్రాక్టరుపై విస్తృతంగా పర్యటించారు. బాధితులకు సమస్యలు తెలుసుకుంటూ వారికి అవసరమైన సాయం చేస్తూ పర్యటిస్తున్నారు.


విజయవాడకు తరలుతున్న పారిశుధ్య కార్మికులు

వరద బాధితులకు మంచినీటి సీసాలు

గిద్దలూరు : విజయవాడ వరద బాధితులకు గిద్దలూరు రెవెన్యూ కార్యాలయ సిబ్బంది రూ.10వేల మంచినీటి సీసాలు పంపించారు. కార్యాలయ సిబ్బంది, ఇతర దాతల సహకారంతో రూ.10వేల మంచినీటి సేకరించి ప్రత్యేక వాహనంలో విజయవాడకు పంపించారు. అక్కడి వరద బాధితులకు వీటిని అందించనున్నట్లు తహసీల్దార్ ఆంజనేయరెడ్డి తెలిపారు.

దివ్యాంగుల సాయం

బేస్తవారపేట : విజయవాడ వరద బాధితుల సహాయార్థం గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బేస్తవారపేటకు చెందిన దివ్యాంగుల సంఘం అధ్యక్షులు పోలూరి వెంకటస్వామి రూ.19వేలు విలువైన చెక్కును జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. తోటి దివ్యాంగులైన తోట నరసింహులు రూ.4వేలు, గుండుబోమ్మ రఘు దాసు బాబు రూ3వేలు, సోము విజయకుమారి రూ.2వేలుదూదెకుల సిద్ధయ్య రూ.వేయ్యి రూపాయాల చెక్కులను అందజేశారు.





సబ్ కలెక్టర్‌కు నగదు అందజేస్తున్న సాయిబాలాజీ యాజన్యం, ట్రాక్టర్‌లో పర్యటిస్తున్న ఎరిక్షన్‌బాబు కలెక్టర్‌కు వరద సాయం అందజేస్తున్న దివ్యాంగులు, వాటర్ బాటిళ్లను పంపుతున్న రెవెన్యూ సిబ్బంది

అవీ..ఇవీ..

కంట్రోల్ రూమ్ ఏర్పాటు

గిద్దలూరు, సెప్టెంబరు 5 : గిద్దలూరు మున్సిపల్ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి సూచనల మేరకు కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులలో తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ దీపాలు తదితర అన్ని సమస్యల గురించి 9154387208 నెంబరుకు ఫోన్ చేస్తే అక్కడి సిబ్బంది వాటిని అధికారులకు తెలియచేస్తారు. సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు వీలుగా కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు కమీషనర్ వెంకటదాస్ తెలిపారు.

వెంకటేశ్వరరావుకు ఐకాన్ అవార్డు

గిద్దలూరు, సెప్టెంబరు 5 : ఎడ్యుకేషనల్ అండ్ సోషల్ సర్వీస్ సొసైటీ అధ్యక్షులు కె.వెంకటేశ్వరరావుకు పాన్ ఇండియా ఐకాన్ అవార్డు లభించింది. వివిధ సేవా కార్యక్రమాలు చేస్తున్న వెంకటేశ్వరరావుకు ఈ నెల 8న గుంటూరులో ఐకాన్ అవార్డును ప్రధానం చేయనున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు.

సాగు చేసిన పైర్లను ఈ-క్రాప్ చేయించాలి

- ఏవో జవహర్‌లాల్ నాయక్

పెద్దదోర్నాల, సెప్టెంబరు 5: మండలంలో సాగు చేసిన పైర్లను ఈ-క్రాప్ నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి జవహర్‌లాల్ నాయక్ రైతులకు సూచించారు. మండలంలోని చిన్నగుడిపాడు, జమ్మిదోర్నాల గ్రామాలలో సాగు చేసిన పైర్లను వ్యవసాయాధికారులు గురువారం ఈ-క్రాప్‌లో నమోదు చేశారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీ లోపు ప్రతిరైతు సాగుచేసిన పంటలను నమోదు చేయించుకోవాలని సూచించారు. అనంతరం పత్తి పంటను పరిశీలించి సస్యరక్షణ చర్యలపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు హరిజననాయక్, రాజేంద్రప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

గుండ్లమోటు అలుగు పారింది


పారుతున్న గుండ్లమోటు అలుగు

గిద్దలూరు, సెప్టెంబరు 5 : నల్లమల అటవీ ప్రాంతంలో ఉన్న గుండ్లమోటు ప్రాజెక్టుకు వర్షం నీరు చేరుతోంది. చప్టా వద్ద అలుగు పారింది. ఈ దృశ్యాన్ని తిలకించేందుకు సమీప గ్రామాల రైతులు పెద్దసంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. నాలుగైదు రోజులుగా నల్లమల అటవీ ప్రాంతంలో కురుస్తున్న వర్షాల ఫలితంగా గుండ్లమోటు ప్రాజెక్టు నిండి గురువారం అలుగు పారడం ప్రారంభమైంది. గుండ్లమోటుకు నీటి చేరిక ద్వారా సమీప గ్రామాలలోని వ్యవసాయ పొలాలకు సమృద్ధిగా నీటి మట్టం పెరుగుతోందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి

పొదిలి, సెప్టెంబరు 5 : సీజనల్ వ్యాధులపట్ల ప్రజలు తగుజాగ్రత్తలు తీసుకోవాలని ఉప్పలపాడు వైద్యాధికారి శరత్‌చంద్ర అన్నారు. నెలరోజులుగా వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో గురువారం లక్కీశెట్టిపాలెంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి లార్వా, ఫీవర్ సర్వే నిర్వహించారు. కాచి చల్లార్చిన వేడి నీటిని తాగాలని సూచించారు. అదేవిధంగా పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది సుప్రజ, విజయ, రాణి, ఆశాలు సుజాత, నాగమణి, పి సుజాత తదితరులు పాల్గొన్నారు.

రహదారికి అడ్డంగా ఆవులు

- పొంచి ఉన్న ప్రమాదం


జాతీయ రహదారికి అడ్డుగా పడుకున్న ఆవులు

కంభం, సెప్టెంబరు 5 : కంభంలో ఆవులు, ఎద్దులు వీధుల్లో తిరుగుతూ సాయంత్రం వేళ పట్టణ నడిబొడ్డు నుంచి వెళ్లే హైవే రోడ్డుపై అడ్డంగా పడుకుని ఉంటున్నాయి. హైవేపై వేగంగా వెళ్లే వాహనదారులు పశువులను తప్పించి వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొంతమంది వ్యక్తులు దేవునిపేరిట పశువులను విడిచిపెట్టడంతో వీధుల్లో తిరుగుతుండగా, పలువురు కొబ్బరి, బియ్యం, తినుబండారాలు పెట్టడంతో జీవిస్తున్నాయి. మొదట 10కి మించి ఉండేవి కాదు. ప్రస్తుతం వాటి సంతతి పెరిగి ఎక్కువైంది. రోడ్లపై దేవుని పేరు మీద వదిలి వేసిన యజమానులు వాటి దూడలను మాత్రం తోలుకుపోయి సొమ్ము చేసుకుంటున్నారు. ఇది మంచి వ్యాపారంగా భావించి చాలా మంది ఆవులను తెచ్చి వదిలిపెడుతున్నారు. ప్రస్తుతం 500కు పైగా ఆవులు రోడ్లపై కనిపిస్తున్నాయి. రోడ్లపై తిరుగుతూ ఎక్కడపడితే అక్కడ నిలబడి పోతుండడంతో ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతున్నాయి. రోడ్లపై తిరుగుతూ ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలిగిస్తున్న ఆవులు, ఎద్దుల యజమానులు రెండు రోజుల్లో ఇళ్లకు తోలుకుని వెళ్లాలని, లేకపోతే యజామనులపై చర్యలు తీసుకుంటామని ఎస్సై నరసింహారావు హెచ్చరించారు. గోవులను గోసంరక్షణకు తరలిస్తామని తెలిపారు.

పాలుట్ల సమీపంలో ఇరుక్కుపోయిన జీపు

- ఇబ్బంది పడ్డ ఆశ్రమ పాఠశాల సిబ్బంది


ఇరుక్కు పోయిన జీపు

యర్రగొండపాలెం (పుల్లలచెరువు), సెప్టెంబరు 5: యర్రగొండపాలెం మండలం పాలుట్ల నల్లమల అటవీ ప్రాంతంలో కురిసిన భారీ వర్షాలకు పాలు ట్ల ఆశ్రమ పాఠశాల సిబ్బంది జీపు ఇరుక్కుపోయింది. గురువారం ఎర్రగొండపాలెం నుంచి పాలుట్ల గూడేంకు జీపులో వెళుతుండగా, పాలుట్ల సమీపములో రోడ్డుపై బురద, రాళ్లు వుండటంతో ఇరుక్కుపోయింది. నల్లమల ప్రాంతం అవడంతో పులులు, ఎలుగుబంట్లు తిరిగే ప్రాంతం అవడంతో ఆశ్రమ పాఠశాల సిబ్బంది భయంలో ఆందోళన చెందారు. చివరకు పాలుట్ల చెంచుల సహాయంతో జీపును బయటకు తీశారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

దర్శి, సెప్టెంబరు 5: సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని టీడీపీ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. గురువారం మండలంలోని రాజంపల్లిలో విద్యార్థులకు పుస్తకాలు, ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రకృతి విపత్తులతో ఇబ్బందిపడుతున్న ప్రజలకు అందరూ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. గతంలో ఎన్నడూలేని విధంగా కృష్ణా, గుంటూరు జిల్లాలకు చెందిన లక్షలాదిమంది ప్రజలు వరదలతో నిరాశ్రయులయ్యారన్నారు. వారికి అండగా నిలిచి ఆదుకోవాలన్నారు. వాతావరణంలో చోటుచేసుకున్న మార్పులతో సంభవించే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, మాజీ ఎంపీపీ ఫణిదపు వెంకటరామయ్య, తెలుగు మహిళ నాయకురాలు వి.నాగమణి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సాగుకు అనువైన బీడు భూములను గుర్తించాలి


మాట్లాడుతున్న సహాయ వ్యవసాయ సంచాలకులు బాలాజీనాయక్

దొనకొండ, సెప్టెంబరు 5: మండలంలోని గ్రామాల్లో సాగుకు అనువై బీడుగా ఉన్న భూములను గుర్తించాలని దర్శి సహాయ వ్యవసాయ సంచాలకులు కె.బాలాజీనాయక్ తెలిపారు. గురువారం దొనకొండలో తహసీల్దార్ రమాదేవి అధ్యక్షతన వీఆర్వోలు, గ్రామ సర్వేయర్లతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో ఐదేళ్లుగా సాగుచేయని పొలాలను గుర్తించి నివేదిక అందజేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినట్టు చెప్పారు. అలా గుర్తించిన పొలాల్లో ప్రభుత్వ ఆదేశాల మేరకు బయోడీజిల్ మొక్కలను పెంచి సోలార్ విద్యుత్ కోసం వినియోగిస్తారన్నారు. ఈ పంట నమోదుకు ఈనెల 15 చివరి తేది అని చెప్పారు. గ్రామస్థాయిలో వ్యవసాయ సహాయకులతో గడువు తేదిలోగా ఈ పంటల నమోదు పూర్తి చేయాలన్నారు. అనంత రంగంగదేవిపల్లి గ్రామంలో ఈపంట నమోదును పరిశీలించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాదికారి లక్ష్మీనారాయణ, వీఆర్వోలు, వీఏఏ అ రుణాదేవి, రైతులు పాల్గొన్నారు.

వరి సాగుకు సన్నద్ధం

కనిగిరి, సెప్టెంబరు 5: వరి సాగుకు రైతులు సన్నద్ధమవుతున్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో దాదాపు 350 ఎకరాల్లో వరి సాగు చేస్తుంటారు. ఇటీవల కురిసిన వర్షాలకు వరినారు నాటుతున్నారు. ఈసందర్భంగా రైతులు జాగ్రత్తలు పాటించాలని వ్యవసాయశాఖ ఏడీఏ రమణ సూచించారు. వరి నార్లు వేసే రైతులు తప్పనిసరిగా పంట పొలాన్ని దమ్ము చేసుకోవాలన్నారు. నారు పీకే వారంముందు తప్పనిసరిగా నారుమడుల్లో గుళికలు వేసుకోవాలన్నారు. దీంతో నారు నాటిన తర్వాత ఎటువంటి చీడపీడలు సోకకుండా మొక్క ఏపుగా పెరుగుతుందని సూచించారు. రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటిస్తూ అధిక దిగుబడులు సాధించాలని ఏడీఏ పేర్కొన్నారు.

నిమజ్జన ప్రాంతం పరిశీలన


వినాయక నిమజ్జన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న సీఐ భీమానాయక్

పామూరు, సెప్టెంబరు 5: వినాయక చవితి సందర్భంగా పామూరులోని వివిధ ప్రాంతాల్లో సుమారుగా 25 చోట్ల వినాయక మండపాలను ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 7న వినాయక చవితి రోజున విగ్రహాలను మండపాల్లో ప్రతిష్టిస్తారు. ఐదురోజులపాటు పూజలు నిర్వహించి నిమజ్జనం చేస్తారు. పామూరు పాత చెరువులో నిమజ్జనానికి అనువైన ప్రాంతాన్ని సీఐ ఎం.భీమానాయక్, పంచాయతీ కార్యదర్శి వి.బ్రహ్మానందరెడ్డితో కలిసి గురువారం పరిశీలించారు. ఇందుకోసం రోడ్డు మార్గం, విద్యుత్ సరఫరాకు జనరేటర్, తాగునీటి వసతి, గజ ఈతగాళ్లను, పంచాయతీ సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని సీఐ సూచించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ ముల్లా మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని సీఐ ఎం. భీమానాయక్ అన్నారు. గురువారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో జరిగిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎవరైనా రెచ్చగొట్టే చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకొంటామని సూచించారు. సమావేశంలో ఏఎస్ఐ ముల్లా మహ్మద్, శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పండుగను జరుపుకోవాలి

ముండ్లమూరు, సెప్టెంబరు 5: వినాయక చవితి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని దర్శి సీఐ వై.రామారావు సూచించారు. ఈనెల 7న పండుగ సందర్భంగా విగ్రహాలు ఏర్పాటుచేసే భక్తులు ప్రశాంతంగా నిర్వహించుకోవాలన్నారు. గురువారం స్థానిక స్థానిక పోలీసు స్టేషన్‌లో వివిధ గ్రామాల్లో విగ్రహాలు ఏర్పాటుచేసే నిర్వాహకులకు అనుమతి పత్రాలు అందజేశారు. ఈసందర్భంగా సీఐ రామారావు మాట్లాడుతూ వినాయక విగ్రహాల వద్ద ఎలాంటి చిన్న సంఘటనలు కూడా జరగటానికి వీల్లేదన్నారు. గొడవలు పడితే సహించేది లేదన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ వైనాగరాజు, నిర్వాహకులు తాళ్ళ ఇంద్రసేనారెడ్డి, కట్టా చిన వెంకంబొట్లు, వేములబండ రామకృష్ణ, గోపనబోయిన పిలిప్ రాజు తదితరులు పాల్గొన్నారు.

వినాయక మండపాలకు పోలీసుల అనుమతి తప్పనిసరి

ముండ్లమూరు, సెప్టెంబరు 5: మండలంలో వినాయక చవితి పండుగను పురస్కరించుకొని మండపాలు ఏర్పాటుచేసేవారు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఐ వై.నాగరాజు అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ మండలంలో ని ఏగ్రామంలోనూ పోలీసుల అనుమతి లేకుండా విగ్రహాలు, మండపాలు ఏర్పాటు చేయరాదన్నారు. గ్రామాల్లో ప్రశాంత వాతావరణానికి భంగం కలిగిస్తే కమిటీ నిర్వాహకుల పై కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఏవైనా ఇబ్బందులు తలెత్తితే 9121102164కు నెంబరు ఫోన్ చేయాలని ఎస్ఐ సూచించారు.

గర్భిణులు పౌష్టికాహారాన్ని తీసుకోవాలి

పామూరు, సెప్టెంబరు 5: గర్భిణులు, బాలింతలు, క్రమంతప్పకుండా పౌష్టికాహారాన్ని తీసుకోవాలని అంగన్‌వాడీ వగ్గంపల్లి సెక్టార్ సూపర్‌వైజర్ ఎంవీఎస్ పార్వతి అన్నారు. గురువారం పౌష్టికాహారంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వంద రోజుల కార్యక్రమంపై వివరించారు. మూడు సంవత్సరాలు నిండిన చిన్నారులను తప్పకుండా అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించే ప్రీ స్కూల్‌కు పంపించాలని కోరారు.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైంది

» టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి
» ఘనంగా గురుపూజోత్సవం

దర్శి, సెప్టెంబరు 5: ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. సమాజంలో గురువులకు ఉన్నతస్థానం ఉందన్నారు. మండలంలోని రాజంపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన గురుపూజోత్సవ వేడుకల్లో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా దివంగత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రధానోపాధ్యాయుడు జి.చంద్రమోహన్‌ను ఘనంగా సన్మానించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈసందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ భావిభారత పౌరులను ఉన్నత వ్యక్తులుగా తీర్చిదిద్దే గురుతర బాధ్యత గురువులపైనే ఉందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో కె.రఘురామయ్య, మాజీ ఎంపీపీ ఫణిదపు వెంకటరామయ్య, దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, వి.నాగమణి, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు. అలాగే, మండలంలోని పాఠశాలల్లో గురుపూజోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

కురిచేడులో.. కురిచేడు, సెప్టెంబరు 5: మండలంలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మండల ఉత్తమ ఉపా ధ్యాయులుగా ఎంపికైన వల్లెం స్వాతి, అహ్మద్ బాషా, రమాదేవి, ఆదెమ్మలను ఎంఈవో వస్రాం నాయక్, ఎంపీడీవో కుసుమకుమారి, జడ్పీటీసీ నుసుం నాగిరెడ్డి సన్మానించారు. ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బోదనంపాడు ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడు ఊట్ల శ్రీనివాసరావును సన్మానించారు. శ్రీరాఘవేంద్ర ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయురాలు జె.అన్నపూర్ణ శాంతి, కరస్పాండెంట్ జేబీ రామారావు పాల్గొన్నారు. కాగా, విజయవాడలోని వరద బాధితులకు శ్రీరాఘవేంద్ర విద్యా సంస్థల వారు గురువారం రూ.10 వేలు విరాళాన్ని తహసీల్దార్‌కు అందజేశారు.

ముండ్లమూరులో.. ముండ్లమూరు, సెప్టెంబరు 5: మండలంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పసుపుగల్లు ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు అంకమ్మ, రజినీని ప్రధానోపాధ్యాయుడు బాసిన పూర్ణచంద్రరావు సన్మానించారు. ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

తాళ్లూరు, సెప్టెంబరు 5: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఎంఈవో జి.సుబ్బయ్య అన్నారు. గురువారం మండలంలోని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ కె.వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు శ్రీనివాసరెడ్డి, కాలేషా బాబు సర్వేపల్లి రాధాకృష్ణన్, మదర్‌థెరిస్సా చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎమ్మార్సీ భవనంలో ఎంఈవోలు జి.సుబ్బయ్య, సుధాకర్‌రావులు, వెలుగువారిపాలెం ఎంపీపీ స్కూల్‌లో హెచ్ఎం పోలంరెడ్డి సుబ్బారెడ్డి, బొద్దికూరపాడు జడ్పీ హైస్కూల్‌లో హెచ్ఎం పి.సుబ్బారావు, శివరాంపురం పాఠశాలలో హెచ్ఎం టి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సర్వేపల్లి చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు.


దొనకొండ: ఒంగోలులో డీఈవో నుంచి జిల్లా ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడి అవార్డు అందుకుంటున్న కె.నర్సింహారావు

వీసీపల్లిలో.. వీసీపల్లి, సెప్టెంబరు 5: మండలంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అయా పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. వీసీపల్లిలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉద్యోగ విరమణచేసిన ఇద్దరు ఉపాధ్యాయులను సత్కరించారు. మండలంలోని కొత్తపల్లి, పాతపల్లి గ్రా మాలకు చెందిన గల్లా చెన్నయ్య, గోగడ రత్నయ్యలు వీసీపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుకొని ఉపాధ్యాయ వృత్తిలోకి వచ్చారు. మండలంలోని వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా పనిచేసిన వీరిరువురు ఉద్యోగ విరమణ చేసి ప్రస్తుతం విశ్రాంత ఉపాధ్యాయులుగా ఉన్నారు. పాఠశాల పూర్వపు విద్యార్థులైన చెన్నయ్య, రత్నయ్యలను ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.


తాళ్లూరు: ఎంఈవోలు సుబ్బయ్య, సుధాకర్‌లను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

పామూరులో.. పామూరు, సెప్టెంబరు 5: డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా నిర్వహించే ఉపాధ్యాయ దినోత్సవాన్ని మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక కేజీబీవీ పాఠశాలలో రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ కటకం సజన మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దటంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోనూ గురుపూజోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం ఎం.రామస్వామి, ఎస్ఎంసీ చైర్మన్, వైస్‌చైర్మన్ గుత్తి కొండయ్య, ఏ.లక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొ న్నారు. నర్రమారెళ్ల గ్రామంలోని పాఠశాలలో ఉపాధ్యాయులు టి.రమేష్, ఎస్.ప్రసాద్‌ను సన్మానించారు. లక్ష్మీనరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వగ్గంపల్లి ఇన్‌చార్జ్ హెచ్ఎంగా విధులు నిర్వహిస్తున్న పి.తిరుపతిరెడ్డి ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఎంపికైన సందర్భంగా సత్కరించారు. కార్యక్రమంలో హెచ్ఎం సయ్యద్ ఈసాక్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు బి.వెంగళరెడ్డి, గద్దె సుధాకర్, కృష్ణమోహన్, ఎన్.వీరబ్రహ్మం, గద్దె సుధాకర్‌రావు, రవీంద్రబాబు, ఎస్ఎంసీ చైర్మన్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.


దర్శి: రాజంపల్లి ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటుతున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

ఉత్తమ అవార్డు అందుకున్న ఫిజికల్ డైరెక్టర్

దొనకొండ, సెప్టెంబరు 5: ఒంగోలులోని ప్రకాశం భవన్‌లో గురువారం నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో దొనకొండ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న కె.నర్సింహారావు జిల్లా ఉత్త మ వ్యాయామ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్నారు. డీఈవో డి.సు భద్ర ఆయనను శాలువా, పూలమాలతో సన్మానించి జిల్లా ఉత్తమ అవార్డును అందజేశారు.

కాగా, మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలు పాఠశాలల్లో విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి గురువులను సన్మానించారు.

వరద బాధితుల కోసం విరాళాల సేకరణ


వరద బాధితుల కోసం విరాళాలు సేకరిస్తున్న తహసీల్దార్ శ్రావణ్‌కుమార్ తదితరులు

దర్శి, సెప్టెంబరు 5: వరద బాధితుల కోసం దర్శి తహసీల్దార్ ఎం.శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం మూడవరోజు విరాళాల సేకరణ కార్యక్రమం కొనసాగింది. దాతలు పెద్ద మనసుతో భూరి విరాళాలు అందజేస్తున్నారు. దర్శి బంగారం దుకాణాల అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.70 వేల ఆర్థికసాయాన్ని యూనియన్ నాయకులు దేవతి మహనంద, తదితరులు అందజేశారు. పట్టణంలోని ప్రధాన వీధుల్లో విరాళాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా రిటైర్డ్ జడ్జి బొటుకు గంగాధర్ రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఇంకా అనేకమంది దాతలు, దుకాణాల యజమానులు ఆర్థికసాయం చేశారు. మూడు రోజుల్లో రూ.5 లక్షల 54వేల 955 రూపాయలు విరాళాలు వచ్చాయి.

వరద బాధితుల సహాయార్థం టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మికి మాజీ వైస్‌ఎంపీపీ మారం శ్రీనివాసరెడ్డి లక్ష రూపాయల చెక్కును అందజేశారు. ఆపార్టీ దర్శి పట్టణ క్లస్టర్ ఇన్‌చార్జ్ నారపుశెట్టి మధు రూ.20 వేలు అందజేశారు. అలాగే, పలువురు నాయకులు, కార్యకర్తలు విరాళాలు అందజేశారు.

ఇంటర్ విద్యే విద్యార్థి భవిషత్తుకు కీలకం

పామూరు, సెప్టెంబరు 5: ఇంటర్ విద్యే విద్యార్థి భవిషత్తుకు కీలకమని రిటైర్డ్ ప్రిన్సిపాల్ పీఎండీ రహమాన్ అన్నారు. గురువార స్థానిక ప్రభుత్వ కళాశాలలో జరిగిన ఫ్రెషర్‌డే వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల బంగారు భవిషత్తు కోసం తల్లిదండ్రులు ఎన్నో కలలుకంటూ ఉన్నత చదువులు చదివిస్తున్నారని చెప్పారు. వారి కలలను సాకారం చేయాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. వారి ఆశయాలకు అనుగణంగా ఉన్నత చదువుల్లో రాణించి తల్లిదండ్రులకు, కళాశాల అధ్యాపకులకు పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.రాజశేఖర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

15లోగా ఈక్రాప్ నమోదు చేయాలి

తాళ్లూరు, సెప్టెంబరు 5: ఈక్రాప్ నమోదును ఈనెల 15లోగా నూరుశాతం చేయాలని ఏవో ప్రసాద్‌రావు అన్నారు. గురువారం మండలంలోని పలుగ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈసందర్భంగా ఈపంట నమోదు ఆవశ్యకత గురించి రైతులకు వివరించారు. వీఏఏలు అశ్రద్ధ చేయకుండా ఈక్రాప్ నమోదు చేయాలన్నారు. ప్రభుత్వంపరంగా రైతులకు అందించే పథకాలను, రాయితీలను, ప్రోత్సాహకాలకు అర్హులను గుర్తించి అందేలా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో వీఏఏ నవీన్, రైతులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు నిర్దేశిత పనిదినాలు కల్పించాలి

కనిగిరి, సెప్టెంబరు 5: గృహ నిర్మాణశాఖ ద్వారా ఇళ్ల నిర్మాణాలు చేపట్టే పనుల్లో ఉపాధి కూలీలకు అవకాశం ఇవ్వాలని ఎంపీడీవో హనుమంతరావు అన్నారు. గురువారం స్థానిక ఉపాధిశాఖ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధి కూలీలకు ప్రభుత్వాలు నిర్దేశించిన పనిదినాలు కల్పనకు మేట్‌లు తగిన ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. నూతనంగా మేట్‌లుగా ఏర్పడ్డ సిబ్బంది తప్పనిసరిగా పని ప్రదేశాల్లో ఉండాలన్నారు.

గ్రామాల్లో చెరువులు, కుంటల పూడిక పనుల్లో మొక్కుబడిగా పనులు నిర్వహిస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాభివృద్ధిలో భాగమైన ఏ పనుల్లో అయినా స్వార్థ ప్రయోజనాలకు పాల్పడితే శాఖాపరంగా విధుల నుంచి తొలగిస్తామన్నారు. సమావేశంలో ఈసీ జహంగీర్ బాషా, హౌసింగ్ ఏఈ వాసు, సీనియర్ మేట్‌లు పాల్గొన్నారు.

ఆక్రమిత స్థలం ప్రభుత్వ భూమిగా నిర్ధారణ

తాళ్లూరు, సెప్టెంబరు 5: తాళ్లూరు గ్రామశివారున కొర్రపాటివారిపాలెం వెళ్లే మార్గంలో పాములకాలనీ సమీపాన గల సర్వే 474లోని ఆక్రమిత భూమిని ప్రభుత్వభూమిగా గుర్తించారు. ఇందుకుసంబంధించి గురువారం బోర్డు ఏర్పాటుచేశారు. ఈ భూమిని ఎస్సీ కాలనీకి చెందిన వ్యక్తి ఆక్రమించాడని పాములకాలనీ వాసులు తహసీల్దార్‌కు ఇటీవల ఫిర్యాదుచేశారు. తహసీల్దార్ పి.సింగారావు, రెవెన్యూ అధికారులు ఆభూమిని పరిశీలించారు. ఇది ప్రభుత్వ భూమిగా, ఎవరికి పట్టాలు ఇవ్వలేదని నిర్ధారించారు. అయితే, ఇది వివాదాస్పదంగా ఉండటంతో ఆస్థలంలోకి ఎవరూ ప్రవేశించరాదని బోర్డు ఏర్పాటుచేశారు. సదరు భూమిలో సాగు, నిర్మాణాలు చేపట్టరాదని, ఆభూమిలోకి ప్రవేశించినా, ఆక్రమించినా రెవెన్యూశాఖ చట్టపరచర్య తీసుకుంటుందని హెచ్చరిస్తూ బోర్డు ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో వీఆర్వో నాగలక్ష్మి, ఏఎస్ఐ మోహన్‌రావు, విలేజ్ సర్వేయర్లు పాల్గొన్నారు.

నేత్రదానంపై అవగాహన కల్పించాలి


సూపరింటెండెంట్‌కు నేత్రదాన హామీపత్రాలను అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ గఫార్

కనిగిరి, సెప్టెంబరు 5: నేత్రదానంపై అవగాహన కల్పించాలని ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ అబ్దుల్‌కలాం అన్నారు. జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా గురువారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో నేత్రదానం కరపత్రాలు ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఎంతోమంది కంటి చూపును కోల్పోయి అంధకారంలో ఉన్నారన్నారు. వారికి చూపు ఇచ్చేందుకు ప్రతిఒక్కరూ నేత్రదానం చేసి వారి పాలిట దైవంగా నిలవాలని కోరారు. నేత్రదానంతో ఎంతో మందికి మేలు చేసిన వారవుతారని చెప్పారు. నేత్రదానం చేసి ఇరుజీవితాల్లో వెలుగులు నింపాలని చెప్పారు. కొంతమంది పుట్టుకతో, మరి కొంతమంది ప్రమాదాల్లో కంటి చూపును కోల్పోతున్నారన్నారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్మన్ గఫార్ నేత్రదానం హామీ పత్రాలపై సంతకాలు చేసి నేత్రదానానికి అంగీకారం తెలపటం ఎంతో గొప్ప విషయమన్నారు. వారిని ఆదర్శంగా తీసుకోవాలని సూపరింటెండెంట్ కోరారు. కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి వైద్యులు యోషితారెడ్డి, చంద్రష్, కంటి వైద్య నిపుణులు సృజనకుమారి తదితరులు పాల్గొన్నారు.

జేసీ ఆదేశాలను అమలుచేయాలి

తాళ్లూరు, సెప్టెంబరు 5: చింతపాలెం గ్రామ భూముల విషయంలో జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ ఆదేశాలను అమలు చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు తహసీల్దార్‌కు విన్నవించారు. గురువారం సాయంత్రం ఆయన స్థానిక తహసీల్దార్‌తో మాట్లాడారు. చింతలపాలెం గ్రామంలో 60 ఎకరాల భూమిని అగ్రవర్ణాలు ఆక్రమించి సాగు చేసుకుంటున్నారని చెప్పారు. అయితే, భూమి లేని నిరుపేద ఎస్సీ, ఎస్టీలు పది ఎకరాలు సాగు చేసుకుంటుండగా వారిపై రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకునేందుకు యత్నించటం ఎంత వరకు న్యాయమన్నారు. ఇటీవల ఎస్సీ, ఎస్టీలు సాగు చేసుకుంటున్న పంటను ధ్వంసం చేయగా, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా కేసు నమోదు చేయాలన్నారు. ఈ విషయాన్ని జేసీ దృష్టికి తీసుకెళ్లగా గ్రామంలో ఆక్రమణల్లో ఉన్న భూములన్నింటిని గుర్తించాలని ఆదేశించారని చెప్పారు. ఇంతవరకు పట్టించుకోకపోవడం సబబు కాదన్నారు.

తహసీల్దార్ సింగారావు మాట్లాడుతూ జేసీ ఆదేశానుసా రం గ్రామంలో ఆక్రమిత భూముల్లో నిషేధిత బోర్డులు ఏర్పాటుచేస్తామని చెప్పారు. సమావేశంలో జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు దారా అంజయ్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి అపన పర్తి ఆదామ్ మాదిగ, సీనియర్ అసిస్టెంట్ పీఎస్ఆర్ మూర్తి, వీఆర్వో రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

ముండ్లమూరు, సెప్టెంబరు 5: రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. ఈఘటన గురువారం మండలంలోని రమణారెడ్డిపాలెం, వేముల గ్రామాల మధ్య చోటుచేసుకొంది. ఎదురెదురుగా ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ఈప్రమాదం జరిగింది. కురిచేడు మండలం దేకనకొండ గ్రామానికి చెందిన ఎర్రగుంట్ల అంకారావు తన అత్తగారి ఊరైన మండలంలోని ఈదర గ్రామానికి వెళ్ళి భార్య, పిల్లలను స్వగ్రామానికి తీసుకెళుతున్నారు.

ఈక్రమంలో రమణారెడ్డి పాలెం గ్రామానికి చెందిన రాగిపూడి దిబ్బయ్య వేముల నుంచి స్వగ్రామానికి వెళుతుండగా ఎదురెదురుగా ద్విచక్ర వాహనాలు ఢీకొన టంతో వారిద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆ దారిన వెళ్తున్న వారు చూసి 108కు ఫోన్ చేయగా, వారువచ్చి క్షతగాత్రులను దర్శి ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు.

పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలి

దొనకొండ, సెప్టెంబరు 5: గర్భిణులు, బాలింతలు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుభాషిణి తెలిపారు. ఆరవళ్లిపాడు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం జరిగిన పోషకాహార మాసోత్సవంలో ఆమె మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో సరఫరా చేసే పదార్థాలను తీసుకోవాలన్నారు. అనంతరం పిల్లల బరువును పరిశీలించి తక్కువ బరువు ఉన్న పిల్లల తల్లులకు అవగాహన కల్పించారు.

నేడు రాజంపల్లిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

దర్శి, సెప్టెంబరు 5: మండలంలోని రాజంపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ ఎస్‌ఏ కరీమ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

రైల్వే క్రాసింగ్ దగ్గర ఓవర్‌గ్రిడ్ పనుల్లో భాగంగా విద్యుత్ లైన్లు మారుస్తున్నందున సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. రాజంపల్లి పరిధిలోని గ్రామాల పజలు ఈవిషయాన్ని గుర్తించాలని కోరారు.

నిరుపయోగంగా ముండ్లమూరు బస్‌స్టేషన్

» చిల్లచెట్లతో మూసుకుపోయిన వైనం
» పట్టించుకోని అధికారులు


చిల్ల చెట్లతో మూసుకుపోయిన బస్‌స్టేషన్

ముండ్లమూరు, సెప్టెంబరు 5: ముండ్లమూరులోని ఆర్టీసీ బస్ స్టేషన్ నిరుప యోగంగా మారింది. ప్రాంగణమంతా చిల్లచెట్లతో నిండిపోయింది. పట్టించుకోవాల్సిన ఆర్టీసీ అధికారులు కన్నెత్తి కూడా చూడటం లేదు. లక్షలాది రూపాయలతో నిర్మించిన బస్ స్టేషన్ కొన్ని సంవత్సరాలుగా వృథాగా ఉంది. 1989లో మండల వ్యవస్థ ఏర్పడిన మరుసటి సంవత్సరమే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండల కేంద్రంలో బస్ స్టేషన్‌ను నిర్మించాలని నిర్ణయించింది. ఆ లక్ష్యంతోనే బస్ స్టేషన్ నిర్మించారు. దశాబ్దకాలంపాటు బస్ స్టేషన్‌కు బస్సులు వస్తూ పోతుండేవి. క్రమేపీ బస్ స్టేషన్‌కు బస్సులు రాకపోవటం నిరుపయోగంగా మారింది. ఒకప్పుడు మండల కేంద్రానికి సుదూరంగా నిర్మించారనే సాకుతూ అద్దంకి - దర్శి నుంచి వచ్చే బస్సులు బస్టాండ్‌లోకి రాకుండానే ముండ్లమూరు గ్రామంలోని బస్టాండ్‌లో బస్సులు తిప్పుకొని వెళ్ళేవారు. ప్రస్తుతం ప్రభుత్వ కార్యాలయాల సమీపంలోనే బస్ స్టేషన్ ఉంది. అయినా అధికారులు పట్టించుకోవడంలేదు. మండల కేంద్రానికి దాదాపు 40 గ్రామాల ప్రజలు నిత్యం పనులపై వస్తుంటారు. అలాంటి ది బస్టాండ్ నిరుపయోగంగా ఉండటంతో అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారింది.

ఇప్పటికైనా సంబంధిత అధికారు లు స్పందించి నిరుపయోగంగా ఉన్న బస్సు స్టేషన్‌ను వాడుకలోకి తీసుకువచ్చి అద్దంకి, దర్శి, పొందిలి, ఈదర, మారెళ్ళ వైపు నుంచి వచ్చే బస్సులు స్టేషన్‌లోకి వచ్చే విధంగా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.






కొల్లూరు: వరద నీటిలో చిక్కుకుని దెబ్బతింటున్న మామిడి మొక్కలు

వీడిన వరద.. ఇళ్లకు జనం

కృష్ణమ్మ కన్నెర్ర నుంచి ప్రజలు కోలుకుంటున్నారు. ముంపు నుంచి లంకలు, తీర ప్రాంత గ్రామాలు తేరుకుంటున్నాయి. వరదలతో ఇతర ప్రాంతాల్లో ఆశ్రయం పొందిన వారు ఇళ్లకు చేరుకుంటున్నారు. పేరుకుపోయిన బురద, కోల్పోయిన ఆస్తులను చూసి కన్నీటి పర్యంతమవుతున్నారు. కృష్ణమ్మ బీభత్సంతో అపారనష్టం నెలకొంది. సర్వం కోల్పోయిన బాధితులు సాయం కోసం ఎదురుచూస్తున్నారు. నష్టాల అంచనాలకు ప్రత్యేక బృందాలను ప్రభుత్వం రంగంలోకి దింపింది. పంటలు, ఆస్తుల పరిశీలనలో ఆయా బృందాలు నిమగ్నమయ్యాయి. బాపట్ల, గుంటూరు జిల్లాల్లో కేవలం వరి పంట ఒక్కటే 1,88,363 ఎకరాల్లో దెబ్బతిందని అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. అంచనాలకు అందని విధంగా లంక గ్రామాలు భారీ నష్టాన్ని చవిచూశాయి. కొన్ని లోతట్టు ప్రాంతాలు వరద ముంపులోనే ఉన్నాయి. ఆ ప్రాంతాల్లోని ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామాలన్నీ చెత్తా చెదారాలతో నిండిపోగా పారిశుధ్య కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.

- తేరుకుంటున్న లంక గ్రామాలు
- నష్టంపై అంచనాల్లో ప్రత్యేక బృందాలు
- రూ.వెయ్యి కోట్లకుపైగానే పంటలు కృష్ణార్పణం
- ముంపు ప్రాంతాల్లో పారిశుధ్య పనులు ప్రారంభం
- వాణిజ్య పంటలు ఒక్క ఎకరా దక్కదని రైతన్న ఆవేదన
- సర్వం కోల్పోయిన బాధితులు సాయం కోసం ఎదురుచూపు


రేపల్లె: వెల్లటూరు సమీపంలో వరద తాకిడికి కుళ్లిపోయిన పసుపు దుంపలను చూపెడుతున్న రైతు

రేపల్లె/ తెనాలి, బాపట్ల, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): వరద ముంపు బారిన పడిన గ్రామాలు ఇప్పుడిప్పుడే తేరుకుంటున్నాయి. కృష్ణమ్మ కరుణించటంతో వరద తగ్గుముఖం పట్టింది. తీర ప్రాంత వాసులు కొంతమేర భయాన్ని వీడి ముప్పు నుంచి బయటపడ్డ గ్రామాల్లోకి పయనమవుతున్నారు. కృష్ణమ్మ మహోగ్రంతో అతలాకుతలమైన లంక గ్రామాలు ఇప్పుడిప్పుడే వరద ముంపు నుంచి బయట పడుతున్నాయి. కృష్ణమ్మ కన్నెర్రతో ఐదు రోజులుగా నీటిలో మునిగిపోయిన గృహాలను చూసుకునేందుకు ప్రజలు గురువారం తరలివచ్చారు. కరకట్టవెంబడి ఉన్న గ్రామాల్లోని ప్రజలు సామగ్రిని తీసుకుని గృహాలకు పయనమయ్యారు. గృహాలు కోల్పోవటంతో ఎక్కడ ఉండాలా అని ఆలోచనలో పడ్డారు. గురువారం ఉదయం బాపట్ల, కొల్లూరు, రేపల్లె మండలాల్లో కురిసిన వర్షం ఆయా గ్రామాల ప్రజలను ఆందోళనకు గురిచేసింది. అయితే కొద్దిసేపటికే ఐదు రోజులుగా మాయమైన ఎండ జాడ కానరావడంతో ఊపిరి పీల్చుకున్నారు. వరద వీడటంతో చోటుచేసుకున్న నష్టం వెలుగు చూస్తోంది. ప్రభుత్వ, ప్రజల ఆస్తులు భారీగా దెబ్బతిన్నాయి. లంక గ్రామాల్లో రహదారులు చాలా చోట్ల వరద ఉధృతికి కోతకు గురయ్యాయి. వరద పంటలతో పాటుగా గృహాల మీద నుంచి ప్రవహించడంతో కనివినీ ఎరుగని రీతిలో ప్రజలు నష్టపోయారు. సన్న చిన్నకారు కూలీ చేసుకునే కుటుంబాలకు చెందిన పూరి గుడిసెలు నేల కొరగటంతో కన్నీటిపర్యంతమయ్యారు. వరద వల్ల కొట్టుకు వచ్చిన వ్యర్థాలన్నీ ఆయా గ్రామాలు, లంకల్లోని రోడ్లపైన దర్శనమిస్తున్నాయి. డ్రిప్‌పైపులతో పాటు తాడి చెట్లు, అరటి చెట్లు రహదారుల వెంట పొలాల్లో దర్శనమిస్తున్నాయి. వీటన్నింటిని తొలగించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన పారిశుధ్య సిబ్బంది సరిపోవడం లేదు. వాణిజ్య పంటలు ఉరకెత్తిపోయి రూపురేఖలు కోల్పోతున్నాయి. అరటి తమలపాకు, బొప్పాయి, పసుపు, కంద పంటలలో వరద నీరు ఇంకా బయటకు వెళ్లలేదు. ఆయా తోటల్లో నీరు బయటకు వెళ్లాలంటే రహదారులకు గండి కొట్టాల్సిందేనని రైతులు పేర్కొంటున్నారు. లంకల్లో ఉద్యాన పంటలు ఏమీ మిగలలేదు. చేతికందివచ్చే దశలో ఉన్న పంటలు కూడా నీటిపాలయ్యాయి. మొత్తం మీద రూ.వెయ్యికోట్లపైనే పంటల నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా. నష్టం అంచనాలు తేలితే ఇది రెట్టింపు ఉంటుందనేది రైతుల వాదన. ప్రకాశం బ్యారేజి దిగువున కేవలం రెండు మండలాల్లో ఉద్యాన పంటల నష్టం అంచనా వేస్తేనే రూ.100 కోట్లపైన ఉందంటే, బ్యారేజి ఎగువున, దిగువునున్న మిగిలిన మండలాల్లో లెక్కకడితే దీనికి మూడురెట్లు పెరగొచ్చనేది అంచనా. బాపట్ల, గుంటూరు జిల్లాల్లో కేవలం వరి ఒక్కటే 1,88,363 ఎకరాల్లో దెబ్బతిందని అంచనా వేశారు. కొల్లూరు, భట్టిప్రోలు మండలాల్లో అరటి, కంద, పసుపు, తమలపాకు, జామ తోటలు మొత్తం 8,535 ఎకరాల్లో దెబ్బతిన్నట్టు ప్రాథమిక అంచనా. వాణిజ్య పంటలు 90 శాతం వరకు పెట్టుబడులు పెట్టేసి, దిగుబడి కోసం ఎదురుచూస్తుంటే, వరికి కూడా సగంపైనే పెట్టుబడులు పెట్టేశారు. కరకట్ట వెంబడి ఉన్న పెనుమూడి, మైనేనివారిపాలెం, లంకేవానిదిబ్బ ఎస్టీ కాలనీ పూర్తిగా గృహాలు దెబ్బతిన్నాయి. మోర్తోటముక్తేశ్వరస్వామి దేవాలయం వరద తాకిడికి ముందుభాగమంతా కొట్టుకుపోయి ముఖమండపం దెబ్బతింది. రేపల్లె మండల పరిధిలోని పెనుమూడి పల్లెపాలెం, రావిఅనంతవరం, వేణుగోపాలస్వామిగుడి, వెల్లటూరు లంకగ్రామాలు అరటితోటలు వరద ముంపు నుంచి బయటపడ్డాయి.

నష్టం అంచనాల్లో నిమగ్నం..

వరదలు తగ్గుముఖం పట్టి ముంపులో ఉన్న పొలాలు, ఊళ్లు బయటపడుతుండడంతో క్షేత్రస్థాయిలో నష్టం అంచనాలకు సర్వే బృందాలను ప్రభుత్వం రంగంలోకి దించింది. ఆస్తులు, పంటలకు జరిగిన నష్టం అంచనాల గణనకు ప్రత్యేక బృందాలు శాఖల వారీగా రంగంలోకి దిగాయి. ఇళ్లలో జరిగిన నష్టానికి సంబంధించి రెవెన్యూ యంత్రాంగం ఇంటింటికి తిరిగి లెక్కలు వేస్తుండగా, పంటలను వ్యవసాయ, ఉద్యానశాఖలు సేకరిస్తున్నాయి. బాపట్ల జిల్లా వ్యాప్తంగా 151 గ్రామాలకు గాను 151 బృందాలు పంట నష్టం గణనకు పనిచేయనున్నాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ముంపు బారి నుంచి వ్యవసాయ, ఉద్యాన పంటలు ఇప్పుడిప్పుడే బయటపడుతున్నాయి. ఉద్యాన పంటలు ఒక్క ఎకరం కూడా దక్కవని రైతులు చెబుతుంటే, పల్లపు ప్రాంతాల్లోని వరి పంట పనికిరాకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దెబ్బతిన్న పంటలను తొలగించడానికి అదనపు ఖర్చవుతుంటే, రెండో పంట వేసుకోవడానికి మళ్ళీ పెట్టుబడి అవసరం ఉంటుంది. వేమూరు మండల పరిధిలో ఐదు రోజుల నుంచి పొలాల్లోనే నీరు ఉండటంతో వరి నాట్లు పూర్తిగా కుళ్లిపోయాయి.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి..

లంక గ్రామాలతో పాటు వరద ముంపునకు గురైన ప్రాంతాలన్నీ దాదాపుగా తేరుకోవడంతో అంటు వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య పనులపై అధికారులు దృష్టి సారించారు. వరద ప్రవాహం తగ్గిన ప్రాంతాల్లో ఇళ్ళ,రోడ్లు శుభ్రం చేసేందుకు పెద్ద ఎత్తున సిబ్బంది రంగంలోకి దిగారు. బ్లీచింగ్ పౌడర్ చల్లడంతో పాటు తాగునీటి విషయంలో పాటించాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. వైద్య ఆరోగ్య సిబ్బందిని కూడా గ్రామాల్లో మోహరించి ఇంటింటి ఆరోగ్య సర్వే కూడా చేపడుతున్నారు. పారిశుధ్య పనులపై ఫిర్యాదుల నేపథ్యంలో బాపట్ల కలెక్టర్ స్వయంగా కొల్లూరు మండలం ఆవులవారిపాలెంలో పర్యటించి సిబ్బందికి సూచనలు చేశారు.

బాబు భరోసా కోసం..

- లంక గ్రామాల్లో పర్యటించనున్న సీఎం

నిండా మునిగి.. సర్వం కోల్పోయి.. సాయం కోసం కృష్ణమ్మ వరద బాధితులు వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు. రెక్కల కష్టం, ఏళ్లుగా కూడబెట్టుకున్న ఆస్తులతో పాటు తిండి గింజలు, నిత్యావసరాలను కృష్ణమ్మ మింగేయగా కట్టుబట్టలతో నిరాశ్రయులైనవారు ఎందరో. ఇలాంటి వారందరూ మళ్లీ బతికి బట్టకట్టాలంటే ప్రభుత్వ సాయం తప్పనిసరి. కృష్ణా తీరంలో వరదలకు పంటలు, ఊళ్లకు ఊళ్ళు మునిగిపోయిన నేపథ్యంలో బాధితులకు భరోసా ఇచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు లంక గ్రామాల పర్యటనకు రానున్నారు. పర్యటన సందర్భంగా సాయం ప్రకటించే అవకాశం ఉంది. అయితే నిండా మునిగిన తమకు ఉదారంగా సాయం చేయాలని చంద్రబాబును బాధితులు వేడుకుంటున్నారు. రెండో పంట వేయడానికి ప్రోత్సాహం అవసరమని, లేకుంటే మళ్లీ సాగు చేపట్టలేమని కన్నీటి పర్యంతమవుతున్నారు. సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలిన వారిని ఆదుకోవాలని కోరుతున్నారు. చేతికంది వచ్చిన పంటలతో పాటు ఇప్పటికే వేలల్లో పెట్టుబడితో వేసిన పంటలు దక్కలేదని, ఈ పరిస్థితుల్లో పెట్టుబడితో పాటు రాయితీ కావాలంటున్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు సబ్సిడీపై ఇస్తే మళ్లీ పంట వేయగలుగుతామని ఉమ్మడి గుంటూరు జిల్లాలోని బాధిత రైతులు వేడుకుంటున్నారు.

అధైర్యపడకండి.. ఆదుకుంటాం

- రైతులతో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని

ఊహించని భారీ విపత్తు.. భారీ నష్టం వాటిల్లింది. భారీ పెట్టుబడి పెట్టి, పంట చేతికందే దశలో నీటిపాలైంది.. అధైర్యపడొద్దు.. ఆదుకుంటాం.. అని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ రైతులకు హామీ ఇచ్చారు. గురువారం కొల్లిపర, మండలంలో ఆయన పర్యటించారు. వరదకు దెబ్బతిన్న పసుపు, అరటి, కంద, నిమ్మ, కూరగాయల పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడి నష్టం గురించి తెలుసుకున్నారు. జరిగిన నష్టానికి సంబంధించి కేంద్రం నుంచి సాయం అందించేందుకు కృషి చేస్తానని రైతులకు భరోసా ఇచ్చారు. పంట నష్టంతోపాటు, విత్తనాలు, ఎరువులు సబ్సిడీపై అందించేందుకు కేంద్ర సాయాన్ని కోరతానన్నారు.


రేపల్లె : పెనుమూడి పల్లెపాలెంలో గృహం పూర్తిగా వరదలో కొట్టుకుపోవటంతో రోడ్డుపైనే జీవనం సాగిస్తున్న కుటుంబం


రేపల్లె మండలం రావిఅనంతవరం సమీపంలో వరద తాకిడికి మాడిపోయిన బొప్పాయితోట


భట్టిప్రోలు మండలం ఓలేరు సమీపంలో నీటి ప్రవాహానికి మాడిపోయిన కాకర, బీర, సొరపాదులు


రేపల్లె: వరద పోటు కారణంగా చిద్రమైన మోర్తోట ముక్తేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం


కొల్లూరు: వరద ఉధృతికి విత్తనంతో సహా బయటపడ్డ పసుపు పైరు


కొల్లూరు: పసుపు పైరును వీడని వరద ముంపు


కొల్లిపర: వల్లభాపురంలో వరదకు పసుపు దెబ్బతిందని కేంద్ర మంత్రి పెమ్మసాని, మాజీ మంత్రి ఆలపాటికి తెలుపుతున్న రైతులు


సీఎం రిలీఫ్ ఫండ్‌కి రూ. కోటి విరాళం అందజేస్తున్న కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్


కొల్లూరు: వరద ఉధృతికి కోతకు గురైన రహదారి


కొల్లూరు: వరద ఉధృతికి నేలవాలిన కంద పైరు

నేడు వేమూరుకు చంద్రబాబు?

వేమూరు: కృష్ణానది పరివాహక లంక గ్రామాల్లో పర్యటించి వరద బాధితులను పరామర్శించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శుక్రవారం వేమూరు నియోజకవర్గానికి రానున్నట్లు సమాచారం. ముఖ్యమంత్రి గురువారం వస్తారని తొలుత భావించిన అధికారులు వేమూరు మార్కెట్ యార్డు సమీపంలో హెలీప్యాడ్‌పై దిగేందుకు ఏర్పాట్లు చేశారు. అయితే వాతావరణం అనుకూలించని కారణంగా ముఖ్యమంత్రి పర్యటన వాయిదా పడింది. అయితే శుక్రవారం చంద్రబాబు వస్తారన్న ఉద్దేశంతో వేమూరులోని హెలీప్యాడ్ వద్ద మార్కింగ్ చేసి సమీపంలో అధికారులు జంగిల్ క్లియరెన్స్ చర్యలు చేపట్టారు. కొల్లూరు, భట్టిప్రోలు మండలాల పరిధిలోని లంక గ్రామాల్లో నీట మునిగిన పైర్లను పరిశీలించి, బాధిత కుటుంబాలను చంద్రబాబు పరామర్శించనున్నారు. అనంతరం రాత్రికి వేమూరులో బస చేసి శనివారం ఉదయం రేపల్లె పర్యటనకు వెళ్లే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.


రేపల్లె: రావిఅనంతవరంలో వరద సమయంలో నాడు నీటమునిగిన వేణుగోపాలస్వామిగుడి


నేడు వరద తగ్గటంతో బయటపడ్డ వేణుగోపాలస్వామి గుడి


వేమూరులో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్


వెల్లటూరు లంకగ్రామాలకు వెళ్ళే ప్రధాన రహదారి నాడు జలమయం


వరద తగ్గటంతో బయటపడిన వెల్లటూరు లంక గ్రామాలకు వెళ్ళే రహదారి


కొల్లూరు: రావిఅనంతవరంలో నాడు వరదనీటిలో నానుతున్న అరటితోట


నేడు వరద ఉధృతి తగ్గటంతో బయటపడ్డ అరటితోట

అత్యుత్తమమైనది ఉపాధ్యాయ వృత్తి

- గురు పూజోత్సవంలో ఎంపీ కృష్ణప్రసాద్

బాపట్ల, సెప్టెంబరు 5: అన్ని వృత్తులలోకెల్లా ఉపాధ్యాయవృత్తి అత్యుత్తమైనదని ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ తెలిపారు. స్థానిక అన్నం సతీష్ ప్రభాకర్ కాపుకల్యాణ మండపంలో గురువారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డుల పంపిణీ చేసి సత్కరించారు. జిల్లా విద్యాశాఖాధికారి కె.నారాయణరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీ మాట్లాడుతూ ఉపాధ్యాయ కుటుంబం నుంచి వచ్చిన తనకు ఆ వృత్తి గురించి పూర్తి స్థాయిలో అవగాహన ఉందన్నారు. చివరి బెంచీలో ఉండే విద్యార్థి గురించి పట్టించుకుని, వారికి చదువు చెప్పి ఉన్నతంగా తీర్చిదిద్దే గురువులు ఉత్తములన్నారు. చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం.కొండయ్య మాట్లాడుతూ గత వైసీపీ పాలకులు విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేశారన్నారు. కార్పొరేట్ సంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు పనిచేయాలన్నారు. తల్లిదండ్రుల తర్వాత పిల్లల బాధ్యత ఎక్కువగా తీసుకుని వారిని సన్మార్గంలో నడిపించేది ఉపాధ్యాయులేనన్నారు. పిల్లలు చెడు అలవాట్లకు గురికాకుండా మంచి మార్గంలో నడిపించాలన్నారు. కార్యక్రమంలో డీఆర్వో సి.హెచ్.సత్తిబాబు, డిప్యూటీ డీఈవోలు జి.వెంకటేశ్వర్లు, నజ్మాఖాతూన్, ఎంఈవోలు ఎస్.నిరంజన్, ప్రసాదరావు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.


జ్యోతిప్రజ్వలన చేస్తున్న బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్, చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం.కొండయ్య తదితరులు

చీటింగ్ కేసు.. నకిలీ నోట్లు గుర్తింపు

- నిందితుల నుంచి 19 లక్షల కరెన్సీ స్వాధీనం

చీరాలటౌన్, సెప్టెంబరు 5: ఓ చీటింగ్ కేసులో నిందితులను విచారించగా నకిలీ నోట్ల వ్యవహారం వెలుగుచూసింది. చీరాల మండలం ఈపూరుపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించి గురువారం డీఎస్పీ జగదీష్‌నాయక్ తెలిపిన వివరాలు.. వేటపాలెం మండలం పుల్లరిపాలెం పంచాయతీ కొత్తరెడ్డిపాలేనికి చెందిన సూరిన పోలిరెడ్డి పదో తరగతి పూర్తిచేసి ఆటో నడుపుకుంటున్నాడు. జూన్ 12న ఓ నంబరు నుంచి ఫోన్ చేసిన గుర్తు తెలియని వ్యక్తులు చీరాల ఐటీసీ కంపెనీలో ఉద్యోగాలు ఇప్పిస్తామని, అందుకు ముందుగా రూ.1.50 లక్షలు చెల్లించాలని పోలిరెడ్డికి తెలిపారు. ఇది నిజమేనని నమ్మిన అతడు అదే రోజు చీరాల మండలం వాడరేవు పంచాయతీ వైఎస్సార్‌కాలనీలోని రాగిరి శివమల్లికార్జున్, పాలపర్తి సాయి, బెల్లంకొండ రాము దగ్గరకు వెళ్లాడు. వారు అతడ్ని ఓ ఇంట్లో తీసుకెళ్లి నగదు తీసుకున్నారు. ఈలోగా మరో ఇద్దరు పోలీసుల్లా లోనికి వచ్చి అక్కడ ఉన్న వారందరినీ బెదిరించి దొంగ నోట్లు మారుస్తున్నారా అంటూ పోలిరెడ్డిని కొట్టి నగదు తీసుకుని వెళ్లిపోయారు. ఈ ఘటనపై పోలిరెడ్డి ఈపూరుపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసిన సీఐ సత్యనారాయణ, ఎస్ఐ శివకుమార్ వైఎస్సార్ కాలనీకి చెందిన ముగ్గురితోపాటు నెల్లూరుకు చెందిన గుత్తి భరత్‌ను అరెస్టు చేశారు. ఈ క్రమంలో వారిని విచారించగా వారి వద్ద రూ.19 లక్షల నకిలీ కరెన్సీ నోట్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. కేసుకు సంబంధించిన నగదులో రూ.లక్ష రికవరీ చేసినట్లు డీఎస్పీ తెలిపారు. ఈ కేసులో వెదుళ్లపల్లికి చెందిన పోలా హరీష్, కరీంనగర్‌కు చెందిన కౌశిక్‌లు పరారీలో ఉన్నట్లు డీఎస్పీ తెలిపారు. కేసును చేదించిన సిబ్బందిని ఎస్పీ తుషార్‌డూడీ ప్రత్యేకంగా అభినందించినట్లు తెలిపారు.



నకిలీ కరెన్సీ వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ జగదీష్ నాయక్



వరద బాధితుల కోసం ఎమ్మెల్యే ఏలూరికి విరాళాలు అందజేసిన యద్దనపూడి మండల నేతలు

వరద బాధితులకు విరాళాలు

- ఏలూరి పిలుపుతో ముందుకొస్తున్న దాతలు

పర్చూరు, సెప్టెంబరు 5 :విజయవాడలో వరద సహాయక చర్యలు శరవేగంగా చేపడుతున్నామని, బాధితులకు అక్కడ ఎలాంటి కష్టం రాకుండా ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. గురువారం విజయవాడలో ఏలూరిని కలసిన స్థానిక నేతలతో ఆయన మాట్లాడారు. వరద బాధితుల సహాయార్థం దాతలు స్పందిస్తున్న తీరు మరువలేనిదన్నారు. బాధితులను ఆదుకునేందుకు పెద్ద ఎత్తున దాతలు ముందుకు రావాలని ఏలూరి విజ్ఞప్తి చేశారు. ప్రజలను కష్టం నుంచి గట్టెక్కించేందుకు చంద్రబాబు సారథ్యంలో అందరూ రేయింబవళ్లు పనిచేస్తున్నామన్నారు. ఎవరైౖ అధైర్యపడవద్దని, ప్రతి కుటుంబానికీ ప్రభుత్వం అండగా ఉంటుందని ఏలూరి బాధితులకు చెప్పారు.

విరాళాలు ఇలా

విజయవాడ వరద బాధితుల సహాయార్థం పర్చూరు నియోజకవర్గానికి చెందిన ఆయా గ్రామాల నేతలు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు విరాళాలను అందజేశారు. యద్దనపూడి మండలానికి చెందిన నాయకులు రూ.2,05,000లక్షలు ఏలూరికి అందజేసి దాతృత్వం చాటుకున్నారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి ఉన్నారు.

సింథైట్ రూ.10లక్షల సాయం

మేదరమెట్ల, సెప్టెంబరు 5 : ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన వరద బాధితుల సహాయార్థం మేదరమెట్లకు చెందిన సింథైట్ ఫ్యాక్టరీ యాజమాన్యం రూ.10లక్షల చెక్కును కలెక్టర్ వెంకటమురళికి అందజేశారు. గురువారం సింథైట్ ఫ్యాక్టరీ హెచ్ఆర్ జనరల్ మేనేజర్ సలామ్ చెక్కును అందజేశారు.



కలెక్టర్ వెంకటమురళికి రూ.10లక్షల చెక్కును అందజేస్తున్న హెచ్ఆర్ మేనేజర్ సలామ్

సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి

- రోడ్డు ప్రమాదంలో గాయపడి కోమాలోకి
- మానవతాదృక్పథంతో అవయవాలు ప్రభుత్వానికి అందజేత
- కొమ్మినేనివారిపాలెంలో అలుముకొన్న విషాదఛాయలు

బల్లికురవ, సెప్టెంబరు 5 : మండలంలోని కొమ్మినేనివారిపాలెం గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ యువ ఉద్యోగి వెల్లలచెరువు చంద్రశేఖర్ (36) తమిళనాడులో రోడ్డు ప్రమాదానికి గురై వారం రోజులుగా మృత్యువుతో పోరాడి బుధవారం మధ్యాహ్నం మృతి చెందారు. గత నెల 28వ తేదీన తన ఇంటి నుంచి దేవాలయానికి బైకుపై వెళుతుండగా ఎదురుగా వస్తున్న బైకు ఢీకొని చంద్రశేఖర్ తలకు బలమైన గాయం అయింది. వెంటనే వారి బంధువులు తమిళనాడులోని సూపర్ స్పెషాలిటీ వైద్యశాలకు తరలించి చికిత్సను అందించారు. తలకు సర్జరీ చేసినప్పటికీ అతడు కోమాలోకి వెళ్లారు. దీంతో ఉద్యోగి కుటుంబ సభ్యులు మానవతాదృక్పథంతో చంద్రశేఖర్ శరీర అవయవాలను తమిళనాడు ప్రభుత్వానికి డోనేట్ చేశారు. గుండె, కళ్లు, కిడ్నీ ఇతర అవయవాలను అందజేశారు. మృతదేహాన్ని స్వగ్రామం కొమ్మినేనివారిపాలెం గ్రామానికి గురువారం తీసుకు వచ్చి అంత్యక్రియలు నిర్వహించారు. చంద్రశేఖర్ ఆరేళ్ల నుంచి ఉద్యోగం చేస్తున్నారు. అతనికి భార్య, ఇద్దరు కుమార్తెలున్నారు.చంద్రశేఖర్ మృతితో గ్రామంలో విషాదచాయలు అలముకున్నాయి.



చంద్రశేఖర్ (ఫైల్)



విక్రయ కేంద్రాలలో సిద్ధంగా ఉన్న వినాయక విగ్రహాలు



వినాయక చవితికి వాన భయం

- అమ్మకందారుల గుండెల్లో గుబులు
- పెరిగిన ధరలు
- 30 శాతం ఇంకా వెళ్లని విగ్రహాలు
- వరద బాధితులకు సాయం చేద్దామని కొందరు పండుగకు దూరం

అద్దంకి, సెప్టెంబరు 5 : వినాయక చవితి రానేవచ్చింది. శనివారం నిర్వహించే పండుగకు విగ్రహాల అమ్మకాలు మందకొడిగా సాగుతున్నాయి. 30 శాతం కూడా బుకింగ్ కాలేదు. అద్దంకి పట్టణంలోని రామ్‌నగర్, రాజీవ్‌కాలనీ సమీపాలలో నామ్ రోడ్డు వెంబడి మూడు చోట్ల సుమారు 400 విగ్రహాల వరకు తయారు చేసి అమ్మకాలకు సిద్ధంగా ఉంచారు. వీటిలో గురువారం రాత్రి వరకు సుమారు 100 విగ్రహాలకు పైగానే మిగిలి ఉన్నాయి. గతంలో ఎప్పుడూ ఈ పరిస్థితి లేదని, మూడు రోజుల ముందుగానే అన్ని విగ్రహాలకు బుకింగ్ పూర్తయి, అడ్వాన్స్‌లు కూడా ఇచ్చే వారని అమ్మకం దారులు అంటున్నారు. ఇటీవల వరకు భారీ వర్షాలు కురవడంతో పాటు గురువారం నుంచి మరలా తుఫాన్ ప్రభావంతో వర్షాలు పడే అవకాశం ఉందన్న హెచ్చరికతో విగ్రహాల కొనుగోలుకు నిర్వాహకులు వెనుకడుగు వేస్తున్నారు. ఒక వేళ వర్షాలు తేకపోతే అప్పటికప్పుడు కొనుగోలు చేసుకోవచ్చనే అభిప్రాయంతో ఉన్నట్లు సమాచారం. దీంతో అమ్మకందారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. వరదలు విజయవాడతో పాటు బాపట్ల, గుంటూరు జిల్లాలలోని పలు ప్రాంతాలు బాగా దెబ్బ తినటంతో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే ఖర్చును వరద ప్రాంత ప్రజల సహాయం అందించవచ్చనే అభిప్రాయం తో మరికొందరు చవితి పండుగను విమరించుకుంటున్నట్లు తెలిసింది. వినాయక విగ్రహాల ధరలు విషయానికి వస్తే గత ఏడాది కంటే 10శాతం మేర పెరిగాయి. విగ్రహాలు అమ్మకాలు జరగకుండా మిగిలి పోవడంతో ధరలు మరింత తగ్గించి అమ్మకాలు జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. అదే సమయంలో వినాయక విగ్రహాల ఏర్పాటు చేసే పందిళ్ల వద్ద టెంట్‌లకు ఎక్కువ డిమాండ్ వచ్చింది. వర్షాల నేపథ్యంలో అత్యధిక శాతం నిర్వాహకులు వాటర్ ప్రూఫ్ టెంట్‌లు వేసేందుకు సిద్ధంఅవుతుండడంతో కొరత ఏర్పడింది.

తాటాకు పందిళ్లు సిద్ధం

మార్టూరు : వినాయకచవితి పండుగకు తాటాకు పందిళ్లను భక్తులు సిద్ధం చేస్తున్నారు. యువకులు చందాలను వసూలు చేసి, ఉత్సాహంగా వినాయకచవితి పండుగను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు మార్టూరు సెంటర్లో ఏటా రాజస్థాన్‌కు చెందిన కార్మికులు వినాయకుని బొమ్మలను తయారు చేస్తారు. అందులో భాగంగా ఈ ఏడాది కూడా సుమారు 80 బొమ్మలను తయారు చేశారు. బొమ్మలకు డిమాండ్ రాగా, కొందరు గుంటూరు నుంచి బొమ్మలను కొనుగోలు చేసి తీసుకొస్తున్నారు. ఒక్కో బొమ్మ రూ.65వేల వరకూ ఉన్నట్లు చెప్తున్నారు.

ఊరట

ఇళ్ల పెండింగ్ బిల్లులకు మోక్షం

రూ.50కోట్లు విడుదల చేయనున్న ప్రభుత్వం

2016 నుంచి పక్కాగృహాల బిల్లులను పెండింగ్‌లో పెట్టిన గత ప్రభుత్వం

అర్ధంతరంగా నిలిచిపోయిన నిర్మాణాలు

కొందరు అప్పులు చేసి పూర్తిచేశారు

పూర్తిస్థాయిలో బిల్లులు చెల్లించేందుకు చర్యలు చేపట్టిన కూటమి ప్రభుత్వం

ఇళ్ల లబ్ధిదారులకు ఊరటనిచ్చే విషయం. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా బిల్లులు అందక నిలిచిపోయిన ఇంటి నిర్మాణాలను పూర్తి చేసుకునేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమైంది. ఆర్థిక సహాయం అందించే దిశగా చర్యలు చేపట్టింది. అప్పట్లో ఉన్న పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించనుంది. అందుకోసం అవసరమైన చర్యలను ఇప్పటికే చేపట్టింది. ఇందుక సంబంధించి గృహనిర్మాణశాఖ అధికారులు కసరత్తు ప్రారంభించారు. జిల్లాలోని లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వాస్తవ పరిస్థితిని తెలుసుకోవడంతో పాటు ఇళ్ల లెక్క కడుతున్నారు. వివరాలను ప్రత్యేక యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు. నిర్మాణం ఏ స్థాయిలో ఉందో నమోదు చేయడంతో పాటు లబ్ధిదారుని తాజా వివరాలు తీసుకుంటున్నారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో లబ్ధిదారులలో ఆశలు చిగురించాయి.



మద్దిపాడులో ఇంటి నిర్మాణాలను పరిశీలిస్తున్న అధికారులు

ఒంగోలు నగరం, సెప్టెంబరు 5: ఇళ్ల లబ్ధిదారులకు కూటమి సర్కారు తీపికబురు అందించింది. ఎట్టకేలకు ఐదేళ్ల తర్వాత పెండింగ్ బిల్లులు రాబోతున్నాయి. సొంత గూడు కట్టుకోవాలనుకున్న పేదలపై గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యధోరణి ప్రదర్శించింది. పక్కాగృహాలు మంజూరై నిర్మాణాలను ప్రారంభించుకున్న లబ్ధిదారులకు బిల్లులు చెల్లించకుండా కక్షపూరితంగా వ్యవహరించింది. దీంతో చేసేది లేక లబ్ధిదారులు నిర్మాణాలను మధ్యలోనే ఆపేశారు. కొంతమంది ఇక ప్రభుత్వంపై నమ్మకం లేక వడ్డీలకు డబ్బులు తెచ్చి ఇంటి నిర్మాణాన్ని పూర్తిచేసి అప్పుల ఊబిలో కూరుకుపోయారు. ఆ తర్వాత ఇంటి నిర్మాణాలకు బిల్లులు చెల్లించండి మహాప్రభో అంటూ గత ఐదేళ్లుగా వేడుకున్నా వైసీపీ ప్రభుత్వం కనికరించలేదు. ఏళ్లు గడుస్తున్నా బిల్లులు చెల్లించకపోవటంతో జిల్లాలో వేలాది మంది చిక్కుల్లో పడిపోయారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే పక్కా గృహాల నిర్మాణాలను పూర్తిచేయలేని లబ్ధిదారుల ఇబ్బందులను తొలగించేందుకు చర్యలు చేపట్టింది. జిల్లావ్యాప్తంగా గత ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవటంతో నిలిచిపోయిన ఇంటి నిర్మాణాల లెక్కలను తేల్చుతోంది.

టీడీపీ హయాంలో భారీగా మంజూరు

2016వ సంవత్సరం నుంచి పక్కాగృహాల నిర్మాణాలకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఆ మేరకు లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి దశల వారీగా బిల్లులు ఇచ్చింది. అయితే చాలా నిర్మాణాలు సగంలో ఉండగానే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. వస్తూనే 2014 నుంచి 2020 సంవత్సరం వరకు పక్కాగృహాల నిర్మాణం చేపట్టిన వారికి పూర్తిగా బిల్లుల చెల్లింపులను నిలిపివేసింది. దాదాపు 25వేల మంది లబ్ధిదారులు ప్రభుత్వం నుంచి బిల్లులు విడుదల కాక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. వీరిలో కొంతమంది మాత్రమే అప్పులు చేసి నిర్మాణాలను పూర్తిచేసుకున్నారు. మిగిలిన వేలాది మంది పేదలు తమ నిర్మాణాలను మధ్యలోనే ఆపేసి అద్దె ఇళ్లలో, పరజా పట్టల కింద, పాకలలో నివాసం ఉంటున్నారు. ఈ ఇబ్బందులను గుర్తించిన ప్రస్తుత ప్రభుత్వం వారి బిల్లులను చెల్లించే దిశగా ఇప్పటికే చర్యలు చేపట్టింది.

వివరాల సేకరణలో హౌసింగ్ అధికారులు

బిల్లులు అందక నిర్మాణాలను నిలిపివేసిన లబ్ధిదారుల వివరాలను గృహ నిర్మాణశాఖ ఇంజనీరింగ్ అధికారులతో సేకరించే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది. ఇందుకోసం ప్రత్యేక యాప్‌ను తయారుచేసింది. ఈ యాప్ ద్వారా బిల్లులు అందని లబ్ధిదారుల వివరాలను సేకరించి అప్‌లోడ్ చేస్తున్నారు. లబ్ధిదారు, వారు చేపట్టిన పక్కాగృహం ఏ స్థాయిలో ఉంది. వారి బ్యాంకు ఖాతా వివరాలను ప్రత్యేక యాప్ ద్వారా ప్రస్తుతం అప్‌లోడ్ చేస్తున్నారు. ఈ వివరాలను పూర్తిస్థాయిలో ఈనెల 12వతేదీలోగా అప్‌లోడ్ చేయాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందాయి. వివరాలను సేకరించిన తర్వాత బిల్లులు చెల్లించేందుకు రూ.50కోట్లకుపైనే అవసరం అవుతుందనేది గృహ నిర్మాణశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. బిల్లులు అందక నిర్మాణాలు నిలిచిపోయినవి 25వేలు ఉన్నట్లు ప్రాథమిక అంచనా. ఈ సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు.

నిర్మాణాల వేగవంతానికి చర్యలు

పక్కా గృహాలకు అదనంగా రూ.35వేలు

జిల్లాలో పక్కాగృహాల నిర్మాణాల వేగాన్ని పెంచేందుకు గృహ నిర్మాణశాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. పక్కాగృహాలు మంజూరై నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులకు ప్రభుత్వం అదనంగా మరో రూ.35వేలు అందజేయనుంది. లబ్ధిదారులకు ప్రభుత్వం యూనిట్ విలువ రూ.1.80 లక్షలు అందజేస్తుంది. లబ్ధిదారులు పొదుపు సంఘాల్లో సభ్యులుగా ఉంటే వారికి బ్యాంకుల నుంచి గృహాల నిర్మాణాలకు అదనంగా రూ.35వేలు గతంలోనే ఇప్పించారు. గత ప్రభుత్వంలోనే ఇది జరిగింది. ప్రభుత్వం ఇచ్చే యూనిట్ విలువ నామమాత్రంగా ఉండటంతో జిల్లాలో పక్కా గృహాల నిర్మాణాలు అనుకున్నంత వేగంగా జరగలేదు. ఇది గమనించిన ప్రస్తుత ప్రభుత్వం గతంలో పొదుపు సంఘాల్లో సభ్యులుగా ఉన్నవారికి రూ.35వేలు అదనంగా రుణం ఇప్పించగా, ఇప్పుడు వారికే అదనంగా మరో రూ.35వేలు రుణం అందించనున్నారు. దీంతో యూనిట్ విలువ రూ.2.50 లక్షలకు చేరనుంది. ఇలా యూనిట్ విలువ పెరగటంతో లబ్ధిదారులు గృహ నిర్మాణాలను పూర్తిచేసుకునే అవకాశం ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది. జిల్లాలో గత ప్రభుత్వం మంజూరుచేసిన పక్కాగృహాల్లో 25 వేలమంది లబ్ధిదారులు ఇంతవరకు నిర్మాణాలను ప్రారంభించనేలేదు. వీరికి మంజూరు చేసి మూడేళ్లు దాటిపోతోంది. ఇక వీరు నిర్మాణాలను చేపట్టే అవకాశం లేదని అధికారులు భావిస్తున్నారు. 21,403 మంది లబ్ధిదారులు తమ నిర్మాణాలను పూర్తిచేసుకోగా 16,066 నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయి. వీరికి ఇప్పుడు అదనంగా బ్యాంకుల నుంచి గాని, వెలుగులో అమలు జరుగుతున్న వివిధ పథకాల ద్వారా గానీ అదనంగా మరో రూ.35వేలు రుణంగా అందజేయనున్నారు.

జిల్లా గృహనిర్మాణశాఖాధికారిగా శ్రీనివాస ప్రసాద్



జిల్లా గృహ నిర్మాణశాఖాధికారిగా పెరుగు శ్రీనివాసప్రసాదు గురువారం పూర్తి అదనపు బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఆ పోస్టులో పనిచేసిన పేరయ్య కొద్దిరోజుల క్రితం ఉద్యోగ విరమణ చేశారు. దీంతో ఆ శాఖలోనే ఒంగోలు ఈఈగా పనిచేస్తున్న పెరుగు శ్రీనివాస ప్రసాద్‌కు జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారిగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఆయన గురువారం ఆ శాఖ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు.

ఆపన్నహస్తం

భారీగా సాయం అందిస్తున్న విభిన్న వర్గాలు

సీఎంను కలిసి రూ1.50 కోట్లు ఇచ్చిన మాగుంట కుటుంబం

జిల్లా నుంచి మరో లక్ష ఫుడ్ పార్శిళ్లు, వాటర్ బాటిళ్లు, ఇతర సామగ్రి

విరాళాలు, ఆహారం అందజేతకు ముందుకొస్తున్న జనం

సహాయక చర్యల పర్యవేక్షణలో మంత్రి డాక్టర్ స్వామి



సీఎం చంద్రబాబుకు చెక్కును అందజేస్తున్న ఎంపీ మాగుంట

ఒంగోలు, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): వరదలతో సర్వం కోల్పోయిన విజయవాడ బాధితులకు ఆపన్నహస్తం అందించడం కోసం జిల్లాలోని విభిన్న వర్గాల వారు ముందుకొస్తున్నారు. వరుసగా నాల్గవరోజైన గురువారం కూడా వివిధ ప్రాంతాల నుంచి భారీగా ఆహారం, మంచినీరు, ఇతర సామగ్రి విజయవాడకు పంపించారు. జిల్లా యంత్రాంగం ప్రత్యేకించి కలెక్టర్ తమీమ్ అన్సారియా చొరవ చూపుతున్నారు. క్షేత్రస్థాయి అధికారులు, వివిధ శాఖలను కదిలించడంతో వారంతా తమ వంతు సహకారం అందిస్తున్నారు. ఎవరికి వారుగా వివిధ స్వచ్ఛంద సంస్థలు, వ్యాపార, పారిశ్రామిక వర్గాల వారు కూడా అలాగే స్పందిస్తున్నారు.

బాధితులకు అండగా నిలిచారు

ఈక్రమంలో జిల్లా నుంచి గురువారం లక్షకుపైగా ఆహార పొట్లాలు, మరో లక్ష వరకు మంచినీళ్ల బాటిళ్లు, సుమారు పది వేల దుప్పట్లు ఇతరత్రా సామగ్రి విజయవాడకు తరలించారు. ఉద్యాన శాఖకు చెందిన అధికారులు చొరవ చూపి ఐదు వేల పులిహోర ప్యాకెట్లు పంపగా ఒంగోలు నగరంలోని 42 మసీదులకు చెందిన ముస్లింలు మూడు బస్సుల్లో దాదాపు 10 వేల ఆహార పొట్లాలు తీసుకెళ్లి బాధితులకు అందజేశారు. ఒంగోలులోని వివిధ బ్యాంకుల సిబ్బంది 9 వేల ఆహార ప్యాకెట్లు, పది వేల వాటర్ బాటిళ్లను పంపారు. గిద్దలూరు తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పది వేల వాటర్ బాటిళ్లను పంపారు. అలాగే వివిధ ప్రాంతాల వారు స్పందించి తగురీతిలో సహాయపడుతున్నారు. ఇక విరాళాలు కూడా అందజేస్తున్నారు.

మాగుంట కుటుంబం భారీ సాయం

ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి కుటుంబం తరఫున ఏకంగా రూ.1.50 కోట్ల భారీ సాయాన్ని వరద బాధితులకు ఇచ్చారు. ఎంపీ మాగుంటతోపాటు ఆ కుటుంబ సభ్యుడైన దివంగత మాజీ ఎంపీ సుబ్బరామిరెడ్డి అల్లుడు ఆనం శివకుమార్‌రెడ్డి గురువారం విజయవాడలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి చెక్కు అందజేశారు. అంతకు ముందు కలెక్టర్ అన్సారియా విజ్ఞప్తి మేరకు బుధవారం రూ.10లక్షలు ఇక్కడ అందించారు. బీపేటకు చెందిన దివ్యాంగులు రూ.19వేలను కలెక్టర్‌కు అందజేశారు. మార్కాపురంలోని సాయిబాలాజీ స్కూలు విద్యార్థులు రూ.22,500ను అక్కడి సబ్ కలెక్టర్‌కు అందజేయగా మరికొంతమంది నేరుగా సీఎం సహాయనిధికి పంపుతున్నారు. కొన్ని ప్రాంతాలలో విద్యార్థులు, ప్రజాసంఘాల వారు విరాళాలు సేకరించి పంపుతున్నారు. కొండపి మండలం వెన్నూరులో ఇద్దరు విద్యార్థులు తాము దాచుకున్న రూ.6440ను గ్రామ సర్పంచ్ గొర్రెపాటి సంధ్యారాణికి అందజేశారు. విజయవాడలో వరద బాధితుల సహాయక కార్యక్రమాలలో గురువారం కూడా జిల్లాకు చెందిన మంత్రి డాక్టర్ స్వామి పాల్గొన్నారు. ఆయనకు ప్రభుత్వం తరఫున కేటాయించిన జక్కంపూడి, వైఎస్సార్ కాలనీ ప్రాంతాలలో ఇంటింటికి వెళ్లి బాధిత ప్రజలకు భరోసా ఇవ్వడంతోపాటు అధికార యంత్రాంగం ద్వారా సహాయ కార్యక్రమాలను సమన్వయం చేస్తున్నారు. గురువారం 60మంది పారిశుధ్య కార్మికులు విజయవాడలో సహాయ చర్యల్లో పాల్గొన్నారు.

ఎట్టకేలకు స్వగ్రామానికి మత్స్యకారులు

చినగంజాం, సెప్టెంబరు 5 : పొట్టకూటి కోసం చేపల వేటకు వెళ్లి సముద్రంలో చిక్కుకున్న మత్స్యకారులు ఎట్టకేలకు గురువారం స్వగ్రామానికి చేరారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చొరవతో క్షేమంగా మత్సకారులు తమ ఇళ్లకు చేరుకున్నారు. మోటుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని రుద్రమాంబపురం గ్రామానికి చెందిన బసంగారి జయరామ్, కొండూరి రాముడు కాకినాడ నుండి గురువారం స్వగ్రామానికి వచ్చారు. గత నెల 23వ తేదీన చెన్నై నుంచి చేపల వేట చేసుకుంటూ విశాఖపట్నం సముద్రతీరానికి 52 నాటికల్ మైళ్ల దూరంలో ఐరన్‌బోటు ఇంజన్ దెబ్బతినడంతో వారు సముద్రంలో చిక్కుకున్నారు. బోటు ఇంజన్ మరమ్మత్తులు చేసుకొని కాకినాడ తీరానికి చేరుకోవడానికి రెండు రోజుల సమయం పట్టిందని జయరామ్ తెలిపారు. రుద్రమాంబపురానికి నేను, రాముడు మాత్రమే వచ్చామని, మాతో పాటు ఉన్న కాటంగారి బాబూరావు, ఆవల మునియ్య చెన్నై వెళ్లినట్లు తెలిపారు. వీరిద్దరితో పాటు ఉన్న మరో ఆరుగురు మత్స్యకారులు కలిసి బోటుని యాజమానికి అప్పగించేందుకు వెళ్లారని చెప్పారు. సముద్రంలో చిక్కుకున్న మమ్ములను క్షేమంగా తీరానికి చేర్చేందుకు చర్యలు చేపట్టిన హోం, రెవెన్యూ మంత్రులు వంగలపూడి అనిత, అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, అధికారులకు మత్స్యకారులు జయరామ్, రాముడులు కృతజ్ఞతలు తెలిపారు.



గురుపూజోత్సవంలో మాట్లాడుతున్న కలెక్టర్ అన్సారియా

టీచర్ల చేతుల్లోనే సమాజ భవిత

- జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వెంకాయమ్మ

ఒంగోలు(విద్య), సెప్టెంబరు 5: ఉపాధ్యాయుల చేతుల్లోనే సమాజ భవితవ్యం ఆధారపడి ఉందని, గురువే ప్రత్యక్ష దైవమని, వారి సేవలను గుర్తించి సన్మానించడం అందరి బాధ్యత అని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అన్నారు. స్థానిక కలెక్టరేట్‌లోని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో గురువారం జరిగిన గురుపూజోత్సవ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వెంకాయమ్మ మాట్లాడుతూ గురువులందరికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో గురువు పాత్ర ఎంతో కీలకమన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువుతో పాటు సంస్కారాన్ని కూడా అలవర్చి రేపటి పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలను, ఇబ్బందులను అధిగమించి నైపుణ్యాలను పెంపొందించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 62మంది హెచ్ఎంలు, టీచర్లను సన్మానించారు. ఈసందర్భంగా చిన్నారుల నృత్య ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, డీఈవో సుభద్ర, ఉపవిద్యాధికారి సుబ్బారావు, పాల్గొన్నారు.

నిండామునిగిన వేరుశనగ రైతు

- వర్షాలకు తడిసి పోయిన పంట
- కోతకు ముందే మొలకలు వచ్చిన కాయలు
- తడిసి రంగు మారిన దిగుబడి
- కాపాడుకునేందుకు రైతుల అగచాట్లు



కొత్తపట్నం ప్రాంతంలో పీకిన వేరుశనగ పైరు (ఇన్‌సెట్లో) విత్తనాల నుంచి వచ్చిన మొలకలు

కొత్తపట్నం(ఒంగోలునగరం) సెప్టెంబరు 5: ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు మండలంలోని వేరుశనగ రైతులు లబోదిబోమంటున్నారు. తీరప్రాంతంలోని ఇసుక నేలల్లో సాగు చేసిన వేరుశనగ పైరు వర్షాలకు బాగా దెబ్బ తిని పోయింది.ఈ ఏడాదిజూన్, జూలై మాసాల్లో సాగు చేసిన వేరుశనగ పంటను ఇప్పుడు రైతులు తీస్తున్నారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వానలకు కోత కోసేందుకు పీకి పొలంలో ఉన్న వేరుశనగ వానకు పూర్తిగా తడిసి పోయింది. గత వారంరోజులుగా ముసురు కమ్ముకోవటంతో పొలాల్లో ఉన్న వేరుశన పంట పూర్తిగా వానలకు తడిసి పోయింది. కొంత మంది రైతులు కాయలు కోత కోసంపొలం లోనే ఆ ర బెట్టుకున్నారు. ఇవి కూడాతడిసి పోయాయి. తడిసిపోయిన కాయలు నల్లగా రంగు మారి పోయాయి. కోత కోసిఉంచిన కాయలు వానలకు రాసిలోనే మొలకలు వేశాయి. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. వానకు తడిసి కాయలను ఆ ర బోసుకునేందుకు తగిన సౌకర్యాలు లేక పోవటంతో రైతులు పీకిన పంటను, కోసిన వేరుశనగ కాయలను పొలంలోనే ఉంచారు. మొత్తం పంట అంతా వర్షార్పణం అ య్యింది. కొత్తపట్నం మండలంలోని తీరంలో ఉన్న ఇసుక నేలల్లో రైతులు వేల ఎ క రాల్లో వేరుశనగ సాగు చేస్తున్నారు. సాగుకు స్ప్రింకర్లు అందుబాటులోకి రావటంతో ఇసుక నేలల్లో వేరుశనగ సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. కొత్తపట్నం, ఈతముక్కల, మడనూరు,రాజుపాలెం, గమళ్ళపాలెం, పాదర్తి, మోటుమాలు, పిన్నివారిపాలెం, గుండమా గ్రామాల్లోని రైతులు వేల ఎకరాల్లో వేరుశనగ సాగు చేస్తున్నారు. ప్రస్తుతం వేరుశనగ కోత దశకు చేరుకోవటంతో గత పదిరోజులుగా రైతులు వేరుశనగ పైరును పీకుతున్నారు. పీకిన పైరు కోత కోసేందుకు పొలంలోనే ఉంచారు. కొంత మంది రైతులు కాయలు కోసి పొలంలోనే రాసులుగా పోశారు. ఈ దశలో వర్షం కురవటంతో పొలంలోనే కాయలు తడిసి రైతులు నష్టాల బారిన పడ్డారు. రైతులు ఎ కరాకు రూ. 50 వేలకు పైగా ఖర్చు చేసి సాగు చేశారు. పంట దిగుబడి బాగుండి ఈ ఏడాది లాభాలు వస్తాయనుకుంటున్న సమయంలో వాన రైతులను నిలువునా ముంచేసింది. రైతులు బుధ,గురువారాల్లో పొలాల్లోనే ఉండి పంటను కాపాడుకునేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. కోత కోసిన వేరుశనగ కాయలకు పట్టలు కప్పుకునే పనిలో రైతులు నిమగ్నమయ్యారు. కోత కోయని పంటను వాన నుంచి కాపాడుకునేందుకు ట్రాక్టర్లతో ఇతర ప్రాంతాలకు చేర్చుకుంటున్నారు.

మండలంలోని ఇసుక నేలల్లో వేలాది ఎకరాల్లో సాగు చేసిన వేరుశనగ వర్షానికి తడిసి పోయి రైతులు పెట్టిన పెట్టుబడులు కూడా దక్కని స్థితిలో పడ్డారు. వానకు తడిసి రంగు మారిన కాయలను వ్యాపారులు అసలు కొనుగోలు చేయరని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వానకు తడిసి కాయలోని పప్పు కుళ్ళిపోతుందని దీంతో ఆయిల్ తీసేందుకు కూడా పనికి రాకుండా పోతుందని రైతులు అంటున్నారు. వర్షంతో కోలుకోలేదని విధంగా దెబ్బతిని పోయామని రైతులు ఆవేదన చెందుతున్నారు.

వరద బాధితుల కోసం ఏపీయూడబ్ల్యూజే రూ.50వేల విరాళం

ఒంగోలు(కలెక్టరేట్), సెప్టెంబరు 5: ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్(ఏపీయూడబ్ల్యూజే) తరుపున రూ.50వేల ఆర్థిక సహాయ్యాన్ని అందజేశారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ.సుబ్బారావు నేతృత్వంలో గురువారం సాయంత్రం విజయవాడలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును కలిసి ఈమేరకు చెక్కును అందించారు. వరద బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషిని అభినందిస్తూ వరద ప్రాంతంలో ఇబ్బందులు పడుతున్న జర్నలిస్టుల కుటుంబాలకు తక్షణ సహాయం అందించాలని సీఎంను కోరారు.

సమాచారశాఖ ద్వారా ప్రత్యేకంగా బాధిత జర్నలిస్టు కుటుంబాలకు తక్షణ సహాయం అందించాలని చేసిన విజ్ఞప్తిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చందు జనార్ధన్, ఉపాధ్యక్షుడు జయరాజ్, ఏచూరి శివ, చావా రవి, నాగరాజు, మల్లి, రాజేంద్ర పాల్గొన్నారు.

రూపు మారిన మార్టూరు వాగు

- ఇసుక మాయం కావడంతో పెరిగిన గడ్డి, నాచు
- నీటి ప్రవాహానికి అడ్డంకి
- మరమ్మతులు చేయాలని రైతుల విజ్ఞప్తి

మార్టూరు, సెప్టెంబరు 5 : మార్టూరు వాగు రూపం మారిపోయింది. వాగులో నీటి ప్రవాహం సక్రమంగా సాగడం లేదు. గడ్డితో, విపరీతంగా పెరిగిన నాచుతో, చిల్లచెట్లతో నిండిపోయింది. మరోపక్క వాగు కట్టపై తుమ్మ చెట్లు పెరిగిపోయాయి. దాంతో వాగులో వచ్చే నీటి ప్రవాహానికి గడ్డి, నాచు అడ్డుగా మారాయి. ఈ క్రమంలో వాగులో ఉన్న ఇసుకను మాయం చేశారు.

2014 నుంచి 2019 కాలంలో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో రెండేళ్లకు ఒకసారైనా వాగులోని చిల్లచెట్లను తొలగించి, పూడిక తీసేవారు. అయితే వైసీపీ అధికారంలోకి వచ్చాక వాగును పూర్తిగా గాలికొదిలేశారు. దాంతో వాగులో చిల్లచెట్లు పెరిగిపోయాయి. మార్టూరు నుంచి గన్నవరం వెళ్లే రోడ్డులో మార్టూరు వాగుపై చంద్రబాబు పాలనలో బ్రిడ్జిని నిర్మించారు. ప్రస్తుతం ఈ బ్రిడ్జికి ముఖ్యంగా దక్షిణంవైపు వాగులో పూర్తిగా నీటి ప్రవాహానికి ఆటంకిగా మారాయి. ఈ బ్రిడ్జికి ఉత్తరం వైపు రెండు చెక్ డ్యాంలతో పాటు, ఈ వాగులోని నీరు దేగరమూడి వాగులోకి కలుస్తుంది. బ్రిడ్జికి దక్షిణంవైపు నీటి ప్రవాహానికి అవరోధం ఏర్పడడంతో దిగువకు నీరు సక్రమంగా పారడంలేదు. అంతేకాకుండా బ్రిడ్జికి ఇరువైపులా వాగుకు కట్టలు కూడా సక్రమంగా లేకపోవడంతో వాటి సమీపంలోని రైతులు వాగు స్థలాన్ని తమ


మార్టూరు వాగులో దట్టంగా పెరిగిన గడ్డి

పొలాల్లో కలిపేసుకున్నారు. వాగులోని నీరు ముందుకు వెళ్లే సమయంలో ఈ నీరు పక్కనే ఉన్న పొలాల్లోకి చేరిపోతున్నది. ఈ నీటి కారణంగా పొలాల్లోని పంట నష్టపోతున్నది. ఒక మోస్తరు వర్షం కురిసినపుడు భారీగా వాగు నుంచి నీటి ప్రవాహం ఉండదుగాని, భారీగా వర్షం, వరదలు వచ్చినపుడు మాత్రం వాగు నుంచి నీరు సక్రమంగా ప్రవహించక, పక్కనే ఉన్న పొలాలకు నీరు చేరిపోతున్నది. అందువలన వాగులో ఉన్న చిల్లచెట్లను, గడ్డి, నాచును తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వాగుకు ఇరువైపులా కట్టను ఏర్పాటు, పూడిక తీయాలని రైతులు కోరుతున్నారు. దాంతో ఇసుక వచ్చి చేరుతుంది. గతంలో ఈ వాగులో నుంచి ఇసుక దిగువకు వెళ్లిపోవడం, కొంతమంది వ్యక్తులు ఈ ఇసుకను ఎత్తుకుపోవడం జరిగింది. కొత్తగా ఎగువ నుంచి వరదలు, వర్షాలు కురిసిన సమయం లో అక్కడ నుంచి వచ్చే ఇసుక వాగులో నిల్వ ఉండే అవకాశాలు కనిపించడంలేదు. ఇప్పటికైనా వాగు మరమ్మతులుపై అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టిసారించాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.


వాగులో నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారిన గడ్డి


సహాయక చర్యల్లో పాల్గొన్న మునిసిపల్ కమిషనర్ చక్రవర్తి

వరదతో తీవ్ర నష్టం

మునిసిపల్ కమిషనర్ చక్రవర్తి

చీరాలటౌన్, సెప్టెంబరు 5 : విజయవాడ పరిధిలో వరద తీరని నష్టం మిగిల్చిందని, ఇది బాధాకరమని మునిసిపల్ కమిషనర్ చక్రవర్తి పేర్కొన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పురపాలక కార్యాలయ పరిధిలోని అధికారులు, సిబ్బంది కమిషనర్ ఆధ్వర్యంలో సహాయక చర్యల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా పారిశుధ్య కార్మికుల సహకారంతో విజయవాడలోని మైత్రీనగర్ 5వ వార్డులో చెత్తను తొలగించడం, మురుగు నిల్వలను తరలించ డం వంటివి నిర్వహించారు. ప్రతి ఒక్కరూ మానవత్వంతో ముందుకొచ్చి సహాయక కార్యక్రమాలను నిర్వహించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. ఆయనవెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్‌లు, హెల్త్ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

చీరాల పారిశుధ్య కార్మికుల సేవలు

వరద ముంపు ప్రాంతాల్లో కొనసాగుతున్న పారిశుధ్య పనుల్లో చీరాల మునిసిపల్ పారిశుధ్య కార్మికులు గురువారం పాల్గొన్నారు. కమిషనర్ చక్రవర్తి అక్కడ పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. పరిస్థితి చక్కబడే వరకు అక్కడే ఉంటారని తెలిపారు.

నేడు ఉచిత గణపతి మట్టి విగ్రహాల పంపిణీ

పర్చూరు, సెప్టెంబరు 5 : వినాయకచవితి పండుగ సందర్భంగా పర్చూరులోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలో శుక్రవారం గ్రామానికి చెందిన కోటా హరిప్రసాద్, కోటా శ్రీనివాసరావు నేతృత్వంలో ఉచితంగా గణపతి మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు నిర్వాహకులు గురువారం ప్రకటనలో తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా మట్టి ప్రతిమలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

చవితి మండపాలకు అనుమతి తప్పనిసరి

పర్చూరు, సెప్టెంబరు 5 : వినాయక చవితి పందిళ్లు, మండపాలకు అనుమతి తప్పనిసరి అని మార్టూరు రూరల్ సర్కిల్ పరిధిలోని పర్చూరు సీఐ జీఎల్ శ్రీనివాసరావు గురువారం ప్రకటనలో తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు గణపతి నవరాత్రి ఉత్సవాలకు అనుమతులు ఉండాలన్నారు. నిర్వాహకుల సౌకర్యం కోసం సింగిల్ విండో విధానాన్ని ప్రభుత్వం తీసుకు వచ్చిందన్నారు. వాట్సప్ ఫోన్ నంబర్ 7995095800కు హాయ్ అనే సందేశాన్ని టైప్ చేసి పంపితే లింకు వస్తుందని దానిని క్లిక్ చేసి దరఖాస్తు పంపించాలని సూచించారు. నిబంధనలు పాటించనివారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన పెంచాలి


మాట్లాడుతున్న సెంట్రల్ టీమ్ ప్రతినిధి డాక్టర్ సంతాన్‌సేన్

పంగులూరు, సెప్టెంబరు 5 : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన పెంచాలని ఎన్‌క్వాస్ సెంట్రల్ టీమ్ ప్రతినిధి, పబ్లిక్ హెల్త్ స్పెషలిస్ట్ డాక్టర్ సంతాన సేన్ సూచించారు. మండలంలోని తూర్పు కొప్పెరపాడు గ్రామంలో ఎన్‌క్వాస్ సెంట్రల్ టీమ్ ప్రతినిధులు సంతాన్‌సేన్, ఎడ్వినా పెరాయిరాలు గురువారం ఎంపీడీవో, పీహెచ్‌సీ వైద్యాధికారులతో కలసి విలేజ్ హెల్త్ క్లినిక్‌ను పరిశీలించారు. క్లినిక్‌లో రికార్డులను తనిఖీ చేశారు. ఏఎన్ఎంలు, సీహెచ్‌వోలు అందిస్తున్న సేవలను తెలుసుకున్నారు. అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. గర్భిణులు, బాలింతలు పాటించాల్సిన జాగ్రత్తలు తెలిపారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించడంతో పాటు డెంగ్యూ తదితర వ్యాధులు దరి చేరకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా క్వాలిటీ మేనేజర్ ధనరాజ్, కోఆర్డినేటర్ అనుప్రసాద్, ఎంపీడీవో రామాంజనేయులు, వైద్యాధికారులు డాక్టర్ చెన్నయ్య, డాక్టర్ బాల రాజేశ్వరిదేవి, సూపర్‌వైజర్ హరిబాబు, ఏఎన్ఎం జానకి, సీహెచ్‌వోలు వాణి, బిందు, విష్ణు, ఏసోపు, స్వప్నలత, పావని, శిల్ప, శిరీష, సుష్మిత, పలువురు ఆశా, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో విరాళాల సేకరణ

అద్దంకిటౌన్, సెప్టెంబరు 5: సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం అద్దంకి పట్టణంలో విజయవాడ వరద బాధితుల కోసం విరాళాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. భవానీ సెంటర్, బస్టాండ్ సెంటర్‌తోపాటు ఇతర ప్రాంతాల్లో విరాళాలను సేకరించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి తంగిరాల వెంకటేశ్వర్లు, రావులపల్లి కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

భర్తపై భార్య బంధువుల దాడి


గాయపడిన వీరారెడ్డి

తోటవారిపాలెం(చీరాలటౌన్), సెప్టెంబరు 5 : భర్తపై భార్య పుట్టింటి వారు దాడి చేయడంతో బాధితుడు తీవ్ర రక్త గాయాలతో ఈపూరుపాలెం పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో సొమ్మసిల్లాడు. ఈఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. అందిన వివరాల ప్రకారం చీరాల మండలం కావూరివారి పాలెం పంచాయతీ పాలిబోయినవారిపాలెంకు చెందిన వీరారెడ్డికి తోటవారిపాలెంకు చెందిన మహిళతో వివాహం జరిగింది. ప్రస్తుతం వీరికి ఇద్దరు పిల్లలు న్నారు. ఇటీవల కుటుంబంలో నెలకొన్న వివాదాల కారణంగా భార్య పిల్లలను తీసుకుని పుట్టింటికి వచ్చింది. భార్య, పిల్లలను చూసేందుకు భర్త వీరారెడ్డి తోటవారి పాలెం భార్య పుట్టింటికి వచ్చాడు. ఈక్రమంలో నెలకొన్న ఘర్షణలో మామ పోతురాజు మరి కొందరు అల్లుడిపై తీవ్రంగా దాడి చేశారు. ఈక్రమంలో బాధితుడు సమీపంలోనే ఈపూరుపాలెం పోలీస్ స్టేషన్ పరుగులంకించి స్టేషన్ ప్రాంగణంలోకి చేరి సొమ్మసిల్లాడు. ఎస్ఐ శివకుమార్ విషయాన్ని గ్రహించి అతడిని ముందు చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు.

మహిళ ఆత్మహత్య


మృతదేహాన్ని పరిశీలిస్తున్న సీఐ , ఎస్ఐ

ఇంకొల్లు, సెప్టెంబరు 5 : ఇంకొల్లు శివబ్రహ్మ కాలనీకి చెందిన గోనుగుంట వేదవతి(40) సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. ఆమె అంగన్‌వాడీ ఆయాగా, సాయంత్రం నుంచి పాల కేంద్రంలో గుమస్తాగా పనిచేస్తున్నారు. బుధవారం అర్ధరాత్రి ఆమె స్వగృహంలో ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఆమె కుమారుడు గోనుగుంట శ్రీనివాసులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు. సీఐ వైవీ రమణయ్య, ఎస్ఐ పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టంకు చీరాల వైద్యశాలకు పంపించారు.

ఎస్ఐగా పట్టాభిరామయ్య

సంతమాగులూరు, సెప్టెంబరు 5: సంతమాగులూరు ఎస్ఐగా ఎం.పట్టాభిరామయ్య గురువారం బాధ్యతలు చేపట్టారు. పల్నాడు జిల్లా నాగార్జునసాగర్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న పట్టాభిరామయ్య సంతమాగులూరుకు బదిలీ అయ్యారు. ఎస్ఐ సురేష్ గుంటూరు వీఆర్‌కు బదిలీ అయ్యారు.


రోగులను పరీక్షిస్తున్న వైద్యాధికారులు

మణికేశ్వరంలో రెండోరోజు వైద్య శిబిరం

అద్దంకిటౌన్, సెప్టెంబరు 5 : మణికేశ్వరం గ్రామంలో జ్వరాలను తగ్గించే క్రమంలో గురువారం కూడా గ్రామ సర్పంచ్ సహకారంతో వైద్యాధికారులు డాక్టర్ మనోజ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. జ్వరంతో బాధపడుతున్న వారిని, జ్వరం తగ్గి బాధపడుతున్న వారికి రక్త పరీక్షలు నిర్వహించారు. రోగులకు మందులు అందజేశారు. ఈ సందర్భంగా జ్వరాలు వ్యాప్తి కాకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఇంటి చుట్టూ పరిశుభ్రంగా ఉంచాలని, కాచిన నీటిని తాగాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ మనోజ్‌తో పాటు సూపర్‌వైజర్లు మక్బూల్ జానీ, తబిద, కుమార్, ఎంఎల్‌హెచ్‌పీ మల్లిక, ఏఎన్ఎం శిరోమణి, మహాలక్ష్మి, రాజేశ్వరి, ఆశాకార్యక్తలు వాణి, అరుణ, సుజాత, జాన్సీ, ల్యాబ్ టెక్నిషియన్ సలీం పాల్గొన్నారు.

ప్రీ స్కూల్‌పై అవగాహన


పౌష్టికాహారంపై అవగాహన కల్గిస్తున్న సీడీపీవో ఝాన్సీ

పంగులూరు, సెప్టెంబరు 5 : పిల్లల సమగ్ర ఎదుగుదలకు ప్రీ స్కూల్స్ ఎంతో దోహదపడతాయని, వాటి ప్రయోజనాలను తల్లులు వినియోగించుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జయప్రద కోరారు. ఆరికట్లవారిపాలెంలో గురువారం ప్రీ స్కూల్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులకు పోషకాహారం అందజేస్తారని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త, తల్లులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో పిల్లల పెరుగుదల

కారంచేడు(పర్చూరు), సెప్టెంబరు 5 : పిల్లల పెరుగుదలకు సంతులిత ఆహారం ఎంతగానో దోహదపడుతుందని సీడీపీవో ఝాన్సీ అన్నారు. పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా గురువారం కారంచేడులోని అంగన్‌వాడీ కేంద్రంలో ప్రీస్కూల్ పిల్లల తల్లులకు పోషకాహార విలువలపై అవగాహన కల్పించారు. పుట్టిన దగ్గర నుంచి ఐదు ఏళ్ల వయస్సులోపు పిల్లల పెరుగుదలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. వారి బరువు, ఆరోగ్యాన్ని తల్లులకు తెలియజేయాలన్నారు. బరువు తక్కువ పిల్లలను గుర్తించి వారికి పౌష్టికాహారాన్ని, అవసరమైన వైద్య పరీక్షలు, మందులను అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ సునీత, అంగన్‌వాడీ కార్యకర్తలు, పిలల్ల తల్లులు పాల్గొన్నారు.

ఘనంగా గురుపూజోత్సవం


డాక్టర్ సర్వేపల్లి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న సెయింట్ ఆన్స్ కళాశాల ప్రతినిధులు, చెన్నుపల్లిలో ఉపాధ్యాయుడు శివరామ కృష్ణయ్యను సత్కరిస్తున్న సహచరులు, చినగంజాంలో హెచ్ఎంని సన్మానిస్తున్న వాసవీ సభ్యులు

- డాక్టర్ సర్వేపల్లికి నివాళి
- ఉపాధ్యాయులకు సన్మానం

చీరాల, సెప్టెంబరు 5 : నియోజకవర్గంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో గురువారం గురుపూజోత్సవాలు ఘనంగా నిర్వహించారు. టీచర్స్ డే వేడుకల్లో భాగంగా పలు పాఠశాలలు, కళాశాలల్లో ఉపాధ్యాయులను, అధ్యాపకులను సన్మానించారు. ఆయా సందర్భాల్లో వక్తలు మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఉపాధ్యాయ వృత్తి నుంచి రాష్ట్రపతిగా దేశానికి అందించిన సేవలను గుర్తు చేశారు. గురు స్థానానికి ఉన్న ప్రాధాన్యతను మరువరాదన్నారు. సెయింట్ ఆన్స్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ జగదీష్ బాబు, అడ్మిస్ట్రేటివ్ మేనేజర్ రమణమూర్తి, ఐఎస్‌టీఈ చాప్టర్ ఇన్‌చార్జి డాక్టర్ పీవీఎస్ శర్మ, అక్రిడేషన్స్ డైరెక్టర్ డాక్టర్ సీవీఎస్ రావు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో ఎస్ఆర్ అండ్ పీఎం హైస్కూల్లో క్లబ్ ప్రతినిధులు సరస్వతి దేవి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పాఠశాలలో హెచ్ఎం వెంకటేశ్వర్లు, మరో 13 మంది ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు వి.బి.వి సత్యన్నారాయణ, బాలాజీ రామకృష్ణ, వల్లంపట్ల వెంకటేశ్వరరావు, మల్లికార్జునరావు, శ్యాంసుందరరావు పాల్గొన్నారు.

బల్లికురవ : మండలంలోని అన్ని పాఠశాలల్లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులను స్కూల్ మేనేజిమెంట్ కమిటీ సభ్యులు, విద్యార్థులు సన్మానించారు. చెన్నుపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో సీనియర్ ఉపాధ్యాయులు కె.శివరామ కృష్ణయ్యను హెచ్ఎం రవిసాగర్ ఉపాధ్యాయులు శేషగిరి, బ్రహ్మయ్య, విజయలక్ష్మి, మమత, సంధ్యారాణి సత్కరించారు. మల్లాయపాలెం ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడు గాలం వీరాంజనేయులను హెచ్ఎం ప్రభాకర్, సహచరులు సన్మానించారు.


జ్యోతి నిర్మలను సన్మానిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

పర్చూరు : గురుపూజోత్సవాన్ని అన్ని పాఠశాలల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాల బాలికలకు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు. చెరుకూరు జడ్పీ స్కూల్‌లో రోటరీ ఆధ్వర్యంలో 16 మంది ఉపాధ్యాయులను సన్మానించారు.

ఏలూరి శుభాకాంక్షలు

ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని జరుపుకుంటున్న ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే ఏలూరి టీచర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. సమాజానికి దిక్సూచి ఉపాధ్యాయులని ఎమ్మెల్యే కొనియాడారు.

అద్దంకిటౌన్ : పాఠశాలల్లో ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చక్రాయపాలెం జడ్పీహెచ్ఎస్‌కు చెందిన ఉపాధ్యాయిని పూనూరి జ్యోతి నిర్మల ఉత్తమ ఉపాధ్యాయినిగా ఎంపికైన సందర్భంగా గురువారం బా పట్లలో జరిగిన కార్యక్రమంలో ఆమెకు ఎంపీ టి.కృష్ణప్రసాద్, ఎమ్మెల్యే కొండయ్య, డీఈవో నారాయణరావు, డిప్యూటీ డీఈవో వెంకటేశ్వర్లు అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా నిర్మలను హెచ్ఎం శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు అభినందించారు. మైలవరం జడ్పీహెచ్ఎస్, ఎన్టీఆర్ కాలనీలో సర్వేపల్లి చిత్రపటానికి నివాళులర్పించారు.

పంగులూరు : డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం ఉపాధ్యాయ లోకానికి ఆదర్శనీయమని పలువురు కొనియాడారు. గురువారం ఉ పాధ్యాయ దినోత్సవం ఉపాధ్యాయులు ఘ నంగా నిర్వహించారు. నూజెళ్లపల్లిలో జరిగిన కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ మద్దినేని శోభ, హెచ్ఎం వీరాంజనేయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చినగంజాం : పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. పెదగంజాం, చినగంజాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ఆవరణలో డాక్టర్ సర్వేపల్లి చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పెదగంజాం జడ్పీ పాఠశాలలో హెచ్ఎం ఎం.దేవదత్తంను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. అనంతరం మొక్కలు నాటారు. వాసవీ వనితా క్లబ్ అధ్యక్షురాలు కోటా సుచిత్ర ఆధ్వర్యంలో చినగంజాం జడ్పీ పాఠశాల హెచ్.ఎం డి.రత్నకుమారి, ఇంగ్లీషు ఉపాధ్యాయులు ఎస్.నరసింహారావును సన్మానించారు. కార్యక్రమం లో ఉపాధ్యాయులు, క్లబ్ సభ్యులు భయ్యా జ్యోతి, ఆర్య వైశ్య సంఘం మండల మహిళా అధ్యక్షురాలు జ్యోతి, కార్యదర్శి సుచిత్ర, కోశాధివారి అమరా నాగలక్ష్మి, వలివేటి లక్ష్మి పాల్గొన్నారు.



పర్చూరులో సర్వేపల్లికి ఉపాధ్యాయుల నివాళి

వరద బాధితులకు పాల ప్యాకెట్లు, మంచినీళ్లు



బాధితులకు పాలప్యాకెట్‌లు పంపిణీ చేస్తున్న అద్దంకి నియోజకవర్గ టీడీపీ నేతలు, పాలప్యాకెట్లు అందజేస్తున్న బల్లికురవ తెలుగుయువత, ఆహార వాహనాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

దాతలూ సాయమందించండి

- మంత్రి గొట్టిపాటి పిలుపు
- నాలుగు రోజుల్లో రూ.కోటి విలువైన ఆహారం, పాలప్యాకెట్లు, నీళ్ల బాటిళ్ల అందజేత

అద్దంకి, సెప్టెంబరు 5 : వరద బాధితులను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ గురువారం ప్రకటనలో పిలుపునిచ్చారు. నాలుగు రోజులుగా కోటి రూపాయలు తన సొంత నిధులతో వరద బాధితులకు ఆహార ప్యాకెట్‌లు, వాటర్‌బాటిల్స్, 90వేల పాలప్యాకెట్‌లను అద్దంకి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు విజయవాడలోనే ఉండి పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రధానంగా విజయవాడలోని సింగ్‌నగర్, రాజేశ్వరినగర్‌తో పాటు బాపట్ల జిల్లాలోని పునరావాస కేంద్రాలలోని బాధితులకు కూడా అందజేశారు. గురువారం విజయవాడలోని గొల్లపూడి, సింగ్‌నగర్, వైఎస్సార్ కాలనీలలోని బాధితులకు స్థానిక టీడీపీ నేతలు పాలప్యాకెట్‌లు, వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. టీడీపీ నేతలు కరిపరమేష్, సందిరెడ్డి శ్రీనివాసరావు, చాగంటి రాజేంద్ర ప్రసాద్, తేలప్రోలు రమేష్, మహేష్, వీరయ్య, వెంకటసుబ్బారావు ఆధ్వర్యంలో పంపిణీ సాగుతోంది.

బాధితులకు హలాల్ బిర్యానీ ప్యాకెట్లు

అద్దంకి, సెప్టెంబరు 5 : విజయవాడలో వరద బాధితుల కోసం అద్దంకి పట్టణంలోని హలాల్ దమ్ బిర్యానీ పాయింట్ అధినేత షేక్ బాజీ ఆధ్వర్యంలో గురువారం సుమారు 1.60 లక్షల రూపాయలతో వెయ్యి చికెన్ బిర్యానీ ప్యాకెట్‌లు, వెయ్యివాటర్ బాటిల్స్ పంపించారు. అద్దంకిలో ప్యాకింగ్ చేయించి ప్రత్యేక వాహనంలో విజయవాడకు తీసుకు వెళ్లి పంపిణీ చేశారు.

వెజిటబుల్ బిర్యానీ పంపిణీ

విజయవాడలోని వరద బాధితులకు అద్దంకి మండలంలోని వెంకటాపురంకు చెందిన రెకోమాక్స్ ఇంజనీరింగ్ ప్రైవేటు లిమిటెడ్ డైరెక్టర్‌లు దాట్ల రత్నాకర్, సురేష్ సోదరుల ఆధ్వర్యంలో 1500 మందికి గురువారం వెజిటబుల్ బిర్యానీ ప్యాకెట్లను విజయవాడ తీసుకు వెళ్లి పంపిణీ చేశారు. శుక్రవారం పంపనున్నట్లు తెలిపారు. దాట్ల రత్నాకర్, సురేష్, వీఆర్‌వో విజయకుమార్, చంద్రారెడ్డి, మున్నగంటి నరసింహాచారి, గొల్లపాటి వెంకటాచారి పాల్గొన్నారు.

మంత్రి గొట్టిపాటి సూచనతో నేరుగా వెళ్లి అందజేసిన బల్లికురవ తెలుగు యువత

బల్లికురవ, సెప్టెంబరు 5 : మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాల మేరకు అద్దంకి నియెజకవర్గం నుంచి విజయవాడ వరద బాధితులకు గురువారం పాలప్యాకెట్లు, మంచి నీటి బాటిళ్లను తీసుకెళ్లారు. బల్లికురవ మండలం నుంచి వెళ్లిన తెలుగుయువత సభ్యులు వరద ప్రాంతంలో నీటిలో తీవ్ర ఇబ్బంది పడుతున్న ప్రజల వద్దకు జీపుతో వెళ్లి వారికి మంత్రి రవికుమార్ పంపిన పాలప్యాకెట్లను అందజేశారు. కార్యక్రమంలో దేవినేని నరేంద్ర, అమరనేని వినోద్, అమరనేని కాశీవిశ్వనాథం, వడ్లమూడి వెంకయ్య ఉన్నారు.

ఎమ్మెల్యే ఏలూరి ఆధ్వర్యంలో 15వేల లీటర్ల పాలు

పర్చూరు, సెప్టెంబరు 5 : విజయవాడ నగరంలో గురువారం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు 15వేల లీటర్ల పాల ప్యాకెట్లను వరద ముంపు బాధితులకు అందజేశారు. భారీ వర్షాల కారణంగా ముంపునకు గురైన విజయవాడ ప్రాంతంలో మూడవరోజు గురువారం కూడా ఏలూరి ఆధ్వర్యంలో నిత్యావసరాల పంపిణీ కార్యక్రమం కొనసాగింది. మరోపక్క ఏలూరి పిలుపు మేరకు నియోజకవర్గానికి చెందిన ఎన్నారైలు, దాతలు ఆహారం, వస్త్రాలు, మంచినీటి బాటిళ్లను పెద్ద ఎత్తున బాధితులకు తరలించారు.

సహాయం చేసేందుకు ముందుకొస్తున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు

ఎమ్మెల్యే కొండయ్య

చీరాల, సెప్టెంబరు 5 : విజయవాడ వరద బాధితుల సహాయార్థం స్పందిస్తున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలని, అందరూ ముందుకు రావాలని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు. చీరాల పట్టణ పాస్టర్స్ ఆధ్వర్యంలో బాధితులకు దుప్పట్లు, ఆహార పొట్లాలు, వాటర్ బాటిళ్ల తదితరాలను సమకూర్చారు. అందుకు సంబంధించిన వాహనాలను గడియార స్తంభం సెంటర్ వద్ద ఎమ్మెల్యే కొండయ్య జెండా ఊపి విజయవాడకు పంపించారు.

వరద ప్రభావిత ప్రాంతాల్లోని బాధితులు తిరిగి యథాస్థితికి వచ్చేందుకు ఎవరి వంతు తోడ్పాటు వారి అందించడం కర్తవ్యంగా భావించాలన్నారు. పాస్టర్స్ సాయం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పట్టణ పాస్టర్లు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామ సంఘాల ఆధ్వర్యంలో బియ్యం, కందిపప్పు

చీరాల మండల వెలుగు కార్యాలయం పరిధిలో గ్రామ సంఘాల సభ్యులు, ప్రతినిధులు సేకరించిన బియ్యం, కందిపప్పు, వాటర్ బాటిల్స్, బిస్కెట్ ప్యాకెట్లును తీసుకెళ్లే వాహనాలను ఎమ్మెల్యే కొండయ్య జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, వెలుగు సంఘాల సభ్యులు పాల్గొన్నారు. ఈపురుపాలెంలో వరదబాధితులు సహాయార్థం సమాఖ్య సభ్యులు సమకూర్చిన ఆహార పదార్థాల వాహనాలను ప్రారంభించారు.

- జాండ్రపేటలో టీడీపీ నేత సిద్ధి బుచ్చేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామ సమాఖ్య సభ్యులు, యువత ఆధ్వర్యంలో వరద బాధితుల సహాయార్థం ఆహారపదార్థాలను పంపారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, సమాఖ్యల సభ్యులు, బాధ్యులు పాల్గొన్నారు.



జిల్లా కనెక్టివిటీలో ప్రధానమైన ఆర్‌అండ్‌బీ రోడ్ల గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది. అడుగుకో గుంతతో రహదారులు దారుణంగా మారాయి. కనీసం ప్యాచ్ వర్కులు చేసిన దాఖలాలు కూడా లేదు. గడిచిన ఐదేళ్లలో ఈ రోడ్లను పట్టించుకున్న నాథుడు లేడు. ప్రజలు గగ్గోలు పెడుతున్నా మాకేం సంబంధం లేదన్న రీతిలో నాటి ప్రజాప్రతినిధులు వ్యవహరించారు. అఖరుకు సెంట్రల్ రోడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్(సీఐఆర్‌ఎఫ్) కింద మంజూరైన రోడ్లను కూడా బాగు చేయలేకపోయారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు.



వలేటివారిపాలెం : చిన్నపాలెం వద్ద ఆర్‌అండ్‌బీ రోడ్డుపై మోకాలిలోతు గుంతలు



కావలి : తారు లేచిపోయి, గుంతలు ఏర్పడిన తుమ్మలపెంట రహదారి



బుచ్చిరెడ్డిపాలెం : బుచ్చి-చెన్నూరు రోడ్డుపై గుంతలు

అడుగుకో గుంత.. ప్రయాణమంటేనే చింత!

- జిల్లాలో రోడ్లు ఎప్పటికి బాగు పడేనో!?
- నాడు పూర్తిగా విస్మరించిన వైసీపీ సర్కారు
- బిల్లులు రాక పనులు చేయని కాంట్రాక్టర్లు
- కూటమి ప్రభుత్వంలో మొదలు కాని పనులు
- అత్యవసర పనులకు అధికారుల ప్రతిపాదనలు

ఆంధ్రజ్యోతి పరిశీలన

ప్రభుత్వమే అలా ఉంది ఇక మేమేం తక్కువా.. అన్నట్లుగా ఆర్‌అండ్‌బీ అధికారుల వ్యవహార శైలి ఉంటోంది. టెండర్లు పిలిచి నెలలు గడిచినా పనులు మొదలుపెట్టించడం లేదు. బిల్లులపై స్పష్టమైన హామీ రాకపోవడంతో కాంట్రాక్టర్లు కూడా ఆచీతూచీ వ్యవహరిస్తున్నారు. గతేడాది ప్యాచ్‌లు వేసేందుకు అనుమతులు వచ్చినా కాంట్రాక్టర్లు ముందుకు రాలేదు. ఆ తర్వాత టెండర్లు వేయించిన అధికారులు.. తూతూమంత్రంగా పనులు చేయించి మమ అనిపించారన్న విమర్శలున్నాయి. కాగా ఇటీవల రోడ్ల దుస్థితిపై సమీక్షించిన కూటమి ప్రభుత్వం అత్యవసరంగా మరమ్మతులు చేయాల్సిన రోడ్ల వివరాలు పంపాలని అధికారులను ఆదేశించింది. ఈ క్రమంలో కొన్ని ప్రతిపాదనలు జిల్లా నుంచి వెళ్లాయి. వాటికి ఆమోద ముద్ర వేశాక ఈ అత్యవసర పనులు మొదలపెడతామని అధికారులు చెబుతున్నారు.

● ఈ రోడ్లు మరీ అధ్వానం

గూడూరు -రాజంపేట రోడ్డు, నెల్లూరు - పొదలకూరు-సైదాపురం రోడ్డు, నెల్లూరు- సౌత్‌మోపూరు- తాటిపర్తి రోడ్డు, నెల్లూరు - షైపాడు రోడ్డు, కావలి - తుమ్మలపెంట రోడ్డు, ఉదయగిరి - నందవరం రోడ్డు, రాజుపాలెం- ఇస్కపాలెం రోడ్డు వంటివి ప్రధాన రోడ్లపై ప్రయాణమంటేనే వాహనదారులు హడలిపోతున్నారు. ఇక నెల్లూరులోని పొదలకూరు రోడ్డు కూడా ఎంత ఇబ్బందికరంగా మారిపోయిందో అటుగా వెళ్లే వారికి తెలుస్తుంది.



వరికుంటపాడు : అధ్వానంగా తొడుగుపల్లి- నార్త్‌కొండాయపాలెం రహదారి

● దారుణంగా గ్రామీణ రోడ్లు

గ్రామీణ ప్రాంతాల్లో ప్రధాన కనెక్టివిటీ రోడ్లు దారుణంగా దెబ్బతిన్నాయి. వైసీపీ ఐదేళ్లలో వీటిని పట్టించుకున్న దాఖలాలు లేవు. ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుండడంతో 2022లో ప్రధాన కనెక్టివిటీ రోడ్లను వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) నిధులతో అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదించారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 222 రోడ్ల అభివృద్ధికి పంచాయతీ రాజ్ శాఖ అనుమతులిచ్చింది. అయితే ఏఎంసీల ఆదాయాన్ని ష్యూరిటీగా పెట్టినా బ్యాంకులు రుణం ఇచ్చేందుకు ముందుకు రాలేదు. రుణం మంజూరు కాకుండానే పంచాయతీ రాజ్ ఇంజనీర్లు ఈ రోడ్లకు టెండర్లు పిలిచారు. 222 వర్కులను 38 ప్యాకేజీలుగా విభజించి మూడు సార్లు టెండర్లు పిలిచినా కాంట్రాక్టర్లు ముందుకు రాలేదు. ఎన్నికలకు ముందు ప్రజాప్రతినిధుల ఒత్తిళ్లతో కొందరు కాంట్రాక్టర్లు టెండర్లు దాఖలు చేసినా అగ్రిమెంటు చేసుకునేందుకు ముందుకు రావడం లేదు. ఇప్పటివరకు కేవలం 4 ప్యాకేజీలకు మాత్రమే అగ్రిమెంట్లు చేసుకోగా ఇంకా 26 ప్యాకేజీలకు అగ్రిమెంట్లు చేయాల్సి ఉంది. రెండేళ్లలో పూర్తయింది కేవలం 15 వర్కులు మాత్రమే. మరో 45 రోడ్ల పనులను ప్రారంభించినా పూర్తి కాలేదు. 91 వర్కులు అసలు ప్రారంభమే కాలేదు. మరో 71 రోడ్ల పనులకు ఎవరూ టెండర్లు వేయలేదు. ఇప్పటి వరకూ అరకొరగా పనులు జరిగినా ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం బిల్లు ఇవ్వకపోవడంతో పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు. కాగా బ్యాంకు రుణం రాకపోవడంతో నాబార్డు నుంచి రుణం కోరేందుకు ప్రతిపాదనలు పంపారు. అక్కడ 222 వర్కులకు 129 వర్కులకు మాత్రమే ఈ ఏడాది ఫిబ్రవరిలో రుణం మంజూరైంది. మిగిలిన వర్కుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. నాబార్డు రుణం మంజూరు చేశాక రివైజ్డ్ ఎస్టిమేషన్లతో పంచాయతీ రాజ్ ఇంజనీర్లు మిగిలిన వర్కులకు మరోసారి టెండర్లు ఆహ్వానించగా కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడం గమనార్హం.



అల్లూరు : ధ్వంసమైన ఇస్కపల్లి- అల్లూరు రోడ్డు

అటవీ అనుమతులు లేక..

ఉదయగిరి-బండగానిపల్లి ఘాట్‌రోడ్డు దుస్థితి ఇది. అటవీ అనుమతులు లేకపోవడంతో 3.2 కి.మీ మేర రహదారి నిర్మాణానికి నోచుకోలేదు. ఈ సమస్యతో కొండకింద 11 గ్రామాలకు చెందిన 15వేల మంది ప్రజలకు ఈ రహదారే దిక్కు. రహదారి నిర్మించి తమ కష్టాలు తీర్చాలని ఆందోళనలు చేపట్టినా, ప్రజాప్రతినిదులు, ప్రభుత్వ కార్యాలయాలు ముట్టడించినా ఫలితం లేదు. పాలకులు, అధికారుల నిర్లక్ష్యంతోనే ఈ రోడ్డు నిర్మాణానికి మోక్షం కలగడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

- ఉదయగిరి రూరల్



- విద్యార్థుల ఉన్నతికి ఉపాధ్యాయుల కృషి
- గురుపూజోత్సవంలో కలెక్టర్ ఆనంద్

గురువులే సమాజ నిర్దేశకులు



ఉపాధ్యాయుడు రామచంద్రయ్య యాదవ్‌ను సన్మానిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే సోమిరెడ్డి తదితరులు



నృత్యం చేస్తున్న విద్యార్థిని

నెల్లూరు (విద్య), సెప్టెంబరు 5 : గురువులే సమాజ నిర్దేశకులని, వారికి ఎవరూ సాటిరారని కలెక్టర్ ఓ.ఆనంద్ తెలిపారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం నగరంలోని కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో జరిగిన ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల ప్రదానోత్సవంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి కూడా గురువులను గౌరవిస్తూ విద్యతోపాటు దేశభక్తిని పెంపొందించుకోవాని సూచించారు. కేరళ రాష్ట్రంలోని చిన్నగ్రామంలో విద్యనభ్యసించిన తాను ఉపాధ్యాయురాలైన తన తల్లి, గురువుల ప్రోత్సాహంతోనే ఉన్నతంగా రాణించి ఐఏఎస్ సాధించినట్లు చెప్పారు. నేటితరం ఉపాధ్యాయులు కూడా ఉత్తమ బోధన అందించి విద్యార్థుల ఉన్నతికి పాటుపడాలన్నారు. విద్యారంగాన్ని అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిన 60 జిల్లాల్లో నెల్లూరు జిల్లా ఉండడం గర్వకారణంగా ఉందని తెలిపారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థులు విద్యలో రాణించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అధికశాతం నిధులు కేటాయించడంతోపాటు ఉపాధ్యాయుల కొరత కూడా తీర్చనున్నట్లు చెప్పారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన గురువులను కలెక్టర్‌తోపాటు ప్రజాప్రతినిధులు శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందచేశారు. తొలుత డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో జడ్పీ ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, డీఈవో రామారావు, నగర మేయర్ స్రవంతి, ఎస్ఎస్ఏ ఏపీసీ ఉషారాణి, వయోజన విద్య డీడీ ఆజాద్, విద్యా శాఖ అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఈ టీచర్లు మాకొద్దు మహాప్రభో!

● గుమ్మళ్ళదిబ్బ పాఠశాల విద్యార్థుల నిరసన



కోవూరు : దేశమంతా గురుపూజోత్సవం సందర్భంగా గురువారం విద్యార్థులతో ఉపాధ్యాయులు పూజలు అందుకుంటుంటే కోవూరు మండలం గుమ్మళ్ళదిబ్బలోని జడ్పీ హైస్కూల్ పాఠశాల పిల్లలు మాత్రం 'ఈ టీచర్లు మాకొద్దం'టూ రోడ్డెక్కారు. తెలుగు ఉపాధ్యాయుడు ప్రతిరోజూ మద్యం సేవించి వీరంగం సృష్టిస్తుండగా ప్రధానోపాధ్యాయిని ఆయనకు వంతపాడుతున్నారని ఆందోళకు దిగారు. పాటూరు- కోవూరు రోడ్డుపై భైఠాయించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తలిదండ్రులు ఉపాధ్యాయుడి చేష్టలను వివరించారు. తరగతులకు చొక్కా విప్పేసి రావడం, మద్యం సేవించి మాట్లాడుతుండటాన్ని సహించలేక పోతున్నట్లు వాపోయారు. హెచ్‌ఎంకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని దుయ్యబట్టారు. గురుపూజోత్సవం రోజునే విద్యార్థులు ఆందోళన చేపట్టడం ప్రాధాన్యత సంతరించుకుంది. చివరకు ఎస్ఐ రంగనాథ్‌గౌడ్ సర్దిచెప్పడంతో వారు శాంతించారు.

- 'సోమశిల'కు భారీగా చేరుతున్న వరద
- 41 టీఎంసీలకుపైగా చేరిన నిల్వ
- వరద రాకతో నిండుతున్న 'కండలేరు'
- రబీలో పూర్తి ఆయకట్టు సాగుకు అవకాశం


కృష్ణమ్మ పలకరింత..

అన్నదాత పులకింత!

సోమశిల, కండలేరు ప్రాజెక్టులు జలకళను సంతరించుకుంటున్నాయి. పెన్నా క్యాచ్‌మెంట్లో వర్షాలు కురవకపోయినా ఈ రెండు ప్రాజెక్టుల్లోకి కృష్ణా జలాలు వచ్చి చేరుతున్నాయి. ఎన్డీయే కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేయడంతో జిల్లా రైతుల మోములో ఆనందం కనిపిస్తోంది. గత రబీ సీజన్‌లో పూర్తి ఆయకట్టులో సాగు జరగకపోవడం, ఈ ఏడాది రెండో పంట అసలు లేకపోవడంతో రైతాంగం దిగాలు చెందింది. ధాన్యం ధరలు ఆశాజనకంగా ఉన్నప్పుడు సాగు లేకపోవడం రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. ఈ క్రమంలో ఈ రెండు జలాశయాలు డెడ్ స్టోరేజీకి చేరుకోవడం, పెన్నా పరివాహకంలో వర్షాలు లేకపోవడం రైతులను మరింత ఆందోళనకు గురిచేసింది. ఈ ఏడాది కూడా సాగు లేకుండా భూములు ఎక్కడ బీడు పెట్టుకోవాలోనని మథనపడుతున్నారు. ఇంతలో కృష్ణా జలాలను ప్రభుత్వం సోమశిలకు మళ్లించడంతో రైతుల్లో భయాలన్నీ తొలగిపోయాయి. రానున్న సీజన్‌కు సరిపడా నీరు ఇప్పటికే సోమశిలకు చేరింది. దీంతో సాగుపై రైతాంగంలో ధీమా నెలకొంది.

నెల్లూరు, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ఈ ఏడాది జూలై 31వ తేదీ నాటికి సోమశిల, కండలేరు డ్యాంలలో నిల్వలు అడగంటాయి. సోమశిలలో 9 టీఎంసీలు, కండలేరులో 6 టీఎంసీల నీటి నిల్వలు ఉన్నాయి. దీంతో తాగునీటికి కూడా ఇబ్బందులు తప్పవన్న ఆందోళనలు వ్యక్తమయ్యాయి. అయితే కృష్ణా పరివాహకంలో వర్షాలు కురవడం, శ్రీశైలం జలాశయంలో 860 అడుగుల నీటిమట్టం దాటడంతో కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పట్టిసీమ ద్వారా గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు తీసుకొచ్చి, ఆ దామాషా నీటిని రాయలసీమ, నెల్లూరు జిల్లాలకు వినియోగించాలని భావించింది. ఆ క్రమంలోనే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా సోమశిలకు నీటి విడుదల మొదలుపెట్టింది. తొలుత ఐదు వేల క్యూసెక్కులను విడుదల చేసిన ప్రభుత్వం, ఆ తర్వాత క్రమేణా పెంచుకుంటూ వచ్చింది. ఇప్పుడు కృష్ణా బేసిన్‌లోని ప్రాజెక్టులన్నీ నిండిపోవడంతో పూర్తి సామర్థ్యం నీటిని విడుదల చేస్తోంది. గురువారం సోమశిలకు 14,146 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతుండగా, 41.260 టీఎంసీ నీరు నిల్వ ఉంది. కాగా కృష్ణా జలాలు వస్తుండడంతో కండలేరుకు కూడా నీటిని విడుదల మొదలుపెట్టారు. తొలుత 2 వేల క్యూసెక్కులు విడుదల చేసిన అధికారులు ప్రస్తుతం దానిని ఆరు వేలకు పెంచారు. గత నెల 22 నుంచి సోమశిల నుంచి కండలేరుకు నీటి విడుదల చేస్తుండగా, ఇప్పటి వరకూ దాదాపు 4 టీఎంసీలను పంపారు.

ప్రాజెక్టు పేరు	సోమశిల	కండలేరు
సామర్థ్యం	77.988 టీఎంసీలు	68.03 టీఎంసీలు
ప్రస్తుత నిల్వ	41.260 టీఎంసీలు	8.745 టీఎంసీలు
ఇన్‌ఫ్లో	14,146 క్యూసెక్కులు	5,450 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో	7,060 క్యూసెక్కులు	450 క్యూసెక్కులు



● నాడు, నేడూ టీడీపీనే!

వైసీపీ ప్రభుత్వం జిల్లా రైతాంగాన్ని ఆదుకోవడంలో విఫలమైంది. ఓ వైపు వర్షాలు లేక ప్రాజెక్టులు నిండుకుంటున్నాయని తెలిసినా నీటి యాజమాన్యంలో నిర్లక్ష్యం వహించింది. ప్రభుత్వ నిర్లక్ష్యం మూలంగా రైతులు గత రబీలో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. 2023లో రెండో పంట సమయంలో భారీగా నీటి దుర్వినియోగం జరిగింది. దాదాపు 20 టీఎంసీలను సముద్రం పాలు చేశారు. ఆ ప్రభావం రబీపై పడింది. ప్రస్తుత జిల్లాలో 5.50 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంటే కనీసం అందులో సగం ఆయకట్టుకు కూడా నీరు ఇవ్వలేకపోయారు. వైసీపీ ప్రభుత్వంలో మూడేళ్లపాటు సోమశిలకు వరదలు రావడంతో రైతులు ఊపిరిపీల్చుకున్నారు. అప్పట్లో ఒక్కసారిగా కూడా కృష్ణా జలాలను సోమశిలకు తీసుకురాలేదు. అయితే ఎన్డీయే ప్రభుత్వం మాత్రం ముందుచూపుతో ఆలోచించి కృష్ణా జలాలతో సోమశిల, కండలేరులను నింపుతోంది. ఇప్పటి వరకూ దాదాపు 35 టీఎంసీల నీరు శ్రీశైలం నుంచి సోమశిలకు చేరినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. మరో మూడు వారాల పాటు ఇదే మాదిరిగా ఇన్‌ఫ్లో కొనసాగే అవకాశాలు ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. అదే జరిగితే మరో 30 టీఎంసీలకుపైగా నీరు వచ్చే అవకాశముంది. ఈ నీటితో వచ్చే ఏడాది రెండో పంట కూడా సాగు చేసేందుకు అవకాశం కలుగుతుందని అధికారులు చెబుతున్నారు. కాగా 2018లో కూడా ఇదే మాదిరిగా కృష్ణా జలాలను జిల్లాకు తీసుకొచ్చి నాటి టీడీపీ ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకోవడం గమనార్హం.

వరద బాధితులకు చేయూత

నెల్లూరు (సాంస్కృతికం) : బెజవాడ వరద బాధితులను ఆదుకునేందుకు దాతలు తరలివస్తున్నారు. కొందరు నగదు అందజేస్తుండగా, ఇంకొందరు ఆహారం, బిస్కెట్లు, మంచినీటి ప్యాకెట్లు సేకరించి, పంపిస్తున్నారు. నెల్లూరుజిల్లా బులియన్ అండ్ డైమండ్స్ మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితులకు గురువారం రూ.5 లక్షలు విరాళం అందజేశారు. ఈ చెక్కును జీఎస్టీ జాయింట్ కమిషనర్ రవీంద్రనాథ్‌రెడ్డి, బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శాంతిలాల్ జైన్, ప్రధాన కార్యదర్శి ఆర్కాట్ శ్రీనివాసులు, కోశాధికారి కైలాస్‌జైన్, జాయింట్ సెక్రటరీ లీలాధర్‌రెడ్డి, సలహాదారులు ఆంజనేయులు, జె.సత్యనారాయణ, అలిమెలి సుబ్రహ్మణ్యంల బృందం అందజేసింది.

● 3వ డివిజన్ ప్రశాంతి నగర్ టీడీపీ కమిటీ ఆధ్వర్యంలో 100 బస్తాల బియ్యాన్ని తరలించారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి వాహనానికి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు.

● నగరంలోని 20వ డివిజన్‌కు చెందిన పమిడి శ్రీనివాసులు, ఆయన కుమారులు రూ.లక్ష విరాళం అందజేశారు. ఈ విరాళాన్ని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చేజర్ల మహేష్‌బాబు పాల్గొన్నారు.

● టీడీపీ వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో దర్శి హరికృష్ణ రూ.20 వేల బిస్కట్ ప్యాకెట్లను విజయవాడ వరద సహాయ కేంద్రానికి పంపినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

● నెల్లూరు(హరనాథపురం) : జిల్లా రిటైర్డు రెవెన్యూ ఉద్యోగుల అసోసియేషన్ సభ్యులు రూ.1,10,116 చెక్కును కలెక్టర్ ఆనంద్‌కు అందజేశారు. ఆ అసోసియేషన్ ట్రెజరర్ నంబూరు మస్తానయ్య మరో రూ.15వేలు అందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ముత్యం నరసింహులు, వెంకట సుధాకర్‌రావు, మస్తానయ్య, జనార్ధన్‌రావు, కృష్ణారావు పాల్గొన్నారు.

● కలెక్టరేట్‌లోని డీఎస్వో కార్యాలయానికి చేరుకున్న ఆహార పదార్థాలను గురువారం ప్రత్యేక వాహనాల ద్వారా తరలించారు. 66 వేల వాటర్ బాటిళ్లు, 35 వేల వాటర్ ప్యాకెట్లు, 33వేల అగ్గిపెట్టెలు, 20,160 కొవ్వొత్తులు, 50000 బిస్కట్ ప్యాకెట్లను సేకరించి పంపించారు. డీఎస్వో రమణ, తహసీల్దారు రాజశేఖర్ పాల్గొన్నారు.



రూ.5లక్షలు విరాళం అందజేస్తున్న బులియన్ మర్చంట్స్

విజిలెన్స్ ఎస్పీ బాధ్యతల స్వీకరణ



బాధ్యతలు స్వీకరిస్తున్న రాజేంద్రకుమార్

నెల్లూరు,(క్రైం): జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీగా పీఆర్ రాజేంద్రకుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన గతంలో జిల్లాలో నెల్లూరు రైల్వే డీఎస్పీగా, సీఐడీ ఏఎస్పీగా పనిచేశారు. నూతనం గా బాధ్యతలు స్వీకరించిన రాజేంద్ర కుమర్‌కు సిబ్బంది పుష్ప గుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

పంచాయతీ కార్యదర్శులకు 11 నుంచి బదిలీల కౌన్సెలింగ్

నెల్లూరు, (జడ్పీ) : జిల్లాలో పంచాయతీ కార్యదర్శుల బదిలీలకు ఈ నెల 11, 12వ తేదీల్లో కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు డీపీవో సుస్మీతారెడ్డి ప్రకటనలో తెలిపారు. పంచాయతీ కార్యదర్శి గ్రేడ్-5కి సంబంధించి దరఖాస్తు చేసుకున్న 160 మందికి 11న ఉదయం 10 గంటల నుంచి జడ్పీ కార్యాలయంలో కౌన్సెలింగ్ నిర్వహిస్తామన్నారు. గ్రేడ్-4కి సంబంధించి 176 మంది దరకాస్తు చేసుకోగా, 12న ఉదయం కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

కావలి
కందుకూరు, ఆత్మకూరు, ఉదయగిరి

సమాజానికి మార్గనిర్దేశకులు టీచర్లే!

ఉపాధ్యాయ దినోత్సవంలో పలువురు వక్తలు ● డాక్టర్ 'సర్వేపల్లి'కి ఘననివాళి


లింగసముద్రం : ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన తహసీల్దార్ సీతామహాలక్ష్మి, ఎంపీడీవో తదితరులు


ఉలవపాడు : రిటైర్డ్ డిప్యూటీ డీఈవోని సన్మానిస్తున్న వైఎస్ఆర్ బాపూజీ


అల్లూరు : ఉత్తమ ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న ఎంఈవో రవీంద్రనాథ్


కొండాపురం : సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న విద్యార్థులు


కందుకూరు : ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలో కరస్పాండెంట్ రామయ్యను సన్మానిస్తున్న అధ్యాపకులు


బిట్రగుంట : మాట్లాడుతున్న కళాశాల డైరెక్టర్ రాజారెడ్డి


ఆత్మకూరు: జ్యోతి ప్రజ్వళన చేస్తున్న ఎంవీ సుబ్బారెడ్డి

లింగసముద్రం, సెప్టెంబరు 5 : సమాజానికి మార్గ నిర్దేశకులు ఉపాధ్యాయులేనని తహసీల్దార్ ఎస్ సీతామహాలక్ష్మి, ఎంపీడీవో కట్టా శ్రీనివాసులు తెలిపారు. గురువారం మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంఈవో-2 శివకుమార్ అధ్యక్షతన ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన కే మోహన్‌రావు, సీహెచ్ సుబ్బమ్మ, బీ నాగశ్రీ, కే రవి, ఎస్‌వీఎల్ నరసింహారావులను సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కే సూర్యప్రకాశరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. లింగసముద్రం మండలంలోని పెంట్రాల యూపీ పాఠశాలలో గురువారం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన కే మోహన్‌రావు,కే వెంకటేశ్వర్లును పూలమాలలు శాలువాలతో సన్మానించారు. మండలంలోని విశ్వనాధపురం పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న గౌడపేరు విజయ్‌కుమార్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. గురువారం నెల్లూరులోని కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ ఒ ఆనంద్, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, డీఈవో రామారావు తదితరులు ఆయన్ను ఘనంగా సన్మానించారు.

ఉలవపాడు : మండలంలో గురువారం గురుపూజోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. సీనియర్ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. శాంతినికేతన్ స్కూల్లో జరిగిన వేడుకల్లో కందుకూరు రిటైర్డ్ డిప్యూటీ డీఈవో ప్రసాదరావుని కరస్పాండెంట్ వైఎస్ఆర్ బాపూజీ సత్కరించి అభినందనలు తెలిపారు.

వలేటివారిపాలెం : మండలంలోని అయ్యవారిపల్లె ఎంపీయూపీ స్కూల్‌లో ఎస్‌జీటీ టీచరుగా పనిచేస్తున్న ముతకని హనుమంతరావు గురుపూజోత్సవం సందర్భంగా గురువారం నెల్లూరు కలెక్టరేట్‌లో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కలెక్టర్ ఆనంద్ చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. హనుమంతరావుకు మండల యూటీఎఫ్ నాయకులు, ఎంఈవోలు, పలువురు సహోపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

అల్లూరు : ఎంఈవో కార్యాలయంలో గురువారం ఎంఈవో రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో మండలస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి సత్కరించారు. మండలంలోని కే.ప్రభాకర్‌రావు, టీ .పద్మావతి, ఎం.జనార్దనయ్య, కే రజని, పీ హైమావతిలకు సన్మానం నిర్వహించారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొండాపురం : డాక్టరు సర్వేపల్లి రాధాక్రిష్ణన్ జయంతి సందర్భంగా గురువారం మండలంలో గురుపూజోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. మండలస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయిన సీహెచ్.రమాదేవి, ఎస్.మురళీమోహన్, వీ మల్లికార్జునరావు, ఎమ్ వీ క్రిష్ణయ్య, అబ్దుల్ కుతుబ్, పీ హరనాథ్‌రెడ్డి లను ఎంఈవోలు కే రవికుమార్, ఆనందరావు తదితరులు సన్మానించారు.

కలిగిరి : మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న కర్తన అరుణ ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికయ్యారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం నెల్లూరులో కలెక్టర్ ఆనంద్, మాజీ మంత్రి సోమిరెడ్డి చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు.

కందుకూరు : ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ కరస్పాండెంట్ కంచర్ల రామయ్య ఆధ్వర్యంలో గురువారం కళాశాలలో కేకు కట్‌చేసి ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టరు సీహెచ్ రవి కుమార్, ఆర్ అండ్‌డీ డీన్ డాక్టరు లక్ష్మణరావు, నాక్ ఇన్‌చార్జి కే సుబ్బారెడ్డి, హెచ్‌వోడీలు సూరియా షిహబ్, ఎంఎం రాయుడు, జీ పున్నారావు, డాక్టరు శర్మ, డాక్టరు సురేష్, డాక్టర్ మీరా షరీఫ్ తదితరులు పాల్గొన్నారు. కందుకూరులోని అపుస్మా ఆధ్వర్యంలో గురువారం తిరుమల ఫంక్షన్ హాలులో వేడుకలు నిర్వహించారు. డిప్యూటీ డీఈవో రఘురామయ్య, ఎంఈవోలు అజయ్‌బాబు, సుబ్బారెడ్డి, అపుస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్బారెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పట్టణంలోని ఆక్స్‌ఫర్డ్ ఉన్నత పాఠశాల, నారాయణ, చైతన్య విద్యాసంస్థలలోనూ ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు.

బిట్రగుంట : బోగోలు మండలంలో గురువారం గురుపూజోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కడనూతల ఆర్‌ఎస్‌ఆర్ ఇంజనీరింగ్ కళాశాల్లో ప్రిన్సిపాల్ పీవీఎస్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ రాజారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అధ్యాపకులకు పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందచేశారు. తిప్ప డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల, మండలంలోని పలు పాఠశాల్లో జరిగిన గురుపూజోత్సవాల్లో ఎంఈవోలు నరసింహరావు, జయమ్మ, తదితరులు పాల్గొన్నారు. దగదర్తి మండలంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సుబ్బరామిరెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి.

కావలిటౌన్ : పట్టణంలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరిగింది. మద్దూరుపాడులోని డీబీఎస్ ఇంజినిరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ టీవీ రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు పాల్గొని రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పట్టణంలోని నలందా హైస్కూల్‌లో నలందా విద్యాసంస్థల డైరెక్టర్ ఎండీ వసీం ఆధ్వర్యంలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవంలో ముఖ్య అతిథిగా అన్నదాత మణి పాల్గొన్నారు. పెన్షనర్స్ సంఘం డివిజన్ అధ్యక్షుడు ఆకు ల రమణయ్య అధ్యక్షతన జరిగిన ఉపాధ్యాయ దినోత్సవంలో గురువులు ప్రసాదరావు, అన్నవరం వెంకటేశ్వర్లు, వరప్రసాద్, రెడ్డప్ప తదితరులను ఘనంగా సత్కరించారు.

జలదంకి : ఎంఈవో కార్యాలయంలో గురువారం గురుపూజోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీపీ జీ. వెంకటరమణయ్య ముఖ్యఅతిథిగా హాజరై 12మంది ఉపాధ్యాయులను సత్కరించారు. ఉపాధ్యాయులు, ఎంఈవో కార్యాలయం సిబ్బంది ఎంఈవో శ్రీధర్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంఈవో-2 నాగేశ్వరరావు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర అని అపస్మా సీనియర్ ఉపాధ్యక్షుడు ఎంవీ సుబ్బారెడ్డి, ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. పట్టణ సమీపంలోని శ్రీధర్ గార్డెన్స్‌లో గురువారం అపస్మా డివిజన్ శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం నియోజకవర్గంలోని ప్రైవేట్ పాఠశాలల నుంచి ఎంపిక చేసిన ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో టీడీపీ నేత తుమ్మల చంద్రారెడ్డి, కృష్ణ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ పర్వతరెడ్డి రాణాప్రమోద్‌రెడ్డి, అపస్మా నేతలు సీహెచ్ రమణారెడ్డి, ఈగా భాస్కర్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కంచి పరమేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలంరించాయి.

ఏఎస్ పేట: స్థానిక ఠాగూర్ పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులను శాలువా, పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ రమణరెడ్డి, హెచ్‌ఎం దొరస్వామిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వింజమూరు: నల్లగొండ్ల పంచాయతీలోని చౌటుపల్లి ప్రాథమిక పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బాలచెన్నయ్య, నరసింహులు పాల్గొన్నారు. పెద్దిరెడ్డిపల్లి ఉన్నత పాఠశాలలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. విద్యార్థులు శాలువాలతో ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చలపతి, ఎస్ఎంసీ చైర్మన్ చిననాయబ్‌రసూల్ పాల్గొన్నారు.

ఉదయగిరి రూరల్: స్థానిక స్త్రీశక్తి భవనంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి టీడీపీ రాష్ట్ర నేత పీ చెంచలబాబుయాదవ్, ఎంఈవో-2 తోట శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులు బీ.రామాజంనేయులు, రమణయ్య, ఎస్.ప్రశాంతకుమారి, ఎల్‌సీ విజయకుమార్, షేక్ సబియాసుల్తాన్‌బేగం, షేక్ జమీర్‌అహ్మద్, కేసీ మాలకొండయ్య, కె.రమణయ్యలకు ప్రశంసాపత్రాలు అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో సీఆర్పీలు పాల్గొన్నారు. అలాగే స్థానిక మేకపాటి గౌతంరెడ్డి ప్రభుత్వ వ్యవసాయ కళాశాలలో అసోసియేట్ డీన్ డాక్టర్ కృష్ణారెడ్డి, ప్రొఫెసర్లు ఈ వేడుకలో పాల్గొన్నారు.

సీతారామపురం: ఎంఈవో మస్తాన్‌వలి ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన వేడుకలో తహసీల్దార్ కృష్ణారెడ్డి, సీతారామపురం సర్పంచి భాగ్యకుమారి పాల్గొన్నారు. అనంతరం మండలస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానం చేసి ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, కొండయ్య, షాజిదా, యూటీఎఫ్ నాయకులు భోగ్యం శ్రీనివాసులు, గొడ్లవేటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. సీతారామపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడు సీహెచ్. పిచ్చయ్య పదో తరగతి ప్రతిభా విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు వెంగయ్య, ప్రసాద్, సుధాకర్ పాల్గొన్నారు.

అనంతసాగరం: మండలంలోని చిలకలమర్రిలో టీచర్లను విద్యార్థులు శాలువాలతో సత్కరించారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైన లక్ష్మీప్రసన్న, మండల ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపీడీవో కార్యాలయంలో అధికారులు ప్రతేకంగా సత్కరించారు. ఎంపీడీవో మధుసూదన్‌రావు ఎంఈవోలు జానకీరాం, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

మర్రిపాడు: స్థానిక బాలుపల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని గ్రంథాలయం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంఈవో దనలక్ష్మీ, గ్రంధపాలకుడు నారాయణరావు, హెచ్‌ఎం రఫీ, ఉపాధ్యాయులు పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.


వరికుంటపాడు: సంబరాలు జరుపుకుంటున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు


సంగం: మాజీ ఎమ్మెల్సీని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు


కావలి : నలందాలో ఉపాధ్యాయినిని సత్కరిస్తున్న మణి తదితరులు


జలదంకి : ఎంఈవో శ్రీధర్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు


వింజమూరు: రాధాకృష్ణన్‌కు నివాళులర్పించిన ఉపాధ్యాయులు, విద్యార్థులు


ఉదయగిరి రూరల్: సన్మానం పొందిన ఉత్తమ ఉపాధ్యాయులు


సీతారామపురం: ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం


ఏఎస్‌పేట: ఉపాధ్యాయుడికి బహుమతులు అందజేస్తున్న విద్యార్థులు


మర్రిపాడు: రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న విద్యార్థులు

వరికుంటపాడు : పెద్దిరెడ్డిపల్లి ఉన్నత పాఠశాలలో రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం చలపతి, ఎస్ఎంసీ చైర్మన్ చిననాయబ్‌రసూల్ పాల్గొన్నారు.

కలువాయి: మండల ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాలు, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో-2 జీ.శేషగిరిరావు, నాయకులు టీడీపీ మండల కన్వీనర్ జీ.వెంకటేశ్వర్లు నాయుడు, చల్లా శ్రీనివాసులరెడ్డి, ఏ.వేణుగోపాల్‌రెడ్డి, వీర్ల సోమయ్య యాదవ్, జగదల్ నాయుడు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ సొసైటీ కలువాయి సబ్‌బ్రాంచ్ చైర్మన్ జీ.పెంచలపుల్లయ్య ఆధ్వర్యంలో జడ్పీ ఉన్నత పాఠశాలలో రక్తదాన శిబిరం నిర్వహించారు.

సంగం: స్థానిక జిల్లా పరిషత్‌లో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన్ను హెచ్‌ఎం సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. మర్రిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఇంగ్లీషు ఉపాధ్యాయుడు సీహెచ్ వెంకటేశ్వర్లును సత్కరించారు. అలాగే గాంధీ జనసంఘం జడ్పీ పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు వెంకట్‌రెడ్డిని సన్మానించారు.

వరద బాధితుల సహాయక చర్యల్లో ఎమ్మెల్యేలు


బాధితులతో ఎమ్మెల్యే కాకర్ల

వింజమూరు, సెప్టెంబరు 5: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, యువ నాయకుడు మంత్రి నారా లోకేష్‌ల ఆదేశాల మేరకు విజయవాడలోని 7వ డివిజన్‌లో దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డితో కలిసి ఉదయగిరి ఎమ్మెల్యే కాకార్ల సురేష్ వరద బాధితులకు సహాయక చర్యలు చేపడుతున్నారు. గురువారం అల్లూరి పరమాత్మవీధి, బందుల దొడ్డి సెంటర్, చంద్రనా గేశ్వరరావునగర్ ప్రాంతాల్లో ఎమ్మెల్యే పర్యటిస్తూ చంద్రన్న ఆదుకుంటాడంటూ స్థాని కులకు భరోసా ఇచ్చారు. మానవతాదృక్పధంతో ఎంతో మంది విరాళాలు ప్రకటిస్తున్నారని, మిగిలిన వారు కూడా మీకు తోచిన విధంగా విరాళాలు అందించి ఆదుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు నియోజకవర్గం టీడీపీ ప్రధాన కార్యాలయ ప్రతి నిధులు మాలపాటి చైతన్య, కనకదుర్గదేవి మాజీ ఈవో సూర్య కుమారి (ఐఏఎస్), ఏడో డివిజన్ పార్టీ ప్రెసిడెంట్ పడమటి సతీష్, బెల్లంకొండ రమణ, సాయి సాత్విక్ ఉన్నారు.

ఉదయగిరి రూరల్: విజయవాడ వరద బాధితులకు జలదంకి మండల టీడీపీ నాయకులు విరాళాలతో సేకరించిన నిత్యావసరాలను ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ కార్యాలయ ప్రతినిధులు మాలేపాటి చైతన్య, తిరుమలరెడ్డి, పెంచల నాయుడు, తుమ్మల కిరణ్ పాల్గొన్నారు.


మంత్రితో కలిసి దుస్తులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే డీవీ క్రిష్ణారెడ్డి

కావలి: విజయవాడ వరద బాధితుల సేవలో ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డితో పాటు సంయుక్తసేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. విజయవాడ 17వ డివిజన్ బాధ్యతలు తీసుకున్న ఎమ్మెల్యే గత మూడు రోజులుగా అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. మంత్రి రాంప్రసాద్‌రెడ్డితో కలిసి గురువారం దుస్తులు పంపిణీ చేశారు.

రాళ్లపాడు ప్రాజెక్టు వద్ద అప్రమత్తంగా ఉండండి

● సబ్ కలెక్టర్ శ్రీపూజ

లింగసముద్రం, సెప్టెంబరు 5: భారీవర్షాలు కురిసి రాళ్లపాడు ప్రాజెక్టులోకి వరద నీరు వస్తే ప్రాజెక్టు వద్ద అప్రమత్తంగా ఉండాలని కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం ఆమె ప్రాజెక్టును సందర్శించారు.ఈ సందర్భంగా డీఈలు లక్ష్మీనారాయణ, హజరత్తయ్య ప్రాజెక్టు గురించి ఆమెకు వివరించారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 21 అడుగులని, ప్రస్తుతం 6.9అడుగుల నీటిమట్టం ఉందని వారు తెలిపారు. ప్రాజెక్టు పూర్తిగా వర్షాధారమైన ప్రాజెక్టని చెప్పారు. అలాగే కొత్త స్పిల్‌వే నుంచి 1.50 లక్షలు, పాత స్పిల్‌వే నుంచి 1 లక్ష క్యూసెక్కుల నీరు విడుదల చేయవచ్చని చెప్పారు. అనంతరం ఆమె కొత్త స్పిల్‌వే హయ్యస్ట్ బ్రిడ్జిపైకి ఎక్కి పరిశీలించారు.

● ప్రజా సమస్యలను పరిష్కరించండి

అంతకుముందు ఆమె లింగసముద్రం తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు.ప్రజల అర్జీలను పెండింగ్‌లో ఉంచవద్దని ఆదేశించారు. కార్యక్రమంలో డీటీ టీ ప్రసాద్, ప్రాజెక్టు ఏఈలు, జేఈలు చంద్రమౌళి, సీతారామయ్య, సింధూజ, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్పీ స్టేషన్ల తనిఖీ

బిట్రగుంట, సెప్టెంబరు 5: బోగోలు మండలం కప్పరాళ్ళ తిప్ప, దగదర్తి పోలీస్‌స్టేషన్లను ఎస్పీ కృష్ణకాంత్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ల పరిధిలోని పెండింగ్ కేసులపై ఆరా తీశారు, పాత, కొత్త నేరస్థుల రికార్డులను పరిశీలించారు. పాతనేరస్థుల కదలికలపై నిఘా ఉంచి, శాంతిభద్రతలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని కావలి డీఎస్పీ వెంకటరమణ, రూరల్ సీఐ పాపారావులను ఆదేశించారు. కార్యక్రమంలో దగదర్తి ఎస్సై కుమార్, తిప్ప ఏఎస్సై సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్లాంటు నిర్మాణానికి భూమిపూజ

లింగసముద్రం, సెప్టెంబరు 5: స్థానిక కేఆర్ జడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు మంచినీరు అందించేందుకు జనసేన మండల అధ్యక్షుడు అంగులూరి నరషింహారావు గురువారం వాటర్ ప్లాంటు షెడ్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. నరసింహారావు తలిదండ్రులు రమణయ్య, లక్ష్మమ్మల జ్ఞాపకార్థం ప్లాంటు నిర్మించనున్నట్టు చెప్పారు. కార్యక్ర మంలో హెచ్‌ఎం యూ. మాధవరావు, జనసేన నాయకులు శ్రీనివాసులు, నాగేంద్ర, రత్తయ్య, శ్రీను పాల్గొన్నారు.

పదార్థాల తయారీపై శిక్షణ

కందుకూరు, సెప్టెంబరు 5: పండ్లు, కూరగాయలతో విలువ ఆధారిత పదార్థాల తయారీపై కేవీకే గృహవిజ్ఞాన శాస్త్రవేత్త డాక్టరు నిహారిక ఆధ్వర్యంలో గురువారం పలుకూరులో మహిళలకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వివి ధరకాల పండ్లతో బెల్లం, చక్కెరతో పనిలేకుండా మిఠాయిలు తయారుచేయటంపై అవగాహన కల్పించారు.

నవధాన్యాల విత్తనాలు పంపిణీ

అల్లూరు, సెప్టెంబరు 5: పచ్చిరొట్ట విత్తనాలకు బదులుగా నవధాన్యాల విత్తనాలు పంపిణీ చేయనున్నట్లు వ్యవసాయాధికారి ఎన్.శ్రీహరినారాయణ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. జీలుగ, పిల్లిపెసర, జనుము విత్తనాలకు బదులుగా నవధాన్యాల విత్తనాలను పచ్చిరొట్ట పైర్లుగా వినియోగించుకునేందుకు ప్రభుత్వం పంపిణీ చేపట్టిందన్నారు. అల్లూరు గోదాముల్లోని రైతు సేవా కేంద్రంలో శుక్రవారం పంపిణీ చేస్తామన్నారు. 80శాతం రాయితీతో విత్తనాలు అందచేస్తామన్నారు.

తృణధాన్యాలు తప్పనిసరి

వలేటివారిపాలెం: గర్భిణీలు, బాలింతలు రోజువారీ ఆహారంలో తృణధాన్యాలు తప్పనసరిగా తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సునీత తెలిపారు. అత్తింటవారిపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం భరతలక్ష్మీ అంగన్‌వాడీ కార్యకర్త రాధ తదితరులు పాల్గొన్నారు.

వరదలపై జగన్ విమర్శలు సిగ్గుచేటు

● టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెంచలబాబు యాదవ్

ఉదయగిరి రూరల్, సెప్టెంబరు 5: విజయవాడలో వచ్చిన వరదలపై జగన్ విమర్శలు చేయడం సిగ్గుచేటని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పొన్నెబోయిన చెంచలబాబుయాదవ్ గుర్తుచేశారు. గురువారం స్థానిక చెంచురామయ్య అతిథిగృహంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తుఫాన్ ప్రభావంతో సంభవించిన వరదలతో పలు జిల్లాలు తీవ్ర నష్టం వాటిల్లితే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజల కష్టాలు తెలుసుకొని వారి అవసరాలు దగ్గరుండి తీరుస్తున్నారని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో వరదలు సంభవిస్తే క్షేత్రస్థాయిలో పర్యటించకుండా జగన్ హెలికాప్టర్‌లో ఏరియల్ సర్వేకే సరిపెట్టుకున్నాడని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ బయ్యన్న, టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు రియాజ్, టీడీపీ నాయకులు బొజ్జా నరసింహులు, నల్లిపోగు రాజా, రమణారెడ్డి, శివకృష్ణ పాల్గొన్నారు.

అదుపు తప్పి కారు బోల్తా

సీతారామపురం, సెప్టెంబరు 5: రంగనాయుడుపల్లి సమీపంలోని జాతీయ రహదారిపై గురువారం ఓ కారు బోల్తా పడింది. వివరాల మేరకు.. మర్రిపాడు మండలం ఏపిలిగుంట గ్రామానికి చెందిన శ్రీను కారులో వ్యక్తిగత పనుల నిమిత్తం సీతారామపురం వెళుతుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో శ్రీనుకు ఎలాంటి గాయాలు కాలేదు. ఆ సమయంలో అటుగా వెళ్లే వాహనదారులు అతడిని కారులోంచి వెంటనే బయటకు తీశారు. కారు బ్రేకులు పడకపోవడంతో ఈ ప్రమాదం జరిగిందని శ్రీను తెలిపారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం

సంగం, సెప్టెంబరు 5: వర్షాకాలం ప్రారంభమవడంతో ప్రస్తుతం వచ్చే సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని వైద్య సిబ్బందికి జిల్లా అదనపు వైద్యాధికారి ఖాదర్‌వలి సూచించారు. గురువారం ఆయన స్థానిక వైద్యశాలలో అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్ టీకాలు, రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో వైద్యాధికారి శ్రీనివాసులురెడ్డి, అశోక్ ఉన్నారు.

మూడు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

లింగసముద్రం, సెప్టెంబరు 5 : వీఆర్ కోట గ్రామ సమీపంలోని మన్నేరు వాగులో అక్రమంగా ఇసుక నింపుకుంటున్న ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు. ముందుగా అందిన సమాచారం మేరకు ఎస్‌ఐ షేక్ మహబూబ్ సుభానీ, సిబ్బంది గురువారం తెల్లవారుజామున మన్నేరులో ఇసుక నింపుకుంటున్న ట్రాక్టర్లను పట్టుకున్నారు. పట్టుకున్న ట్రాక్టర్లు, డ్రైవర్లను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ముగ్గురిపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

అగ్నిప్రమాద బాధితుడికి రిలీఫ్ కిట్ అందజేత

కావలి, సెప్టెంబరు 5: పట్టణంలోని ప్రగతినగర్‌కు చెందిన మొగిలిగుండ్ల అంకయ్య పూరిల్లు ఇటీవల అగ్ని ప్రమాదంలో కాలిపోయింది. ఎమ్మెల్యే కార్యాలయం నుంచి రెడ్‌క్రాస్‌కు అందిన సమాచారం మేరకు గురువారం బాధిత కుటుంబానికి రిలీఫ్ కిట్‌ను అందచేశారు. ఈ కిట్‌లో 35 పాత్రలు, టార్పాలిన్, రెండు దుప్పట్లు ఉన్నాయని రెడ్‌క్రాస్ విపత్తు నిర్వహణ విభాగ కన్వీనర్ బీద లక్ష్మీనంద తెలిపారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సిబ్బంది మధుసూదనరెడ్డి, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ విత్తనాలకు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

వలేటివారిపాలెం: సబ్సిడీపై కంది, మినుము విత్తనాలకు ఆయా రైతు సేవా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మండల వ్యవసాయశాఖాదికారి హేమంత్‌భరత్‌కుమార్ గురువారం ప్రకటనలో తెలిపారు. పాస్‌పుస్తకం, ఆధార్‌కార్డు, దరఖాస్తుపారం, మొబైల్ నెంబరుతో రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ సహాయకులను సంప్రదించాలన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ

వింజమూరు, సెప్టెంబరు 5: పట్టణంలోని ఆర్‌బీకే వన్‌లో ప్రకృతి వ్యవసాయంపై నాలుగు మండలాలకు గ్రామ వ్యవసాయ సహాయకులకు ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రాన్ని గురువారం జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి ప్రారంభించారు. డీపీడీ శివనారాయణ, ఏడీఏ లక్ష్మీకుమారి, శాస్త్రవేత్త సురేఖ పాల్గొన్నారు.

లెక్చరర్‌పై చర్యలు తీసుకోవాలి

మర్రిపాడు, సెప్టెంబరు 5: నందవరం ఆదర్శ పాఠశాల కెమిస్ట్రీ లెక్చరర్‌పై చర్యలు తీసుకోవాలని విద్యార్థి తల్లిదండ్రులు గురువారం ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణకు ఫిర్యాదు చేశారు. మరోసారి పునరావుతం కాకుండా చూసుకుంటామని, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ప్రిన్సిపాల్ తెలిపారు.

సస్యరక్షణతో అధిక దిగుబడులు

ఉదయగిరి రూరల్, సెప్టెంబరు 5: పంటల సాగులో రైతులు సస్యరక్షణ చర్యలు చేపడితే చీడపీడలు తగ్గి అధిక దిగుబడులు సాధించవచ్చని ఆత్మ పీడీ శివ నారాయణ తెలిపారు. గురువారం స్థానిక రైతు సేవా కేంద్రం-1లో సబ్ డివిజన్ పరిధిలోని సీతారామపురం, ఉదయగిరి, వరికుంటపాడు, దుత్తలూరు, మర్రిపాడు మండలాల గ్రామ వ్యవసాయ సహాయకులకు ఒక్కరోజు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారిణి సత్యవాణి, జిల్లా ఉద్యానవన అధికారి సుబ్బారెడ్డి, ఏపీఎంఐవోపీ పీడీ శ్రీనివాసులు, ఏడీఏలు మారుతీదేవి, నర్సోజీరావు, శేషగిరిరావు, చెన్నారెడ్డి, కేవీకే శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ సందర్శన

కలిగిరి, సెప్టెంబరు 5: స్థానిక పీహెచ్‌సీని జిల్లా అ డిషనల్ డీఎంహెచ్‌వో, టీబీ, లేప్రసీ నియంత్రణ అధికారి ఖాదర్‌వలి గురువారం సందర్శించారు. పీహెచ్‌సీలో రికార్డులు పరిశీలించారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో వైద్యాధికారిణి డాక్టర్ బిజ్జం గీతారెడ్డి, జిల్లా టీబీ కోఆర్డినేటర్ శ్రావణ్, ఎస్‌టీఎల్‌ఎస్ శివ, ఎంఎల్‌హెచ్‌పీ పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఆట పాటలతో విద్యాబోధన

లింగసముద్రం, సెప్టెంబరు 5: చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్యను ఆటపాటలతో బోధన చేయాలని ఉలవపాడు సీడీపీవో అరుణ తెలిపారు. గురువారం పెదపవనిలోని 2, 3, మిట్టపాలెం, జంగాలపల్లి, మేదరమెట్లపాలెంలోని అంగన్‌వాడీ కేంద్రాలలో పోషణ్ పఖ్వాడను సూపర్‌వైజర్ నాగలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్ర మంలో కార్యకర్తలు సుజాత, జ్యోతి, సుల్తానా ఉన్నారు.